8594



విజయ జ్యేష్ఠము

భారతి

సంపుటము 30 సంచిక 6

శ్రీ వాగీశ్వరి



శ్రీ పల్లా పిచ్చయ్యశాస్త్రి

అవ్యక్తప్రమదాబ్ధి కేగు రసవాహంబందు దోగాడి శ
క్తి వ్యుత్పత్తులు తూగి కొల్వ ననురక్తిం గాంతి జాల్వాలుగా
గావ్య శ్రీపుట భేదనమ్మునను వేడ్కన్ భావసౌధంబున
న్నవ్యక్తంబగు నిన్ను గన్గొనినవో జూపోపు! వాగీశ్వరీ.


శరదారంభ నదీజలంబువలె స్వచ్ఛంబై స్ఫురత్సూచికాం
కురముంబోలె నిశాతమై విషయపంక్తుల్ మెల్చి యానందమం
దరహింజెందు మనీషయే మధురచంద్ర జ్యోతిరున్మేష భా
స్వరమై నీరుచి నున్న దన్నటులఁ గాంచంజాలు వాగీశ్వరీ.

రాగంబుల్ పదిపాడవచ్చు గళసారస్యమ్ముతో నందఱుం
త్యాగయ్యం బలె గ్రోలగాఁగలరె నాదానంద మాధుర్యముం

ప్రాగల్భ్యమ్మునఁ జూడవచ్చు బహుళగ్రంథమ్ములన్ దద్ధ్వని
శ్రీ గన్గోఁగవిఁగోలె నేర్వ రితరుల్ సిద్ధంబు వాగీశ్వరీ.

భక్తిం బాదయి యొప్పి పూర్వము కవిబ్రహ్మల్ మహాభాగు లా
సక్తింగొల్చిరి నీ స్వరూపమును విశ్వాసమ్ముతో నేటికిన్
వక్తల్ శ్రోతలు దైవతంబులని కొల్వన్ నిల్చి రవ్వారి ధీ
శక్తిం బేర్కొన నెవ్వ రోపుదురు విశ్వధ్యేయి వాగీశ్వరీ.

నిను సింహాసనమందు నిల్పిన నృపుల్ నీమంగళాకారము
న్గనులం జూపిన సత్కవీశులును లోకంబుద్ధరింపంగ నే
డును గ్రంథాకృతి దోచుచుండిరి విరాట్టుంబోలి బోధామృత
ప్రణయప్రస్ఫురణ ప్రపోషితసమగ్ర శ్రీక! వాగీశ్వరీ!



జీవిత సారస్వతము :

స్త్రీల కథాగేయములు



'కృష్ణశ్రీ'

కల్పనా రసానందమూ పండితుల ప్రత్యేక హక్కులు కావు. జనసామాన్య మంతటిలోనూ మనస్సులు కల్పనసీ. హృదయాలు రసానందాన్నీ కోరుకుంటాయి. చిన్నపిల్లల లేతమనస్సులూ హృదయాలూ కూడా కల్పనల్ని మెచ్చుకోవడమూ, రసాత్మక రచనలకి స్పందించడమూ వారి కథాశ్రవణ సమయాల్లో మనకి అనుభవమే. మానవుని అనుభవాలు చిన్న మాటలు హృదయాలను స్పందింపచేయడమూ, మానవుని కల్పనల్ని మనస్సులు ఆమోదించడమూ నైసర్గికమే. ఇది ప్రత్యేకించి కూడా చెప్పాలుండదని వేరే చెప్పవలసిందేముంది? కథలలో నిన్నటిదాకా పురుషులు ఎలి వైనా, గృహసీమలోనూ, గ్రామసీమలోనూ, సాంఘిక సంబంధాలలోనూ స్త్రీల సంస్కృతి సహజ సౌందర్యాన్ని పంచుకుంటూనే వుండినది. ఈ అందమైన సంస్కృతికి దోహదము చేసినవే కథాగేయాలు. అకృత్రిమత్వమూ, హృదయాభిముఖత్వమూ ఈ గేయాల జన్మహక్కులు. వీటి శ్రోతలు అమాయిక సమాజమూ, స్వార్థాహంకార రహితులూను. వారు కోరేది రీతీ, అలంకారమూ, గుణమూ, ధ్వనీ, అని నిర్వచించిపోయి ఉండరు. అందువల్ల వారి రసానందాన్ని చేర్చే పద్ధతులు నైసర్గికములే గాని కృత్రిమములు కావు. మాత్రాబద్ధములై వుండడమూ, పరిమితి కలిగివుండడమూ మాత్రమే వీటికి వర్తించే నియమాలు. వీటిని కూర్చి దిద్దేది రచయితల మనస్సులు కాదు, హృదయము. కాబట్టి సార్వజనీనభావాలే వుంటాయి వీటిలో. అక్కడక్కడ మాత్రం నక్షత్రాల లాగ—కొంగు మెరుపుల లాగ—వ్యక్తుల రచనాసౌందర్యము తళుక్కుమంటూ ఉంటుంది. ఇది చూడండి.

కనకా కనకా వేములతాత
కనకా పసిమ్మా కామనరూపు
వాగూ నీరింట్ల వనమూ పత్రీ
తెల్లని గుళ్ళో నల్లనిస్వామికి
నాల్గుచేతులా నమస్కారాలు.

ఐదు పంక్తులు! తల్లీ పిల్లా గుడికి వెళ్ళినదృశ్యము. కనకనైపున 'కనక' పండ్లతో వేము 'తాత!', వాగూ, నీళ్ళూను. గుడిచుట్టూ వనమూ, పత్రీ. తెల్లగా వెల్ల వేసిన గుడిలో నల్లని లింగము! చిత్రకారులు ఇంత కన్నా చక్కగా అదృశ్యాన్ని కళ్ళకి కట్టించగలరా? పుత్రవతి నమస్కారము నాలుగుచేతులతో చేస్తోంది. స్వామి ఉబ్బులింగడాయె. ఇంక లోటేమిటి?

కలవారి కోడలు కలికి కామాక్షి పుట్టింటి ప్రయాణము చూడండి. ఆమె పప్పును కడవలో పోసి కడుగుచున్నది. 'అప్పుడే యేతెంచె ఆమె పెద్దన్న; 'కాళ్ళకు నీళ్ళిచ్చి కన్నీళ్లు నింపె,' "ఎందుకు కన్నీరు విమికష్టమ్మొ, తుడుచుకో చెల్లెలా ముడుచుకో కురులు, ఎత్తుకో బిడ్డను ఎక్కు అందలము, మీ అత్తమామలకు చెప్పిరావమ్మా" అన్నాడు అన్న. 'కుర్చీ పీటమీద కూర్చున్న అత్తా, మా అన్న లొచ్చారు మమ్మంపుతార?' అని అడిగింది. ఆమె 'నే నెరుగనే నెరుగ నీ మామ నడుగు' మన్నది. కామాక్షి వరసగా 'పట్టెమంచము మీద పడుకున్న మామ' నీ, 'భారతము చదివేటి బావ పెదబావ' నీ, వంటచేసే తల్లి 'అక్క' గారిని పై రీతినే అడిగి అందరూ అలాగే 'నె నెరుగనని' తరవాతి వారి దగ్గరికి వెళ్ళమనగా, చివ్వరికి 'రచ్చలో మెలిగేటి రాజేంద్ర భోగి' ని అడిగింది. ఆయనగారు 'పెట్టుకో సొమ్ములు కట్టుకో చీర, పోయిరా సుఖముగా పుట్టినింటికిని' అన్నాడు. సామాన్య జీవితములోని ఈ చెలుకుతునుక పండితుల దృక్పథంలో పడగలదా? దీని బరువంతా నియమబద్ధమైన అవిభక్త కుటుంబంమీద వుంది. అయినా కామాక్షి కాముడు 'రాజేంద్ర భోగి' హుందాగిరీ చక్కగా కనపడుతుంది. బాలకృష్ణుడు పళ్ళుకొనుక్కునే కథవినండి చిత్రంగా వుంటుంది. 'అంగడికి చెంచెతా పండ్లమ్మ తెచ్చె', 'అమ్మ నాకో పండ్లు అడిగె కృష్ణమ్మ, 'ముంగిటా వున్నాది ముత్యాలరాశి, నట్టింట వున్నాది రత్నాలరాశి, తవ్వుకో కృష్ణమ్మ దోసిళ్ళనిండ' అన్నది గోపెమ్మ.

'పట్టవే సెంచెతా పెట్టవే పండ్లు' అన్నాడు స్వామి. పెట్టంగ ఒక పండు గంపలో పడెను. సరి, జరగవలసి వది జరిగింది. గంపలో పండ్లన్ని కనకంబులాయె, గంపకిందీ మట్టి మాణిక్యమాయె, అది కట్టిన మసిపాత పట్టుచీరాయె. కోరిన కుచేలునికి సిరి ఆలస్యముగా అందింది కాని కోరని చెంచెతకు విశ్వవిభుని కర స్పర్శ సద్యఃఫలితము నిచ్చినది.

పెండ్లిళ్ళలో స్త్రీలదే పెత్తనము. అసలు, శోభా వారిదే. కనుక వారి పాటలలో పెండ్లిళ్ళు ఎక్కువ వినపడతాయి. శాంతా కల్యాణానికి అవ తారిక వినండి:

పదికోట్ల వెలికత్తెలు ఆ పడతిని గొల్చుచుండ్రె
కూతుర్ని కించి రాజా కుంపనంపు ప్రతిము నెను
బాలనీక్షించి రాజు బంగారు బొమ్మనెను
మాతల్లి రమ్మని ఆరాజు తా పిలనుంచె
ఆడివ స్త్రీనమ్మ మేనెల్ల చెమ్మటబట్టె
సిగ్గుగ నిలిచి ఆబాల ముసినవరించి కొనను
తండ్రిచాటున ఆబాల కిలకిలముని నవ్వెను
పెండ్లి ప్రాయము శాంతాకూ ప్రేమతో చేతా
మనెను

దశరథరాజు కూడా మనలాంటి గృహస్థుడే. ఎదగు తూన్న శాంతను అట్టేచూచి, 'పిల్లకు పెండ్లి చెయ్యా లని సంకల్పించాడు. సీతాకల్యాణం ఈరీతిగా నిశ్చ యము కాలేదు.

'బాల్యప్రాయమునాడు నాతి పాడుచునా
వేల్పులై త్తిగలేని విల్లు తానెత్తే
మూచి జనకాముని చోద్యంబు నొందీ
ఈ సీత నెవ్వరికి ఇత్తునని దలచీ
ఘనులు నెవ్వరురాని కరమునా బట్టి
వ్రూని వంచి తెయుస్తు పొంతివారికినీ'

అని నిశ్చయించుకున్నాడు. 'రఘువంశ తిలకుడు రామచంద్రుడూ. మునుకొని హరివిల్లు మువ్వాగు వంచి, సుజ్ఞానులు చేసెను! తిరువాతి దశరథ రాజుకు 'కబురు' వెళ్ళింది. సన్నాహము చేసుకుని బయ ల్దేరాలి.

'రాణమ్మ యీవేళ రాము పెండ్లికిని
పట్టంపు చీరతో పడతి రావమ్మ
మల్లెపూల పిల్లలా మునవ రావమ్మ
నీలంపు చీరతో నెలత రావమ్మ
నెరుకాకు చీరతో చెలియా రావమ్మ
కరకంచు చీరతో కలికీ రావమ్మ
మల్లెపూవుల చీర మగువ రావమ్మ
ఉల్లిమళ్ళ చీర యువిదరావమ్మ'

అని యువిదల నందర్నీ పిలిచారు. వారంతా ముందు పసుపు పంచి, తర్వాత ధాన్యాలు పంచారట. ఎన్ని రకాల ధాన్యాలో చూడండి. "గరుడవాహనాలు గౌరీ కుంకాలూ. కురువబాణాములూ, కృష్ణా భోగాలూ, వంకిసన్నము పెద్ద వడ్డాణములూ, కంక ణములు లక్ష్మీనారాయణులూ, మా దేవి కొటుకలు మల్లెచిన్నాలూ, దూదిభోగాలును దొంతి మల్లెలును, గోరుప్రాయగాలు గోధుమధాన్యములూ, ముత్యాల ధాన్యములు ముక్క ధాన్యములూ, బంగారు తీగెలూ ఒలిసిన ములనూ, సింగారాలేమి కామభోగాలూ, నీవిక ధాన్యాలు" పంచినారట. స్త్రీలైతే సాధా రణపు చీరలే కట్టేరు గాని, వారి తాహతు చూడండి. 'పసుపంపు కోకలు బంగారు కట్లూ, మిగులా చంద్రుని మించు మోములు మెరయా, భాసిల్లు రత్నాల బావిలీలు పెరయా, గంధకస్తూరి పూత కలికి నెమరింపా, సంపెంగ పంపిలా జారనపయ్యదలు, కుడి ఎడమ బాహులు కూడి బెట్టుమనూ, నాటరాగములాతో పాడ ఆడుచునూ, కోటాన్ల లెరుణులంపరూ దంచే రట.. సీతరామ పెండ్లి చాలా అల్లరిగా జరిగింది. అందుకే శీతరామ లాగ కనపడే ఘటోత్కచుణ్ణి చూచి గరుక్మ కుమారుడు

అయ్యగొయ్యె పెద్దపులి అమ్మగొయ్యె పాము
అమ్మగొయ్యె సింహము అమ్మగొయ్యె తేలు
అమ్మగొయ్యె ఎలుగుబంటమ్మగొయ్యె నెత్రి
అమ్మగొయ్యె సింహపిల్లి అమ్మగొయ్యె రేచు
.. ..
అమ్మగొయ్యె రాకాసి అమ్మగొయ్యె భూతం
(తకతకిట తకతకిట తకతకిట తకతకిట)

'అనుచు గపగప వణకి అవతలకి' పోయాడు...... లింగంపల్లి గోపయ్య రచించిన వరదరాజు పెండ్లి చాలా సొగసుగా ఉంది. 'కవులకెల్ల మేటియైన కాళి దాసు ఆదిని విలతు కార్యంపు కర్తయైన స్వామి వల నాదా!' అని ఉపక్రమించాడు పాట, సముద్రుని తనయ పేరుండేవి తల్లిదగ్గరుండగా, 'పొన్నపూలు కోయుటాకు పోదమనుచు' కాంతి ఒక్కతె ఆమెను 'కన్ను సన్న జేసి' పిల్చింది. తల్లి 'రాణివాసమెల్ల విడిచి రమణి తొట్ల సంట నేగ భాగ్యమా?' అని గార వించింది. 'వినక నా పెరుందేవి కొంగుగట్టిన వరహా లన్ని పారజల్లెనూ, ఘల్లుఘల్లు మనుచు తన గజ్జె లందెల్ రవముసేయ మొల్లగంధి హారమూలు మ్రోగ

చుండేనూ, తరుణిచేరు చక్కగా బొట్టు నుదుట నాట్యమూలు సేయ, కొప్పున ముడిచిన పూలవంపు గునిసి యాడేనూ, కన్యకా దినులు జెంది జాలిపడ్డ నంద మయిన తల్లి చేరదీసి అపుడు పోరుమాన్పెనూ, తల్లి గర్భమపుడు కరిగి లిసయ నప్పు డెత్తుకొని పూలు గోయ బోవుమాని బుజ్జగించెనూ.' 'పోరుమాన్పెను,' 'తల్లి గర్భమపుడు కరిగి' అని వాచ్యము చెయ్యకుంటే పాటల ధ్వనికి ఇంకా గొప్పశక్తి అలవడియుండును.

పెరుందేవి పన్నీట జలకమాడి రెంగావి చీర గట్టి, వన్నె మీరు రవిక వేసుకుని, నీటుగా శృంగారించుకుని, పసిడిగూడ చేతబట్టుకుని పొన్నపూలు కోయబోయింది. తోటలో ఆమెకు అతివలంతో 'సక్తు' గావించి, పన్నపూల సురటిగాలి విసిరి, గుప్ప పీటు వీరాటనాగు. కుంపరదన చేతులె త్తి గునిసిగూడుంది. అప్పుడు కంచి వరదరాజు ప్రేంచిమాదాడు. ఆయన 'కరుణ' వల్ల కొమ్మలకు కోయకుండనే పొన్నపూలు గూడలలో నిండిపోయాయి. బుజబుజ రేకులూ, నాలు స్తంభాల ఆటా ఆడేరు. అప్పుడు వరదరాజు

పట్టుదట్టి మొలనుబెట్టి బంగారు చిక్కటముని
వంక మొలనుబెట్టి కంచి వరదు చిప్పడిగా
కర్ణమూల చెవుకగంటు నీలంపు చాయ రం
దిట దంపెలాను వంకీలు మెరయగా
ముని చేతులాకు మంచి ముత్యాల కడియములూ
(తకిట తకట తకిట తకిట తకిట తకిట తకిట తకిట)
మొలగంటల చివమూలు మ్రోగుచుండగా
(తకిట తకిట తకిట తకిట తకిట తకిట తా:)

వచ్చి, భామయెదుట నిలుచుండి 'వంకచాచి' గెదిరించాడు. అతివలంతా వణుకుతూ నిల్లలోకి వచ్చారు. 'పోదురే పణతులార పొన్నపూలకుంక మీక వీపు వీర మా వనముల కేలవస్తిరీ, గూడు కొక్కిరాపి యిచ్చి భామ చనుదెంచుమంటె పసిడి గూడ్ల కోపమేల పణతి నీకునూ' అన్నాడు. అప్పుడా పెరుందేవి పైటచెంగు కప్పుకొనుచు మెప్పుగా పలికె కంచి వరదు తోడనూ 'నాచిప్పు పుచ్చుకోనాలేవు మాకప్పుచ్చుకోనాలేవు, నాచేత వకొ రాగికొను కొందువటరా! జాజజాజి వనములోకి అరుగానున్నది. 'కలికి చిలుక నెత్తికొని కంచిపురము కిరుగవలె, పలుమారు వీరాగు చనగె వేగిరమ్ముగనా' అన్నాడు స్వామి. జడిసెంది పాపం. 'శనివారమ్ముగ దాని వనాభోజనమ్ముగ కొన్తె, ఘనముసేసి పోరి యుంచి ఘాతిసేతువా ! కోసినా పువ్వులన్ని కోమలి పారజల్లుకొని,' మరి వేగిరమున

బోయి చెలులతో కలుసుకొన్నది. చెలులంతా తను గూడలలోని పూలు ఆమె గూడలో పోసి, భయము పుడిపె గారవించారు. పెరుందేవి ఇంటికెళ్ళి 'పరి స్తివా' అన్న తల్లికి 'అమ్మా! మాబాలికి కుంజరము అడ్డువచ్చింద'ని చెప్పి లిప్పించుకుంది. కంచి వరదుడు నాటినుంచీ అన్నము ముట్టలేదు. శివుడూ బ్రహ్మసముద్రుడు వద్దకి రాయబారం వెళ్ళారు. సరే ఇక చెప్పడానికే ముందీ? ఆకాశమంత పందిళ్ళు, భూమి అంత అరుగులూ వేసి పెళ్ళిచేసి, కనకంపు పళ్ళేరములలోని ముత్యాలు తలంబ్రాలు పోయించి, అప్పగింతలు పెట్టి సముద్రుడు, కౌగలించి నానుతను గారవించి ముద్దుపెట్టి, భూలు పోయాపోయి పాలతి విభుని - స్తివా?" అన్నాడు. సుసవాని బంగిడిపు మేడలోను పన్నీరూ, అత్తరూ చిలికించి, మల్లె విరజాజులూ సంపెంగలు జల్లిన పసిడి పాన్పుమీద వరదరాజస్వామి పెరుందేవితో 'సుంకరీలతోటె నీవు వాదమాడి నోడితివా, (ఇప్పుడు) అంతా నను గెల్చుకో ఇందుకవనా' అన్నాడు.

సంస్కృత కావ్యాలు పెండ్లితో సరి. స్త్రీల కావ్యాలు పెండ్లిని ఏనాంటి పెట్టిగా మాడివు. జీవితములో పెండ్లి ఒక్క ఘట్టము. 'జీవితము పెండ్లితో ప్రారంభము' అనవచ్చును కూడాను. పెండ్లిలోని ఒడిదుడుకులు ప్రారంభిస్తాయి. కనుక స్త్రీల కథాగేయములలో పెండ్లిలో ప్రారంభించే అచ్చట్లూ ముచ్చట్లూ అన్ని ప్రవేశిస్తాయి. శ్రీరాముడు వివాహపు రోజుల్లో ఒకనాడు అలిగి దశరథుని నగరికి (అనగా విడిదికి) వచ్చి మేడలో పరుండి ఉన్నాడు. జనకుడు అతని అలక తీర్చుటకు 'ఏకులకు గుజ్జనలు పోక కట్నాలు, కోకలదింకులే కొయిగు రుమాళ్ళు, గంధపు గిన్నెలు పువ్వుల పండ్లు, సొమ్ముల లెబుకులు, నాలుగువేళ్ళ ఉంగరాల్, నవ్రగహిబటువు, సన్నదుప్పట్లు, జోడుశాలువలు, సరుకర్లు చీర్ల నేవకము కట్టివి సరిగాలు. గచ్చుల పలకములు పతకహారములు, చంద్రహారములు, బంగారు మురుగులు, చౌకట్లూ ప్రాంము దోవసులు. జలతారు పాగ బంగారు తురాయి తెచ్చాడు. ఇంకేనా? సీతమ్మని, సింగారించి, పసుపు నలిచి. పన్నీరు జలకమార్చి, పారాణి బెట్టి, గ్గొలు కడియాలు గట్టులు పిల్లెమిళ్ళు, ముత్తవక మెచ్చి, ఏనుగుమీద ఊరేగింపు వేయించి, శంకానబత్తులు మ్రోయుచుండగా, వశిష్ఠ పూర్వసి మేనకొడుకులు పాడుతూ ఆడుతూ ముందురాగా, సకలసన్నాయిలూ కంచుడివిటీలూ, ఛవళ్ళ త్రిముల్లాతో దశరథ నగరికి వేంచేశారు. దశరథుడు తివాసులు

జంబుకౌనాల్ కంబళ్ళు చాపలు పర్దిపరిపించాడు. ముత్యాము లమర్చిన ముకురముల యెదుట, రత్నాల దీపములు రంజిల్లుచుండగా ముత్యాలగద్దెపై మురహరిని ఉంచు, రత్నాలగద్దెపై సీతమ్మనుంచి, రాము వద్దను సీత గూర్చుండబెట్టి, రాముణ్ణి బ్రతిమాలుతున్నారు.

సుగ్రీవునంతటి వానరోత్తము వచ్చెనని
గోత్రపు చింతా నీకేల లేచిరావయ్యా
అంగదు నంతటి ఈయతడు వచ్చెనని
అందమయిన పెండ్లికొడుక లేచిరావయ్యా
సుగ్రీవా ఎల్లరు మునుప వచ్చినని
నడచిన కంపసిస్తావు లేచిరావయ్యా
నారదమునులు పట్టి సుదతి వచ్చెనవి
నక్కల్లి ఇంద్రుడు లే లేచిరావయ్యా

అని అనేక విధాల బ్రతిమాలితే నోరువిప్పింది స్వామికి.

ధర్మ సరుకులు దండు జారి పేంబులనూ
ఉరుమిస్తే కాని లేచిరా వనేనా
అధిక సంపన్నుడే మామ జనకుండు
ఇచ్చెను బ్రాసు లేచిరమ్మనరా

కాని అది ఒక్కటే కాదు ఆయన గారికి కావలిసినది! మంచి గంధపు చెక్క సుక్కల్లిపాం, భేమిడ సున్నపు కాయ చిలుకలుచుట్టలు, బంగారు గొలుసుతో పావురము పెట్టా. నందకోలాలు నుంచి ధమిడి గోలెములూ, పాడావుల మంద, సంటఘాటాలూ, అరణమిస్తేగాని లేచిరా నన్నాడు. అనకుండ అన్నీ ఇచ్చారు. అణిముత్యాల అమరపడకొయ్యి. ఆ సీత వేసెను గాదూని మెడను సీతదగ్గరకురా గానే 'సిగ్గున శ్రీరాముడిగ్గనా లేచె' సరి, ఇటు పెళ్ళి మంగళపెడు తీరిపోయింది. ఇంత అల్లరి చేశాక ఊరుకుంటారా? 'పల్లకి లేదనీ యేలలిగినావూ అందల మెక్క నీవు లేచిరావయ్యా, పల్లకి లేదని యేలలిగినావూ పక్షి తేజీనెక్కి లేచి రావయ్యా,' అని చప్పు, 'సత్తిగింజల కుడిత పాచియున్నాది, పాడావు మంచిలకు పంపిరావయ్యా, చేటియ్యమన్నయ్య చెల్లకున్నాది వదినె మరపళ్ళను చెల్లించమనుము,' అని ఎగతాళిచేస్తూ సీత విడిదికి తీసుకవెళ్ళారు. పెళ్ళిళ్ళలో జరిగే అచ్చట్లూ ముచ్చట్లూ అన్నీ సామగ్రి స్త్రీలపాటలకి. స్త్రీలు నిన్నటిదాకా కేవలం గృహిణులే. కనక గృహజీవన ఘట్టాలన్నీ వారి కానందదాయకాలే. ప్రతీ ఘట్టము లోనూ పాడుకుంటారు. ఈ నాగవే స్త్రీలపాటలకి ముఖ్యాధారము. సీతని అప్పగిస్తున్నారు: "నెయికాచ నేరదు నెలత ఓ వదిన । నేర్పుతో పనులెల్ల నేరుపా వమ్మ । మా బాలలలో నొక్క బాలగా చూడు । బుద్ధు లెరుగదు మంచి బుద్ధులే కాని । బుద్ధివచ్చినదాక దిద్దుకోవమ్మ । " ఇవి మన పిల్లలపట్ల నే చెల్లుతాయి గాని సీతమ్మకు చెల్లవని అందరికీ తెలుసు. ఇక లక్ష్మీదేవికి బుద్ధులు చెప్తున్నారు వినండి. "చెలగి మీ అత్తింట్లో బుద్ధిగనుండమ్మా — యెవ్వరేమాడినా యెదురాడకమ్మ — పలుగారు పలుకరించి నవ్వబోకమ్మ — నాతోటి చేసిన మంకుపోరల్ల — యగుగని అత్తింట్లో చేయబోకమ్మ — నెలవంటి బాలుడే నీల మేఘమురీతి — నెలతరో యెడబాయకుండు మాయన్న — యిన్నాళ్ళవలె కోపముంచబోకమ్మ — నీవు యేమన్నాను మేము విన్నాము — అత్తవారింట యేమనబోకుమమ్మా" అని. అన్నీ తమ పిల్లకేనా? అల్లుడికో? "అల్లుడవూ, చెలికాడవు తల్లివి తండ్రివి నీవే" చాలు. లక్షలు చేస్తుంది ఆమాట. ఇక బయలుదేరించి, 'మదపుటేనుగులు పదివేలు । గుడియెక్కిన తేజీలు లక్షలు గుర్రములు గట్టియిచ్చె । భూములు భూములు రత్నపు సొమ్ములు భానుతేజ కప్పుడూ । బంగరు రథములు పల్లకీలనకుండు తాను యిచ్చె । " సాగనంపి సీతమ్మని అత్తవారింటికి పంపేరు.

తల్లిదండ్రులూ బంధువులూ ఒప్పుకుని చేసిన పెండ్లిలో ఈ ముచ్చట్లు అన్నీ తీరేయి. అర్జునుడు సుభద్రని ఎత్తుకుపోయాడు. అతనికి ఈ అరణాలు ముట్టలేదు; సుభద్రతో అంటాడు: "పున్నమనాడైన అట్లు వండుకుని, అల్లుడా రమ్మని పిల్చిరె మీవాళ్ళు, కనుము నాడైనాను గారెలొండుకుని, కొమ్మడా రమ్మని పిల్చిరె మీవాళ్ళు?" ఆమె ఏమి తక్కువదా? "మావాళ్ళు పేదవాళ్ళు మాకేమిగలదు, పెట్టినిల పెద్దింట పెళ్ళాడితేను, అచ్చటా ముచ్చటాలన్నియూ జరుగు" నన్నది. మగరాజుకి కోపము వచ్చింది. 'అతివ పల్కులువిని గుడ్లెర్రజేసి, రోషము మీసం దువ్వి పాంకోళ్ళు యెత్తి, పావకోళ్ళతో తన్ని పక్కనా నవ్వె.' పాపము ఏంచేస్తుంది? 'అరటాకు వంటది ఆడజన్మంబు.' 'గోలుగోలుమని గోడపై కొరిగి, వంటి సొమ్ములుదీసి భరణిలో నుంచి, మాసిన బట్టగట్టి ముడుగులువిప్పి, మువ్వలముద్దుణ్ణి చంకబెట్టుకుని, పళ్ళెను సుభద్ర అన్నవాకిలకు. వాకిళ్ళ వారన్న నిద్ర శయనించె.' వదిన యెదురుగావచ్చి, ఆడబిడ్డను చూచి అతి జాలినొంది, 'నిద్రబోతున్నావు నీలవర్ణుండ, నీ చెల్లెలొచ్చింది నిద్రలేవయ్యా' అని లేపింది. 'నా ముద్దుచెల్లెలా ఏమె సుభద్ర, యేనుగలు ఉండంగ గుర్రాలుండంగ, హౌదాలువుండంగ పల్లకీలుండ, కాలినడకలతోను వంటరిగ నీవు, విడిబడి

వచ్చుటకు వరిగడ్డమేమో?" అని బుజ్జగించాడు. చెప్తోంది.

"పున్నమ్మ నాడైన బూరెలొండుకుని
పుణ్యుడా రమ్మని పిల్చిరె మీవాళ్ళు
అమవాస్య నాడైన అల్లు వండుకుని
అల్లుడా రమ్మని పిల్చిరె మీవాళ్ళు
.. ..
పుల్ల విరుపుల మాటలాడి పురుషుండు
సుల్లైర్రగా జేసి పాదాలదిన్నె"

పాపము కష్టపడ్డాడు ప్రభువు. చెల్లెలను వోదార్చ చేరంగ దీసి, 'కంట తడిబెట్టకుమ కొంతరో నీవు,' అని,

"దండెమునా వున్న కొత్తచీరల్లు
ఇవిగోనె చెల్లెలా నీకు అరణమ్మ
పెట్టెలో వున్నాయి పట్టుచీరల్లు
ఇవిగోనె చెల్లెలా నీకు అరణమ్మ
గూట్లోను వున్నాయి గుండు గిన్నెల్లు
అటక మీదున్నాయి అంచు బిందెల్లు
భిరిసెల్లో వున్నాయి పతకముల పేర్లు
ఇవిగోనె చెల్లెలా నీకు అరణమ్మ"

అని సుభద్రకు సారె ఇచ్చిపంపేడు.

సారెలూ, అరణాలూ తక్కువే అవనక్కర లేదు. ఏపాటి మనసెరిగి వర్తింపకున్నా వధువుకి చిక్కు. ఒకనాడు శ్రీరాముడు పడకటింట సీత కొరకు ఎదురుచూశాడు.

'పూవుల తనువునా జవ్వాది యలది
పెచియు తానుండె దేవిరాకలకు
ఎదురెదురు చూచెనూ వెలదిరాదనుచూ
తనెవర్యోరాదని తొందరా పడుచూ
సూర్యవంశజు డపుడు చాల కోపించి
ఘడియ ప్రక్కనబెట్టె కాకుస్థతనయు
సీతరో నీ పనులు శోధిస్తువేగ
అవనిజా మైమరచి నీవు ఉన్నావ
అనుచు తలపంకించి కడు భ్రమను జెంది
శయ్యపై పవళించె రామచంద్రుండు'

ఇక సీతమ్మో! 'అత్త కౌసల్యకు అడుగులువత్తి, మామ దశరథులకు మడతలందిచ్చి, సుమిత్ర కైకకూ సుర టీలు వేసె—పరగ కౌసల్యకూ పాన్పునూ పరచె (సీతమ్మ!) తరవాత 'మజ్జనంబులుజేసి పసుపుల్లు బూసి, బంగారు పూలచీర బాగమరగట్టి, దువ్వి పాపటతీసి తింత్రిణీబెట్టి, తింత్రిణిలా ముత్యాల పతకంబుబెట్టి—రవ్వలా ముత్యాల జల్లిదిగవేసి—వేయి జేయు కమ్మలూ చెలయంగబెట్టి—రెండువేలూ జేయు హారములు వేసి—మూడువేలూ జేయు ఉంగరాలబెట్టి నాలుగువేలూ జేయు నాను మెడవేసి — పదివేలూ జేయు పతకంబుబెట్టి—గంటల వడ్డాణం కొంత తాబెట్టి—నీలాలు తాపిన కీలుకడియాలులూ—నీల వర్ణుని దేవి నేవళంబెట్టె — కమ్మనంగా కన్నులకు కాటుకాబెట్టె—ఈ సింగారాల వంటికి నాయకమణి చూడండి.' నిలువుటద్దములోన తన రూపుజూచి— మాచి ముచ్చటనొంది మనువనవ్వుచును,' జిలుగు బుటేదారు పచ్చడం గప్పి—బంగారు కలశముతో ఉదకంబుబట్టి — మల్లెలు మొల్లలు విరజాజులును కొప్పున ముడిచి సంతోషమున విభునిదగ్గరకేగె నిందీవ రాక్షి. కాని ఆయన తలుపులు బిగించాడు. 'తలు పేయ కోపమును తాళనూగలనా' అంది, నిలుచుండి పాదాలు చేతులును నొచ్చె,నంది. 'పటపటా చినుకు పడి పైకొంగు తడిసె' నంది. 'రత్నహారం బిస్తు తియ్యావో ఘడియ' అంది. కరుణించి చిత్తగించి కాళ్ళ కడనైన, నారచీర వక నిద్రైన శరణొందిపోదు' నన్నది. తీశాడు కాదు. అత్త కౌసల్యకు అన్నీ చెప్పింది. ఆమెవచ్చి. 'దశరథుల పుత్రుడవు జనకు లల్లుడవు— భూమి దేవల్లుడవు బుద్ధటరనీకు, సీత చేసిన తప్పు శ్రీఘ్రాన చెప్పు' మన్నది. ఏమి చెప్పగలడు? చెప్పే శాడు: 'అమ్మ నీ కోడల్ను అతి గౌరవమునా—నలి నాక్షి పెంచితే నన్ను గైకొనునా' అని చిరునవ్వు నవ్వుతూ, రాముండు తీసెనూ తలుపు.

సాధించింది సీతమ్మ. మాటిండి విడ యుగ్వరము! 'మా మామ దశరథు వక్కరున్నారు, అత్త మీరూ కొండి మా మామ కడకు' అని చెప్పింది. 'అదివారి కోపంబు రెట్టిదో యనుచు—సుళ్ళి పరుండెను రవి వంశజుండు.' 'అగ్గి చెంతట వెన్న యొంతలవునో, ఆడివారి కోపమ్మ అట్టిదే యనుచు, శీఘ్రాన కలి సెను శ్రీ లక్ష్మి యంతి'... ఈ కథలన్నీ సామాన్య గృహస్థుల ఇండ్లలో జరిగే కథలే. వాటికి కావ్య గౌరవము తేవడానికి ఏ జోడాతావరణము సమ కూర్చారు కవిగారు. ఆ కూర్పులో కనబడుతుంది మనకి వారి కల్పనా సౌందర్యము. అనుభవాల్ని పెంచి అందంగా రచించడమే కాని అతిలోక దృశ్యాల్ని భావనా బలమువల్ల సాధించే యత్నము ఈ పాటల్లో కనపడదు. వీటిలోని పాత్రలందరూ ఈ లోకము లోని వారే. ఆకాశము మీదనుంచి ఊడిపడ్డవారు కారు. కనక కథాసౌందర్యమే మనకి స్ఫురిస్తూ వుంటుంది గాని రచనాచాతుర్యము స్ఫురించదు.

కవులు పాటలో నంతటా అదృశ్యులే. పాట చివర కూడా పేరుపెట్టుకోరు. దాని సార్థకమంతా కలిపి, ఫలశ్రుతి మాహాత్మ్యాన్ని "భక్తిమీరా ఈ పాట పాడినా విన్నా—ఆయురైశ్వర్యవంతులయి అతివలుండెదరూ" అని చివర వుంటుంది. నేటి సారస్వత మంతటా ఈ ఫలశ్రుతి కనబడుతునే వుంటుంది.

పాటల సంపదని దాటి వెళ్ళిపోయాము. శ్రీరాముని కోపాన్ని కూడా చూశాము? సీతమ్మగారి అలక మాధుర్యము వినండి. ఆ కుటుంబములో ఆటచే అలసి శ్రీరాముడు చెమట తుడవమన్నారని సీతమ్మను పిలిచాడు. ఆమె 'చిలకకు పలుకులు నేర్పాను పనుంది.' దానితో శ్రీరాముని ఎఱ్ఱని కనులకు కోపము వచ్చింది. 'పువ్వులబంతితో కొట్టారు.' ముద్దరాలు సీతమ్మ మూర్ఛపోయింది. పరిమళపు పన్నీరు జల్లి, వింజామరల గాలి వీచి. చేటి చిలక నుతో ముఖము కడిగితే ఆమెకు తెలివొచ్చింది. కోపముతో వంటి స్తంభపు మేడలో, పైకి వెళ్ళి మేనకోళ్ళ పక్కనుంచుకున్న పువ్వులదీపాల వెలిగించుకొని ముసుగు పెట్టి కలవరింతతోని కొంత నిద్రించెను. రాముడి కొసంగతి తెలిసింది. ముద్దుచిలకని 'కోమ్మ జాడలు నీవు శ్రీసమ్మగారి చెల్పుతున్నావు. ' కిరవాణిని జూచి కిరమంతటను ఆకాశవీధిగ అద్భుతను ద్రాసె. ఉత్తరపు ద్వారమూ, దక్షిణపు ద్వారమూ, తూర్పు పడమరల ద్వారాలూ మూసియున్నాయి. గాలి తెరతో కిటికీలగుండా వెళ్ళి 'పతివ్రత నీకై పాపము లేదా'. ఆమె సొక్కుమారమ్ము పోసికొనను మోమెత్తదు. చిలక అడిగింది. 'భూదేవి కూతురవు యిది బుద్ధి నీకు, ఆలపదానికి కారణము అది తప్పులున్నా' అని సీతమ్మ రసతప్పు చెప్పి 'ఆవారి కింది దురుసు తనమేలు' అని చిలకను పొమ్మంది. చిలకవెళ్ళి రాముడితో చెప్పుతున్నది: 'పువ్వుల వంటిది పూబోణి దేహం కాక మాటలకు కాగియున్నాడు' అని చెప్పింది. ఆ కఠిన మాటలు విని రాముడు లేచి గాని పంపేడు. చిలక మళ్ళీ బుద్ధులు చెప్పబోయింది. సీతమ్మ 'వదరకే నా చిలుక నప్పనుండాకు, తలబగుల గొట్టేను పిన్న నంపేను' అని బెదిరించి కసిమేసింది. అప్పటికి లక్ష్మణస్వామి వేటనుంచి వచ్చాడు. చిన్నబోయిన చిలకనుంచి సంగతులు తెలుసుకుని, దానికి అసలైన మంత్రము చెప్పాడు. చిలకవెళ్ళి సీతకి వినబడేట్లుగా 'రఘురాముడు వంట్లోను లక్షువు వచ్చింది' అన్నది. వంటనే సీతకంగారుపడి బయల్దేరింది! తిన్నగా పడకటింటికి వెళ్ళి రామభద్రుడు కప్పిన ముసుగు తీసింది. 'ఫక్కుమని నవ్వనే బాలరాముండు.' ఈ మాయ లెవరు కల్పించారు? అని అడిగితే సౌమిత్రి కల్పించాడన్నాడు. కథ తిన్నగా, సూటిగా, నేటి చిన్న కథలాగ సాగిపోతుంది. వేరుకే రాముడూ సీతా, కోటలూ, ఒంటి స్తంభాల మేడలూగాని, పెంపు అంతా మన జీవితాల్లోని ఒడిదుడుకులే. ఈ సుందరశయ్యలల్లో పురాణగాథలు ప్రవహిస్తాయి. శయ్యలు పరిచితములే అయినా నగు కొత్తనిరు. లంపుగా ఉండేవి మరికొ గాథలు పౌరాణికములు కావూ జీవితఘట్టాలే అనడానికి ఉపపత్తి ఈ గాథల వక్రగతి. పురాణగాథలకి విరుద్ధముగా కూడా వుంటాయి కొన్నిచోట్ల. 'సుభద్ర సారె' లో అర్జునుకు కోపంవచ్చి తిండి సుభద్ర 'యువ్వనా మున్ముట్టి పంకబెట్టుకుని, గంటలా బాలుణ్ణి పెట్టబెట్టుకుని' అన్నమాటలకు వెళ్ళిందిట. సుభద్రకి పట్టు కొసుకు లేవనూ? 'సీతమ్మవారి వసంతం'లో 'జపముండెపను లోను జనకేకరాము, కనులు మూసుకు జపం చేయు చుండెగను. గంటల వర్షాలం ప్రమోయకుండెగను, సందెపు గోలు ఘల్లుమనకుండ, పాదాల అందెలు పదము విడకుండ, స్వర్ణకలశముతోన వసంతముదెచ్చి, చల్లి రూప పద్మాక్షి ఒరిగిపోయిందట. శ్రీరాముడు జపము చేశాడా? సరే, దానికేమి అసలు కథ వినండి. సీతా మహాదేవి (శ్రీరాముని మరదలి) చెల్లెలతో బొమ్మరిల్లు కట్టుకుని ఆడుతోందట. శ్రీరామచంద్రుడు ఆమెని ఉడికించాలని, రంభాదులను పిలిచి ఆడించాడట. ఏమిటి గిలిగిలలని నీవు బంగారు, బొమ్మ కొంచెము దాగుకోందట. రాముడు సీతను చూడాడట. అంతలో ఆమెకి అతనిమీద (ఈ రకంగా వినోదిస్తున్నందుకు) కోపమువచ్చి ఆ పసిడిమేడలు దిగిపోయిందట. రఘుపతి సీతమ్మ తన్ను జూచి రంభానాట్యము చూసెక మరలి పోయినదని ఆమెను పిలువకరమ్మన్నాడు. 'నాకు సిగ్గవుతుంది నేను రాను' అంది. చెల్లెళ్లూ అందరూ వచ్చి తీసుకువెళ్లారు. ఆమె రాగానే రాఘవుడు ముత్యాలహారాలతో పైడి స్తంభాలకు సతిని ముడివేసి, 'జానకీ, నాపను సిగ్గానీకూ, విల్లు విరవడానికి మేము వచ్చి సభ్యుల సభలో ఉండడానికి సిగ్గు రాలేదా? నీ నాటకం నేనెరుగుదునులే' అన్నాడు. ఆమె తల వంచింది, చేతులు వణికాయి. మనసులోని గురగుర వేరూ! నీలవర్ణుండు అర్ధాంగిసెత్తుకుని అంతఃపురము లోనికి వెళ్ళి సేవ చేశాడు. ఆమె సుసిసింది. ఆ నొప్పివల్ల పూబంతి లిగిలి ఆమె మూర్ఛపోయింది. వెలికత్తెల్ని పిలిచి వారి కప్పగించి వెళ్లాడు. తేరుకొన్న తర్వాత మళ్ళీ బొమ్మరిల్లాటలు ప్రారంభించారు. కౌసల్య

అక్కడికివచ్చి, అన్నపానాదులులేకుండా [illegible] టని సీతమ్మను తీసుకువెళ్ళి పైడిపళ్లెములో [illegible] పెట్టింది. సీతమ్మ భోజనముచేసి, రాముణ్ణి [illegible], [illegible] చెప్పినట్లే [illegible] మెల్లిగా [illegible] చేరింది. [illegible] ఏమమ్మా నీవెందుకు [illegible] [illegible] కాలికత్తె లేవగా, [illegible] [illegible] [illegible] [illegible] కొప్పులో [illegible] [illegible] [illegible] తీసుకెళ్ళి, [illegible] వచ్చి [illegible] [illegible] [illegible] కొలువు చాలించి [illegible] వచ్చి, సీతమ్మను [illegible] [illegible] [illegible] [illegible] చెప్పింది. [illegible] చేయించిన [illegible] [illegible]. ఎంత [illegible] స్త్రీల [illegible] ఏం! [illegible] [illegible] అయినా [illegible] [illegible] వచ్చిందో? [illegible] కలు [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] 'సీతా [illegible] నాముచుంటి [illegible] [illegible]. 'లక్ష్మీదేవి సొగటాలాటలో [illegible] కృష్ణుని [illegible] [illegible] అప్పటికి [illegible] [illegible] పందెములువేసి [illegible] గా, కృష్ణునికి ద్రౌపది మొర వినబడింది. ఆయన 'అక్షయ' అని పాచికలు వేశాడు. అక్కడ చీరలూ [illegible] అక్షయమైపోతాయి. [illegible] కొలువు [illegible] కలవారిల్ల పట్టుచీరెలు బంగరు [illegible] కట్టుకొని [illegible] నీరజాక్షులు. అది చూచి శ్రీకృష్ణుడు పక్కున నవ్వి నాడు. అక్కడ రుక్మిణికి నవ్వు అర్థము కాలేదు. తన పూర్వచరిత్రను తలుచుకుని నవ్వేడేమోనని చిన్నబుచ్చు కుని అడిగింది. ఆయన ఆమె సందేహము తీర్చేశాడు... కృష్ణుడు సత్యభామవలలో తగులుకున్నాడని రుక్మిణి పలవించడమే 'రుక్మిణీదేవి ముచ్చట్లు!' అక్కడ సత్య భామ కృష్ణుడిముందు ఆతని అవజ్ఞ ఆడిపోయ్యే [illegible] 'సత్యభామ సరసము!' సీతమ్మ రెండు నెలల నిండు గర్భిణి అయివున్న సమయంలో శ్రీరాముడు ఆమె శ్రద్ధను చూచి 'ఏమి [illegible] నీవున్నది [illegible], [illegible] [illegible] [illegible] వదిలుంచలేను' [illegible] [illegible] [illegible] (!)' [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]! [illegible] [illegible] [illegible]. ఏకథ చెప్పలేదూ? [illegible] కథ [illegible]. ఇది "సీత [illegible]"! అశోకవనములో సీత కోయిలతో, '[illegible] [illegible] [illegible], [illegible] [illegible]' ఆ 'కోయిల రాయబారం' [illegible]... [illegible] కథాగేయాల [illegible] 'సీతాదేవి [illegible]' [illegible] [illegible] మేఘ [illegible] స్త్రీలసాహిత్యములో [illegible] [illegible]. సీతమ్మను [illegible] [illegible] హనుమంతునికోరి [illegible], [illegible] [illegible] [illegible] శ్రీరాముని [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] 'సీతాదేవి [illegible].'

'ఉషాస్వప్నములో ఘటనే ఏదో [illegible]! అని [illegible] [illegible] [illegible] వర్ణిస్తారు చెలికత్తెలు. [illegible] [illegible] [illegible] [illegible] ఉంది! '[illegible], టెల్ల, [illegible], [illegible],' వంటి [illegible]! చెలికత్తెలకే 'తాయెత్తు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]' అన్నది. [illegible] [illegible] 'ఘటించుంటే [illegible] [illegible] వచ్చినే' అన్నది. 'అనగానే చెలికత్తె [illegible] [illegible] [illegible] వచ్చెనే' అనగానే [illegible] [illegible] [illegible] [illegible] 'మళ్ళీ చెలికత్తె [illegible], పార్వతీ [illegible]...' ఇలాగ [illegible] [illegible] [illegible] [illegible] చివరకు [illegible] [illegible] తల వంచితే చేతితో [illegible] [illegible], [illegible] సిగ్గుతో తలయెత్తలేదట! ఈపాటలలో చెప్పదగినవన్నీ మళ్ళీ మళ్ళీ చెప్పడము మామూలు. ఉషాస్వప్నము, శ్రీకృష్ణుని జననము, లక్ష్మీదేవి సొగటాలాట,

సీతామ్మవారి అలక, గంగాగౌరీ సంవాదము, ధర్మరాజు జూదము, సత్యభామ సరసము, వీటన్నిటిలోనూ ఎక్కడో ఒకచోట చెప్పినమాటే కొంచెం మార్చి చెప్పడము కనబడుతుంది. అవతారాల ప్రశంసకి వీలుంటే పది అన్ని అవతారాలూ ఏకరువు పెట్టేస్తారు. నగలు, ధాన్యాలూ, చీరలూ, పువ్వులూ, లాంఛనాలూ, ఆటలూ వీటి పేర్లన్నిటినీ సందుదొరికితే చాలు ఏకరువు పెట్టేస్తారు. చెప్పినపాదాలే మళ్ళీ — ఒక్కమాట మార్చి చెప్పడము పురాతనపు కథకథకీ. చిన్నపిల్లలకి చెప్పే పేదరాశి పెద్దమ్మ, ఏడు చేపలూ, నూతిలో పడ్డనూడీ, చలిచీమా పులిచీమా, కోతిముల్లు—, కథల్లో వచ్చిన మాట లేవన్నా వినే లేతమనస్సులకి కథ తెలుస్తోందన్న నమ్మకం పుట్టిస్తాయి. చిన్న పిల్లల్ని ఎంచి పెట్టినవారినాకా అందరూ వినే ఈ పాటల్లోని ప్రేమేచితాలుకూడా అందుకే నేమో. ఇక వస్తువిధూ తివర్ణింపడము ప్రబంధాల వన, సరోవర, పర్వతాల లోనూ, పెళ్ళిళ్ళలో ముహూర్తానికి ముందు చేసే రత్నాలూ—, ఓడాలూ—, పట్టికల్లోనూ, ప్రబంధాల ఆశ్వాసాంత పద్యాలలోనూ మనకి గోచరిస్తూనే ఉంటుంది. ఇది ఒకరమైన విద్యావిధానం. స్త్రీలకి పాటల్లో ఇవ్వడం సులువు. అందు కవతరించాయేమో ఇవి.

ఈ పాటల్లో ఒక అవతారానికీ, ఇంకొక అవతారానికీ కథలోనే గాని వ్యక్తుల్లో తేడా లేదు. కృష్ణుణ్ణి, రాముణ్ణి, వామనుణ్ణి ఒక్క వ్యక్తిగానే ఒకుచేస్తారు ఈ పాటల కవులు. అలాగే రుక్మిణీ, వేదవతీ, సీతా, ఒక్క వ్యక్తే — లక్ష్మి. ఇంత సాత్రింతస్తే దీనిసాగసు తెలియదు. రుక్మిణీదేవి సీమంతములో కృష్ణుడు రుక్మిణితో 'నాతిరో నీ కేమైనా మనసులు కలిగున్నాను! నాగలోకమంతా సాధించి తెచ్చేనే!" అంటాడు. అందుకు లక్ష్మీదేవి "ముందు రామావతారములో మునుపడిగిన కోరికలూ, తమ్ముని యాపకులకిచ్చి చంపబంపితిరి మీర"నెనూ. దీనికి ప్రభువు సమాధానము చెప్పలేదు. వామనుడు రెండడుగులతో భూమ్యాకాశాలాక్రమించి మూడో అడుగుకి చోటు చూపమంటాడు. దానికి బలిచక్రవర్తి జవాబు 'కాళింగుశిరసుపై నుండుపాదములు। అహల్యశాపంబు బాపు పాదములు। నా తలనుంచుమి నలినాయతాక్ష।' అని. తన్ను కరుణించిన బాలకృష్ణుని అర్చించుటకు కాళింగుని గంగాజలము తెప్పించి, 'అవనియొక్కడుగుగా కొలుచుపాదములు, అహల్యశాపము బాపినట్టి పాదములు, బలిశిరస్సున మోపినట్టిపాదములు' ఖమిడి పళ్లెరములో భక్తితోనుంచి, కడిగినాడట.

ఇవీ, ఇంకా ఇలాంటి ఉదాహరణలూ చూస్తే ప్రబంధకవులలో వచ్చేనే [illegible] యక్షగానకవుల వంగడములో కూడా తమ పూర్వులు రచించిన గేయకావ్యాల్ని చదివి అందమైనచోట్ల వాటి ననుకరించడము కలదని తెలుస్తుంది. 'కాళింగమర్దనము'లో కాళింగుని భార్యలు కృష్ణుడితో అంటారు: "అబలప్రాయమునాటిదది పెండ్లిగాదూ, నీవు చేయుమీ పెండ్లి నిక్కముగ నాకు" అని. రుక్మిణీదేవి సీమంతములో కృష్ణుడి కథని రుక్మిణితో చెప్తూ, "నీవు చేసినదీ పెండ్లి నిక్కముగ్ర ధ్రువమూ। చిన్ననాటిది పెండ్లి మరి పెండ్లి గాదు" పలికినారంటారు. 'యశోద కొంగపాటు'లోనూ 'సుమ్మడిపాటు'లోనూ కూడా నోరు తెరచి సకలబ్రహ్మాండము నగా చూపిన కృష్ణుడికి యశోద "కన్న బలిమిని నరకుపు పలికితివి గాని" అంటుంది. "కన్న బలిమి" అన్నది చక్కని మాట. ముందు యశోద కొంగపాటలోనున్న ఈ [illegible]యాన్ని 'సుమ్మడిపాటు' రచించిన హరిదాసు గ్రహించి ఈ సన్నివేశాన్నే అందంగా రచించారేమోనని నా యూహ. ('తిరుమంత్రము' వ్రాసినవాడీ హరిదాసేనా?)

ఈ పాటలఛందస్సు చాలా సరళమైనది. సామాన్యముగా 'తకకిటతక' అనే ఆరక్షరాల ఆవృత్తాలు నాలుగేసి ఉంటాయి పాదానికి. [illegible] అయిన శాంతాకల్యాణంలాంటిపాటల్లో, చివ్వరి ఆవృత్తము 'తకకిటతా' అనీ, సీతాకల్యాణమూ, శ్రీరాములవారి అలకా, సుభద్రసారెవంటి పాటల్లోలాగ 'తకతా' అనీ ముగుస్తుంది. ఈ ముగింపువల్ల పాదము తర్వాతిపాదములోకి ప్రవహించి పాటకి నడక నల వరుస్తుంది. వరదరాజు పెండ్లిపాటలో 'తకిట తకిట' అని ఏడావృత్తాలున్నా 'తా' అనే ఎనిమిదో ఆవృతమున్నా చేరి రెండేసిచరణాలుగా నడుస్తుంది పాట. శశిరేఖ పెండ్లి 'తకతకిట' అనే అయిదక్షరాల ఆవృత్తాలు గానూ చదువుకోవచ్చు, 'తకకిటతక' అనే ఆరక్షరాల ఆవృత్తాలుగానూ పాడుకోవచ్చు. మొదటిపద్ధతి ద్విపదకి దగ్గిర. కాని పాటగా దిగేసరికి ఆరక్షరాల ఆవృత్తాలే నడుస్తాయి.



'సౌందరనంద' పరిశీలనము

★

శ్రీ [illegible]. గణపతిశాస్త్రి

అశ్వఘోష [illegible] కవిగా మహాకావ్య[illegible], [illegible] కావ్యము, [illegible] మొదలైన [illegible] అనిర్వచనీయ[illegible]. ఈ విశిష్టమైన [illegible] ... [illegible] నా[illegible]యి. [illegible] సాంప్రదాయిక [illegible] ... [illegible] కవులున్నారు.

[illegible] సరసాలు, [illegible] ప్రారంభించిన [illegible] కవితా[illegible] శ్రేయమార్గం అవలంబించి [illegible] కావ్య[illegible] చేసే కవులు [illegible] వస్తారు. [illegible] కవులు [illegible] ... [illegible] కవిత [illegible] ... [illegible] ... [illegible] బయలు[illegible] కవితా[illegible] ప్రయోగాలు కూడా [illegible] మన కవితా[illegible] మరికొన్ని [illegible] వెలయించాయి. [illegible] ఆంధ్ర [illegible] బయలు[illegible]. ఈ పరిస్థితి [illegible] ఆంధ్ర కవిత్వం[illegible] ... [illegible] విమర్శ[illegible]. విశిష్టమైన [illegible] కవిత్వం విమర్శించ[illegible] దానికి పూనుకున్నప్పుడు సాంప్రదాయిక పద్ధతిలోను, ఆధునాతన పద్ధతిలోను కావ్యాలు వ్రాసే కవుల కవితా స్వభావాలు, వారి విభిన్న లక్ష్యాలు [illegible]త్తిగా అవగాహన చేసుకోవాలి. ఉదాహరణకు కేవలం స్థూలమైన సాంప్రదాయికపద్ధతిలో ఆధునిక కవితా విమర్శగాని, లేక [illegible] ఆధ్యుదయపద్ధతిలో సాంప్రదాయిక కవితా విమర్శగాని సాగిస్తే చాలా [illegible]స్థితి[illegible]తాయి. అందుచేత [illegible] కవుల కావ్యాలు పరిశీలించి [illegible] కవు లేర్పరుచుకున్న లక్ష్యాల [illegible] ... [illegible] నిర్ణయించి, [illegible] ... కావ్యాల [illegible] ... [illegible] విమర్శకులు [illegible] ... [illegible] కావ్య[illegible] కవబ[illegible] — [illegible] కేవలం విమర్శకుల [illegible] సాహసించుకుంటాడు!

ఆంధ్ర సౌందరనంద లక్ష్యం

[illegible] 'సౌందరనంద' [illegible] ... [illegible] కావ్యం [illegible] ... [illegible] ఆంధ్ర [illegible] కావ్యం [illegible] ... [illegible] ... [illegible] ప్రచారం [illegible] కాదు[illegible]. [illegible] కావ్య[illegible] ... [illegible] నుగించి [illegible].

సుందరీ నందుల మానసిక పరిణతి

ఆంధ్ర సౌందరనందంలో సుందరీ నందుల ప్రణయప్రసంగం సెంటిమెంటుతోనే ప్రారంభిస్తుంది. [illegible] సౌందర్యంలోను, [illegible] రాగంలోను సాటిలేనివారని సౌందరనందం వర్ణిస్తున్నది.

"తానా సుందర నందు డవ్వెలదిగూ
తన్వంగలావణ్య శ్రీ
లానందైక నిధాన మొండొరుల
ప్రేమాలాప కేళీ వినో
దానూనానుభవమ్ములా
మదన విద్యా వైశికమ్ముల్ సముల్
కానం రారు గదోయి! కామి జన
లోకమ్మందు నాదోయికిన్."

ఈ సర్గలో ఈ విధమైన సుకుమార వ్యంగ్య ధోరణిలో సుందరీనందుల శృంగార వర్ణనము, పరిహాస ప్రసంగ వర్ణనము సాగిపోతుంది. 'కామి గాక మోక్షకామి గాడు' అనే సూక్తిని పురస్కరించుకుని సౌందరనందం కవులీవిధంగా లలితంగా ఈ శృంగార వర్ణనం సాగించారు. కాని అంతలోనే బుద్ధుడు భిక్షార్థియై వచ్చి తరలిపోయిన వార్త నందునికి తెలుస్తుంది. వెంటనే అతను సుందరి అనుజ్ఞ స్వీకరించి ఆందోళిత హృదయంతో అక్కడినించి కదలి వెళ్ళిపోతాడు. దీనితో రెండవ సర్గ ముగిసిపోతుంది.

ఇక మూడవ సర్గలో నందుడు బుద్ధదేవుని 'మద దలోనను భిక్ష స్వీకరింపవలసిం'దని వేడుకొంటాడు. కాని బుద్ధు డతనితో నాటికి భిక్షాదాన మక్కరలేదన్న విషయం హస్తసంజ్ఞ మాత్రంచేతనే తెలియజేసి భిక్షాపాత్ర అతని హస్తంలో ఉంచి తన విహారానికి సాగిపోతూ ఉంటాడు. నందునికి మళ్లీ ఆందోళన ప్రారంభమవుతుంది. చివరకు బుద్ధుడు నందుణ్ణి అనునయించి విపులంగా ధర్మోపదేశం చేస్తాడు. సుమారొక పది వృత్తాలలో ఈ బుద్ధుని ధర్మోపదేశం ముగిసిపోతుంది. ఆ పిమ్మట బుద్ధుని ఆజ్ఞప్రకారం గౌతమ శిష్యుడొకడు నందునిచేత ధర్మదీక్షా స్వీకారం చేయించబోతే మళ్ళీ నందు డతనికి అడ్డు తగులుతాడు. ఆపైన గౌతమశిష్యు డతనికి 'ఈ విషయంలో నీవు చాలా అదృష్టవంతుడవే సుమా' అని బోధించి ధర్మదీక్షా స్వీకారం చేయిస్తాడు. తరవాత తిరిగీ డోలాందోలితమైన నందుని మనఃస్థితి వర్ణనతో ఈ సర్గ ముగిసిపోతుంది.

క్రమికమైన నందుని మనఃపరిణతిలో అడుగడుగునా ఉద్భవించే వేదన, ఆందోళన స్పష్టత స్ఫురింపచెయ్యడానికి కవులు చూపించిన శిల్పనైపుణి ప్రదర్శించడానికే నేనీ విషయాలింతగా వివరించి వ్రాస్తున్నాను.

సుందరికూడా నందునివలెనే అనేక విధాలయిన మనోవైకల్యాలకు లోనవుతుంది. ఈమెకూడా చివరికి ధర్మదీక్ష స్వీకరింపబోతున్నది. కనకనే కవులింతగా ఈమె మనఃపరిణతి ప్రదర్శించడానికి ప్రయత్నించారు. ఇందువల్లనే నాలుగో సర్గఅంతా ఆమె మనః పరితాపంతోనే ముగిసిపోతుంది. ఇటుపైన ధర్మదీక్ష స్వీకరించిన తరవాతకూడా పూర్వవాసనా బలంవల్ల నందుని హృదయపరితాపం సమసిపోలేదు. ఆ పూర్వవాసనా బలంవల్ల ఏర్పడిన పరితప్త మనస్థితి అంతా 'అనుతాపం' అనే అయిదో సర్గలో కనిపిస్తుంది.

అటుపిమ్మట మళ్ళీ బుద్ధుడాతన్ని అనునయిస్తూ ధర్మోపదేశం చేస్తాడు. ఆరో సర్గలో నడిచే ఇతివృత్తమంతా చాలావరకు గౌతముని ధర్మోపదేశమే. అప్పటికిన్నీ నందునికి తన అనురాగమే గొప్పదనేభావం పూర్తిగా సమసిపోలేదు. పిమ్మట బుద్ధు డతనికి కేవలం మమతా విరహితమైన అనురాగమే సుహితమైనదనీ, ఒకే వ్యక్తి మీద కేంద్రీకృతమైన అనురాగం మమతావిరహితమై విశ్వవ్యాప్తమైనప్పు డది నిరవధికమై విరాజిల్లగలదనీ ఆదేశిస్తాడు. ధర్మసంవాదంలోని గౌతమోపదేశ భాగంలోని ఈ వృత్తాలు రెండు ఈ భావం సూక్ష్మంగా ధ్వనిస్తున్నాయి.

"విరియం బూచెడు ప్రేమ పుష్పములనీ
విశ్వమ్ము నిక్కమ్ము క్రొ
వ్విగనీ యొక్కటి పుణ్కి లాలించిన
వుద్వృత్తాను రాగమ్మునై
నురమున్, బియ్యది వాడిరాలునవు
నెమ్మో! కంటకమ్మొందు ని
ష్ఠురతన్ నాటును, దాని బుచ్చగల
ప్రజ్ఞున్ మున్నె యోజింపుమా!"

"నిన్ను గృహమ్ము వీడుమని
నే వచియించుట కర్థమిట్టిదో
యన్న! మమత్వ శూన్యమును
వ్యాజవిహీనమునైన ప్రేమనే
నెన్నడు కాదనన్; సుకృతివీవు
రసార్ద్రిమ నీయొడంద యీ
తెన్నునబోయి సర్వజగతిన్
భజియింపుము నీకు మేలగున్."

ఈవిధంగా ధర్మోపదేశం చేసేసరికి నందుని మనస్సు నిర్మలమైనది. ఆపైన కేవలం మమతా విరహితమైన మనస్సులో ఉద్భవించిన కారుణి

భావంతో సుందరికికూడా ధర్మదీక్షాప్రవేశం కలిగించవలసిందని గౌతముణ్ణి ప్రార్థిస్తాడు.

"తేరి ప్రసన్నమై మనము
తెల్వి వహించెను శోక మోహముల్
దూరములై భవాంబుధిన
దూలిన జీవుల నుద్ధరింపగా
గోరిక పుట్టె దొంటి వలకూర్మికి
దివ్వెల నిల్చి వేడెదన్
బూరుషు లెల్ల నర్హు లయి
బోటులు మాత్ర మనర్హ లౌదురే!"

అనంతరం కొంచెంసేపాలోచించిన తరవాత బుద్ధుడు సుందరి దీక్షాస్వీకృతికికూడా అంగీకరిస్తాడు. ఇక ఎనిమిదో సర్గలో కవులు కొంతవరకు విరక్త అయిన సుందరి మనస్థితి వర్ణించారు. అటుపిమ్మట బుద్ధశిష్యుడు సుందరిచేతకూడా ధర్మదీక్ష స్వీకరింపచేస్తాడు.

ఇక తొమ్మిదో సర్గలో కవులీ సుందరీ నందుల పరస్పర ప్రేమ పునీతమై పరిణతమైన విధం చాలా మనోహరంగాను, సూక్ష్మంగాను ధ్వనించారు. 'సహధర్మచర్యం' అనే ఈసర్గలో బుద్ధుడు సుందరికీ, నందునికీ ప్రత్యేకంగా నందుడు, సుందరి అనే అనాథ శిశువుల నిద్దరిని అప్పగించి వెళుతున్నాడు. వీరిద్దరు ఆసన్న మరణమై శల్యావశిష్ట అయిన ఒక అనాథ వృద్ధురాలి శిశువులు. సుందరికి నందగతమైన అనురాగం అంతా చివరికి ధర్మశిశువయిన నంద బాలకుని రూపంలో సాక్షాత్కరించింది. అలాగే నందునికికూడా అనాథ శిశురూపం ధరించిన శిశు సుందరీ రూపంలో భార్యానురాగం సాక్షాత్కరించింది. సుందరీ నందుల పరస్పరానురాగం ఈవిధంగా పరిణతమై పునీతమై అనాథ శిశుసంరక్షణ రూపంలో విశ్వతోముఖమయినది. దంపతుల పరస్పరానురాగం పుత్రీ పుత్రికా రూపంలోనే పరిణతమై పవిత్రం కాగలదని మనప్రాచీనసంప్రదాయమే కాక ఏ ధర్మసంప్రదాయమైనా అంగీకరిస్తుంది. అయితే ఇక్కడ పరస్పరానురక్తులయిన సుందరీనందుల పూర్వానురాగం బౌద్ధధర్మ ప్రవేశానంతరం ధర్మ పుత్రికా పుత్ర పరిపాలన రూపంలో పరిణతి పొందింది. ఇది కావ్య లక్ష్యమే కాక సూక్ష్మంగా బుద్ధుని కరుణాళుతకూడా ధ్వనింప చేస్తున్నది.

బౌద్ధ జీవకారుణ్యం

బౌద్ధం ప్రపంచ మతాలన్నిటికన్నా ఎక్కువగా జీవకారుణ్యం బోధించింది. మిగిలిన స్వల్పమైన లక్షణాలన్నీ విడిచి వేస్తే ప్రత్యేకంగా ఈగుణం ఒకటే బౌద్ధానికి మకుటాయమానంగా కనిపిస్తున్నది. కనకనే సౌందరనందకర్త ఈవిషయం ప్రధానంగా స్వీకరించి చివరిసర్గలో అంతగా అది ప్రత్యేకంగా అభివర్ణించారు. ధర్మశిశువులైన సుందరీ నందుల సంరక్షించే విషయం మూలంలో లేదు. సంస్కృత కావ్యంలో సుందరి ధర్మదీక్ష స్వీకరించే విషయమే సూచనా ప్రాయంగా కనిపిస్తున్నది. అయితే తెలుగు సౌందరనందకర్తలకు అనురాగపరిణతి ప్రదర్శనమే పరమలక్ష్యంకాబట్టి వారి ధర్మశిశువుల విషయం కొత్తగా కల్పించుకుని తమ కథకొక మనోహర కిరీటం నిలుపుకున్నారు. ఈ విధంగా చివరిసర్గలో వీరు చూపించిన కథాశిల్పనైపుణి కీర్తి శిఖరానికొక చక్కని తార్కాణము.

ఈ కవులకు బౌద్ధధర్మప్రచారం ప్రధానలక్ష్యం కాదన్నది చాలా జాగ్రత్తగా గమనించవలసిన విషయం. కనకనే వీరా గ్రంథంలో విశ్వజనీనములయిన విషయాలు మాత్రమే స్వీకరించి సూక్ష్మంగా బౌద్ధవాతావరణం కల్పించుకున్నారు. గౌతమబుద్ధుడుగాని, ఆయన శిష్యులుగాని చేసే ధర్మోపదేశ సందర్భాలలో శాస్త్రసారం మాత్రమే ప్రతిఫలించడానికి, ఈ కావ్యంలో అనవసరమయిన ప్రత్యేక బౌద్ధ సిద్ధాంతాలఘోష వినబడకపోవడానికికూడా ఇదే కారణం.

రస నిర్వహణం

ఇక రసనిర్వహణ విషయం. నిజానికి శృంగార శాంతాల కంగాంగిభావం కల్పించి ఆ రెండు రసాలకు పరస్పరవిరోధం లేకుండా కావ్యం రచించడం కవిసామర్థ్యాల రహస్యమే. ఈ కావ్యంలో శాంతం అంగిరసం కనుకనే కవులు ప్రథమసర్గ అంతా బుద్ధుని పునరాగమనంతోను, పౌరు లతనియెడల చూపించే భక్తిప్రపత్తుల వర్ణనతోను, ధర్మబోధతోను ముగించారు. శాంతరసం అంగిరసం అనే దృష్టితోనే బుద్ధుని పునరాగమనంతో వీరీ కావ్యం ప్రారంభించారు. ఇక చివరిసర్గ అంతా సుందరీనందుల ధర్మాచరణానికి సంబంధించినదే. ఈ కావ్యం బుద్ధదేవుని నమస్కృతితో ముగిసి పోతుంది. కావ్యంలోని ప్రారంభము, అంతిమ పరి

పూర్వమైన ప్రశాంతవాతావరణంతో నిండిపోయి ఉన్నాయి. [illegible] కేవలం [illegible], మాఘ, నాలుగు [illegible] కనిపిస్తుంది. [illegible] కావ్యంలో [illegible] అయినప్పటికీ [illegible] క్రమంగా [illegible].

[illegible]

[illegible] అలంకారశాస్త్రంలో [illegible]

[illegible]

ప్రతి విమర్శనం

[illegible] విమర్శించిన విషయాలన్నీ [illegible] తెలుసు [illegible]

[illegible] చేసినవారి ఆక్షేపణలకు సమాధాన దృష్టితో వ్రాసినవి. [illegible] వ్యాసంలో అలంకార శాస్త్రాన్ని [illegible] శాస్త్ర సిద్ధాంతాలను పరిశీలించి కొన్ని కొన్ని [illegible] ఉండటంవల్ల ఆగూఢ [illegible] వివేచించి వ్రాస్తాను.

అలంకారశాస్త్ర ప్రాధాన్యం

[illegible] వ్యాసంలో [illegible] ముఖ్యంగా [illegible] విశేషణం [illegible] అలంకార శాస్త్రముంతో [illegible] కావ్య [illegible] వ్రాశారు.

[illegible] సిద్ధాంత [illegible] విమర్శకులు [illegible] సమాధాన [illegible] అయితే [illegible] వ్యాఖ్య [illegible] కాగలదా!

[illegible] ఉదాహరణకు [illegible] స్వీకరించాలని [illegible] శాస్త్రాలలో [illegible] అందుచేత [illegible] వాటిల్లో అప సిద్ధాంతా[illegible] ప్రసాదించిన [illegible] తెలియకుండా ఉపయోగించి [illegible] వ్యవహరించక [illegible].

[illegible] గారు విమర్శకులు [illegible] అలంకారశాస్త్రం [illegible] బయలు [illegible] అపహాస్యాస్పదమైన [illegible] 'అన్ని ఉన్న వేదాల్లో నే [illegible], [illegible] ఉన్నా'యని చెప్పేవారి [illegible] సాగిపోవటం చాలా శోచనీయం!

అలంకారశాస్త్ర సిద్ధాంతం

శ్రీ సీతారామారావుగారి [illegible] మువట అలంకారశాస్త్ర మాహాత్మ్యాన్ని గురించి విపులంగా ఉపన్యసించి, [illegible] కావ్య విమర్శనం కంటె వేరేశరణ్యం లేదనీ, ఇక ప్రపంచంలో [illegible] కున్న విమర్శనమార్గాలన్నీ ఈ అలంకారశాస్త్ర సిద్ధాంతాలలో [illegible] యనీ [illegible] మార్గాలన్నీ వట్టి గాలి కబుర్లనీ వ్రాశారు. ఇవన్నీ విచిత్రమయిన సిద్ధాంతాలు. [illegible] శాస్త్ర [illegible] ప్రమాణ [illegible] [illegible] విస్తాయి [illegible]! [illegible] అభ్యుదయ [illegible] అలంకార [illegible]? [illegible] సంపిగా [illegible] శాస్త్రం [illegible] గౌరవం లేదనే ఒక [illegible] వేశారు!

అలంకారికులు [illegible] సిద్ధాంతాలన్నీ [illegible] [illegible] సిద్ధాంతాలుగా, [illegible] సిద్ధాంతాలుగా [illegible] అలంకార శాస్త్రం [illegible] ఎగిరిపోతుంది. అయితే [illegible] అలంకార శాస్త్రంలోని [illegible] సిద్ధాంతాలు [illegible] నేటికి [illegible] యని [illegible] న్నారు. అయితే [illegible] శాస్త్రం [illegible] సిద్ధాంతాలు నేటి [illegible] ఆధునిక కావ్య [illegible] న్నారు. [illegible] కావ్యాలకు [illegible] కలుగుతాయనీ, [illegible] సమన్వయించాలని [illegible] న్నారు.

[illegible] శాస్త్రం [illegible] గమనించాలి. అలంకార శాస్త్రం [illegible] ముఖ్య రసాలు [illegible] యని, వాటి [illegible] రాకుండా [illegible] లిచ్చింది. [illegible] వచ్చిపడిందని అలంకారశాస్త్రం [illegible]! ఈ మాట [illegible] సీతారామారావుగారే! అయితే అయినదానికి కాని [illegible]

లివ్వు [illegible] చెయ్యడంవల్ల సీతారామారావుగారి [illegible] అలంకార శాస్త్రమే [illegible] న్నదనే భ్రాంతి —[illegible] పాఠకులకైనా—కలిగించిన [illegible]!

అలంకార శాస్త్రం ప్రకారం కావ్యవిమర్శ [illegible] లేదు. కాని ఆ శాస్త్ర సిద్ధాం [illegible] విమర్శనకు [illegible]! [illegible] సీతారామారావుగారి [illegible] శాస్త్రం [illegible] విషయం [illegible] లేదు. [illegible] ప్రకారం [illegible] శాస్త్ర [illegible] పఠించినవారికి [illegible] తెలిసే విషయం!

సంధ్యంగ సమన్వయం

[illegible] అలంకార [illegible] సంబంధించిన [illegible]! కాని [illegible] "[illegible]" [illegible] ప్రబంధపదం [illegible] అందువల్ల [illegible] ఉదాహరణలిచ్చి [illegible] సమన్వయించారు [illegible] "[illegible] ప్రపంచ [illegible] —" అనే చోట ఈ ప్రబంధపదం [illegible] కాళిదా

కవి రూపకాలభిమానించడం ఎందుకని ఈ వాక్యానికర్థం. ఆ కాలంలో ఈ ప్రబంధపదం రూపకార్థంలో వాడే అలవాటుండడం వల్లనే ఆనంద వర్ధనుడు ఆ అర్థంలో అది వాడాడు. అది తెలియక ఆ సందర్భంలో ప్రబంధం అంటే కావ్యంకూడా అవుతుందని అపార్థం చేసుకుని సీతారామారావుగారి సంధి సంధ్యంగాల తతంగం అంతా సౌందరనందానికి పట్టించడం ప్రారంభించారు. దీని అసలు రహస్యం ఇదీ అని వీరి ఉదాహరణవల్ల తేలిపోయింది! ఈమాత్రం ప్రాథమికవిషయాలైనా తిన్నగా బోధపరుచుకోలేని వారంతా ఆ అలంకార శాస్త్రనిర్ణేతలు కావడంవల్లనే ఆ శాస్త్రానికీ, ఆధునిక కావ్యాలకు ఇంతటి తీరని అపచారం జరుగుతున్నది! సంస్కృత సాహిత్యాభ్యాసమూ, అలంకార శాస్త్రాభ్యాసమూ ఈ రోజుల్లో ఎంతగా లుప్తప్రాయమైపోయినా ఇంకా కొంతమంది అలంకార శాస్త్రవేత్తలీ దేశంలో అక్కడక్కడ ఉండి ఉంటారని ఊహించి ఉంటే వీరింతటి సాహసానికి దిగి ఉండరని తోస్తుంది!

బలాత్కార సన్యాసం

బలాత్కార సన్యాస విషయం విమర్శిస్తూ సర్గం ప్రవాదానికి గురియైన అశ్వఘోషుడే ఇది ప్రవేశపెట్టాడనీ, ఉద్దిష్టుడయిన బుద్ధుని సంకల్పబలాని కిది వ్యతిరేకపడితే దానిలో విడ్డూరమేమీ లేదనీ నేను వ్రాశాను. దీనికి సమాధానంగా వారు ఇలాంటి వ్యంగ్యానికీ కావ్యంలో సూచన ఏదీ లేదని వ్రాశారు. దీన్ని బట్టిచూస్తే అథమపక్షం వీరు సౌందరనందమైనా తిన్నగా చదవలేదని స్పష్టపడిపోయింది!

సౌందరనంద కావ్యకర్తలు కొన్నికొన్ని సర్గలకు మొదట కొన్ని పద్యాలు వ్రాసి ఆ సర్గరహస్యం అంతా సూక్ష్మంగా ఆ పద్యాల్లో ధ్వనించారు. ఇది నందుని సన్యాసం వర్ణించిన 'పరివ్రాజన' మనే తృతీయసర్గ మొట్టమొదటి పద్యం. ఆ పద్యం ఇక్కడ ఉదాహరిస్తున్నాను.

"హితము నహితమ్ము నుచితాను చితలను నెడి
హద్దుల నతిక్రమించి ఘనాను హేయ
ములను సాక్ష్యా ధారంభములకు స్వస్తి
యనుత విశ్వమ్మునకు శ్రేయమగును గాత!"

ఈ పద్యంలో పూజ్యుల సభారంభాలు సామాన్యుల హితాహితోచితానుచితాది అవధులను అతిక్రమించి ప్రవర్తిస్తూంటాయని ఈ కవులు స్పష్టంగా సూచించారు. ఈ మాత్రంగానైనా కావ్యం చదవకుండా నవ్యాంధ్ర విమర్శన సాహిత్యోద్ధరణకు పూనుకోవడం న్యాయమేనా? అని వారిని సవినయంగా ప్రశ్నిస్తున్నాను.

ప్రాథమిక శబ్దం

నేను వ్రాసిన వ్యాసంలో విశేషక ప్రాథమిక శబ్దాల విషయం విమర్శించి ఈమాత్రం ప్రాథమిక శబ్దజ్ఞానం లేనివారు కావ్య విమర్శ చెయ్యడం న్యాయమేనా? అని ప్రశ్నించాను. దాని మీద వీరు విశేషక శబ్దవిషయం చల్లచల్లగా జారవిడిచివేశారు. ఇదేకాదు. నా వ్యాసంలో విమర్శించిన పగటి శృంగారము, రసాభాసము మొదలైన విషయా లన్నింటికి సమాధానా లివ్వకుండా దాటవేసుకుపోయారు. ప్రాథమిక శబ్దంకూడా అలాగే జారవిడిచివేస్తారనుకున్నానుగాని అది జరగలేదు. దానికి లోకంలో (*Elementary*) అనే అర్థం ఉన్నదనీ అందుచేత ఇది తప్పనీ మళ్ళీ మొదలు పెట్టారు. సౌందరనందం గ్రాంథిక భాషాగ్రథితమైన కావ్యం. అందుచేత, అందులో ఉన్న శబ్దాల సాధుత్వ సాధుత్వాలు నిఘంటువులనుబట్టి నిర్ణయించాలిగాని లోకవ్యవహారాన్నిబట్టి నిర్ణయిస్తే ఎలాగ? సౌందరనందం వ్యావహారిక భాషాకావ్యమా? కానప్పుడు వీరీ పదం వ్యావహారికార్థం పట్టుకుని ఇంకా ఎందుకు వేళ్ళాడుతున్నారో వారి ఆప్తమాత్రుడికే బోధపడాలి!

సౌందరనంద కావ్యములోని లక్ష్యమూ, అలంకారశాస్త్రమూ, దాని లక్ష్యాలు, ఔచిత్యవిషయాలు, శబ్ద సాధుత్వాలు మొదలైన వాటిని గురించి ఇంతగా వ్రాసినా శ్రీ సీతారామారావుగారీ కావ్యం ఎందుకూ పనికిరానిదని అదేపనిగా వాదించడం మొదలు పెడితే వారి నెవరు ఏమీ చెయ్యలేరు!

శ్రీ సీతారామారావుగారు తమవ్యాసం చివరి భాగంలో నా వ్యాసాలకు సమాధానా లివ్వదలుచుకోలేదని భీష్మించారు. ఒక ఉత్తమకావ్యంమీద దుర్విమర్శ చేసి, న్యాయ్యమైన ప్రతివిమర్శ వచ్చినపుడు సమాధానం ఇవ్వమని భీష్మించడం ధర్మమేనా? ఇలాంటి వాదోపవాదాలకు నేనున్నూ దూరదూరంగా తొలగిపోతూంటాను. అయితే ఈరోజుల్లో ఆధునిక కావ్యవిమర్శ అంతరువు జొత్తిగా దిగజారిపోతూండడంవల్లను, శ్రీ సీతారామారావుగారు సౌందరనందంవంటి ఉత్తమకావ్యంమీద కేవలం బాధ్యతా

రహితమైన విమర్శ చెయ్యడంవల్లను నే నీవిమర్శ ప్రారభించాను. వీరి కావ్యలక్ష్యం కొంచెమైనా అవగాహన చేసుకోకుండా అపార్థంచేసుకుని పాఠకులనుకూడా భ్రమింపచెయ్యడానికి ప్రయత్నించారు.

సౌందరనంద కావ్యంమీద నేగాక ఈదేశంలో మిగిలిన సుప్రసిద్ధ కవులకావ్యాలన్నిటిమీద వీరిలాంటి విమర్శనలే వ్రాశారు. వీరు చేసిన విమర్శనలనుబట్టి చూస్తే వీరు ఉత్తమకవులని ప్రశంసించినవారు కూడా ఉత్తమకవులు కారేమోనని కొంతమంది పాఠకులకు సందేహం కలుగుతుందేమో తెలియదు!

వీరి బాధ్యతారాహిత్యవిమర్శకు ఒక ఉదాహరణ ఇస్తున్నాను. ననకటి భారతిలో వీరు జాషువాగారి కవితనుగురించి విమర్శిస్తూ వారికి వ్యుత్పత్తిలేదని వ్రాశారు. వ్యుత్పత్తిలేదన్నప్పుడు వారికవితలో శబ్దపాండిత్యలోపంగాని, శాస్త్ర పాండిత్యలోపంగాని, సూచించే ప్రయోగాలేమైనా ఎత్తి చూపించారా? లేదు! ఊరికే ఉత్తపుణ్యానికని ప్రసిద్ధుడైన ఒక కవిమీద ఇలాంటి అభాండం వెయ్యడం ధర్మమేనా! వీరంతటితో ఆగకుండా వారికి అభ్యుదయకవివర్గానికి ఆచార్యపీఠంకూడా అందించారు. దీనినిబట్టిచూస్తే వీరికి అభ్యుదయ కవితాస్వరూపంగాని, జాషువాగారి కవితాస్వరూపంగాని తెలిసినట్లు లేదు. ఆ పీఠానికి వారు, అభ్యుదయకవులు ఎంతవరకు అంగీకరిస్తారో తెలియదుగాని అసంతా శ్రీ సీతారామారావుగారి కవితా తారతమ్యజ్ఞానలోపానికొక చక్కని తార్కాణంగా కనిపిస్తున్నది! అయితే ఇది అంతగా ప్రస్తుతానికి సంబంధించినదికాకపోవడం వల్ల — ఇంతటితో ఈ విషయం విడిచివేస్తున్నాను.

వీరు తమ వ్యాసంలో నా వ్యాసవిషయాలను గురించి బొత్తిగా తోడు బొంగరము లేనివేవేవో వ్రాశారుగాని అవి సమాధాన యోగ్యాలు కాకపోవడంవల్ల ఆ విషయాలజోలికైనా పోకుండా వదిలివేస్తున్నాను.


ఒక్కొక్క విమర్శకులు కావ్య విమర్శలు ప్రారంభించినప్పుడు కావ్యశక్తిసామర్థ్యాలు అపూర్వంగా పాఠకుల కవగతమైనట్లు భాసిస్తాయి. ఒక్కొక్కప్పుడు ఒక్కొక్క కావ్యమే విమర్శకుల లోపాలను వెల్లడిచేస్తుంది. సౌందరనందవిమర్శలో సరిగా ఇదే జరిగింది!

శ్రీ సీతారామారావుగారు తమ వ్యాసంలో నామీద ఏకవచనప్రయోగం ఉపక్రమించారు. మరి ఈ వ్యాసం చూసినతరవాత ఇంకా తీవ్రధోరణిలోకి మారిపోతారేమో తెలియదుగాని — అయినా సవినయంగా వారిని అధునాతనాంధ్రకావ్యాలు చాలా జాగ్రత్తగా పరిశీలించవలసిందనీ, సౌందరనందకావ్యం కూడా నేను విమర్శించినదృక్పథంతో పఠించవలసిందనీ ప్రార్థిస్తున్నాను.

విమర్శకు లెవరయినా పాఠకులకు అత్యంత సన్నిహితులయిన సహాయకులుగానే ఉపకరిస్తారు. అంతేగాని సామాన్యంగా కావ్యాస్వాదం కలిగించడంలో విమర్శకులు తోడ్పడలేరు. ఈ ఆస్వాదశక్తి ఆయాపాఠకుల అభిరుచినిబట్టి, శక్తినిబట్టి తరతమభావంతో మారుతూ ఉంటుంది. అందుచేత సౌందరనందకావ్యంలోనించి ఒకపద్యం ఇక్కడ ఉదాహరించి ఆ కవితాపరిణతి నిర్ణయభారం సహృదయులకే వదిలివేస్తున్నాను. ఈ పద్యం సౌందరనందంలోని పరిపక్వ కవితారసానికొక చక్కని ఉదాహరణము:

ఇది సౌందరనందంలోని 'ధర్మసంవాద'మనే ఆశ్వాసాని ప్రారంభంలో సుగతనాప్రాయంగా రచించిన సీసము.

'పగదీరనీ యిక్క ప్రావిపోలలనా
రారయ్య! యో బాటసారులార!
చల్లని యీ తరుచ్ఛాయలసేదదే
అర విశ్రమింపరారయ్య! సుంత
మ్రుగ్గిరాలినఫలమ్ముల నారగింపర
య్యా! మాకు నాత్మీయులైతిరింక
అన్నమాకలు లేక యాఁకటం! పాడుదు
య్యేల లూగుడు సంశయింపవలదు!
కేళిదీర్ఘిక కలవలు కూలద్రోసి
మాఅవపలితి నలుగులు పాఱవిడిచి
అరమరలులేక కొంచక యనుభవింప
రమ్మ! రాయంచలార! భృంగమ్ములార!





శ్రీ పురిపండా అప్పలస్వామి

నిన్నే తలపోసి తలపోసి
నీ యుదారమూర్తి ఎదనిల్పి
మరణింతు నేను.
ఎపుడో
సంజతారకయో,
చిన్ని మబ్బుతునకో,
గాలిపిల్లలో వచ్చి నీ చెవులనూద
నేను లేనన్న వార్త వినిపింతు రేని,
కంట రానీకు మొక్క కన్నీటిచుక్క.
నంపుము వలదొక్క వేడి నిట్టూరు పేని,
వలదు ప్రియతమా, ఒక్క నిట్టూరుపేని.
చిరుచివరి కోర్కె మన్నింతువేని సుంత
నీ చరణధూళి నా ఎత్తిపోతలపుడు
నా చితా భస్మమున చల్లుమింత;
చాలు.
జన్మజన్మాల ఫల మంది కొందు నేను.

చాళుక్యచోళ చక్రవర్తులు :

ముమ్మడి కులోత్తుంగ చోళదేవుడు

(క్రీ. ౧౧౭౮-౧౨౧౬)



శ్రీ భావరాజు వెంకటకృష్ణారావు

చాళుక్య చోళ చక్రవర్తులలో కడపటివాడు ముమ్మడి కులోత్తుంగ చోళుడు. అతడు జీవితమంతయు, చితికి చెదరిపోవుచున్న చోళ మండల సామ్రాజ్యమును రక్షించుకొనుటతో గడచి పోయెను. తెనుగు చోడులు లోకవంక బలవంతులయి, చాళుక్య చోళ చక్రవర్తిని ఎదిరింపసాగిరి. పొత్తపి నుండి తమ రాజధానిని విక్రమ [చోళ] సింహపుర మైన నెల్లూరికి మార్చుకొని విజృంభింపసాగిరి. కులోత్తుంగ చోళుని ఎదిరించి స్వాతంత్ర్యమును ప్రకటింప సాహసించిరి. కులోత్తుంగునకు శక్తిచాలమి మిన్నకుండవలసి వచ్చెను. వెలనాంటి రాజేంద్రచోడుని రాజ్యమందుగూడ నట్టి విపరీతపరిస్థితు లేర్పడెను. వీరరాజేంద్ర చోడుడు వృద్ధుడయి, మరణించుటకు పూర్వము రాజ్యభారమును తన కుమారుడయిన మూడవ గొంకరాజునకు నొప్పగించెను. శాసనము లందు మూడవ గొంకరాజు కులోత్తుంగ చోడ గొంక రాజని వ్యవహరింపబడెను. ఇమ్మడి రాజేంద్ర చోడుని కి ప్రధానియు సంధి విగ్రహియునగు నండూరి కొమ్మనమంత్రి గొంకరాజునకుగూడ రాజ్యతంత్ర ముఖ్యుడై రాజ్యభారము బూనియుండెను.1 ఆనాడు వెలనాంటి రాజ్యము మహేంద్రగిరి మొదలుకొని కాళహస్తి పర్యంతము వ్యాపించియుండెను.2 కొమ్మన మంత్రి వెలనాంటి రాజేంద్రచోడ, కులోత్తుంగ చోడ గొంకరాజుల అజ్ఞచొప్పున పాకనా డిరువదియొక్క మండలమును రాజప్రతినిధిగా కూడ పాలించెను.

వీరరాజేంద్ర చోడుని చివరి కాలమునాడును, కులోత్తుంగ చోడ గొంకభూపతి కాలమునాడును, "సమధిగత పంచమహాశబ్ద మహామండలేశ్వర, ఎల దాయ సింహ" ఇత్యాది ప్రశస్తి నామములయిన కొండ పడుమటి బుద్ధరాజు రాజ్యము బలవంతుడయిన మహా సామంతుడై రాజ్యచక్రము త్రిప్పుచుండెను. దానికి గల ముఖ్యకారణము, కొండ పడుమటి శాసనులకు వెలనాంటి రాజ్యవంశముతో గల బంధుత్వముగా తోచును. రాజేంద్ర చోడునకు గల యుగ్రమహిషి సుందరమదేవులు గలించినవాడ కొండపడుమటి బుద్ధ రాజు చెలియలు అంకమాంబ యను ఆర్యాంబికను పెండ్లియాడెను. ఆ దంపతులకు కులోత్తుంగ చోడ గొంకరాజు జనియించెను. అతడు రెండవ కులోత్తుంగుని కాలమున బుట్టుటవలన గాబోలు "కులోత్తుంగచోడ" పదము అతని పేరునకు చేర్చబడెను. కులోత్తుంగ చోడ గొంకరాజు కొండ పడుమటి బుద్ధరాజు కూతుని జాయాంబికనుద్వాహమయ్యెను. ఆ దంపతుల కుదయ మయ్యెను పృథ్వీశ్వరుడు. వెలనాంటి రాజులలో నాతడు కడపటివాడు.

మూడవ గొంకరాజు, తండ్రి మరణించుటకు పూర్వము నాలుగు సంవత్సరములు రాజ్యాభిషిక్తు డయ్యెను. అతని రాజ్యకాలము క్రీ. శ. ౧౧౭౦ సంవత్సరమున ప్రారంభమయి ౧౧౭౮ లో ముగిసెనని యూహింపవచ్చును. గొంకరాజు రాజ్యకాలమంతయు నిరంతర సంగ్రామములతో గడచిపోయెను. ఒకవంక దక్షిణమునుండి తెనుగు చోడులు క్రమముగాని తమ రాజ్యమును పాకనాటిలోనికి విస్తరింపజేసి, వెల నాంటి రాజ్యమునకు భంగము కలిగించుచుండిరి.

---

1. కేయూర బాహుచరిత్రము.

2. కేయూర బాహుచరిత్రము. *S. I. I. Vol. VI. No.* 211 ఈ శాసనమందు గొంకరాజు పరిపాలనము శ. ౧౦౭౦ కు పూర్వము ప్రారంభమయినట్లు సూచనగలదు. గొంకరాజు పరిపాలన మిందు ఉదాహ రింపబడెను.

కమ్మనాటి తెలుగుచోళులు తమకు సన్నిహితులు బంధువులు, స్వజాతీయులునైన పొత్తపి తెలుగు చోళుల తలంపులు ప్రయత్నములు సాగుటకు సాయపడుచుండిరి. ఒకవిధముగా స్వామిద్రోహపరాయణులై వర్తించుచుండిరి. పశ్చిమమున కళ్యాణ కటకమందు కల పశ్చిమ చాళుక్యరాజ్యము అంతరించిన కారణమున, అనుమకొండ రుద్రరాజు (క్రీ. శ. ౧౧౬౦-౧౧౯౬) విజృంభింపసాగెను. అతని ధాటికి నిలుచువారు లేనందున, రుద్రరాజు పూర్వాంధ్ర దేశముపై కన్ను వేసియుండెను. అందుకు నతవాడి చతుర్థకుల సూర్య రాజవంశముతో బాంధవ్యము నెరపి వారి వారిని తన ఇష్టులను చేసుకొనెను. నతవాడి బుద్ధరాజు కుమారుడు రుద్రరాజునకు కాకతి రుద్రుడు తన తమ్ముడు మహాదేవరాజు కూతురు మైలమదేవి నిచ్చి పెండ్లిచేసెను. ఈ బంధుత్వ మేర్పడిన కారణమున నతవాడి రుద్రరాజు, వెలనాంటి కులోత్తుంగ గొంకరాజును, అతని తరువాతి పృథ్వీశ్వరునకు సామంతుడై యుండినను, కాకతి రుద్రరాజుపక్షము నే యవలంబించుచు, వెలనాంటిరాజ్యము విధ్వస్తమగుటకు కూడ తోడ్పడియుండెను. కులోత్తుంగ గొంకరాజు మహాపరాక్రమశాలియు, సమర్థుడునై యుండుటచేతను, వెలనాంటి రాజ్యము అనాటికింకను బలీయమై యుండుటవలనను కాకతి రుద్రదేవుడు, పైకిమాత్రము మిత్రభావము ప్రకటించుచు, లోలోన వైరము తలపోయుచు, అదను కొరకై వేచియుండెను. అతని సేవలు చిన్నముగేవి నుంకసాగి దక్షిణ దేశమున కేతెంచి క్రీ. శ. ౧౧౮౬ సంవత్సరమున కుంభమాసమున శ్రీ భీమేశ్వర మహాదేవునకు అఖండవర్తికై పంచదశ గద్యాణములను సమర్పించెను.1 అనాడు కాకతి రుద్రదేవరాజు కూడ దక్షారామమునకు వచ్చియుండవచ్చును. కాని అతని దానము కానరాకున్నది.

ఈరీతిగా వెలనాంటి రాజ్యమునకు మూడు వైపులందు విరోధులు ప్రబలుచుండి, పల్నాటి మాండలిక రాజ్యమందు విపరీతములు బుట్టెను. పలనాటిని అనాడు హైహయవంశ మొకటి సామంత నృపచిహ్నములు గలిగి పరిపాలించుచుండెను. హైహయులు ఆత్రేయ గోత్రజులగు సుక్షత్రియులయినను,

చతుర్థకులమువారైన వెలనాంటి ప్రభువులతో సంబంధ బాంధవ్యములు గల్గియుండిరి. వెలనాంటి ఇమ్మడి గొంకరాజు (కులోత్తుంగ చోడ గాంగేయ గొంకరాజు. క్రీ. శ. ౧౧౩౨-౧౧౬౧) కూతురగు మైలమదేవి పలనాటి అలుగు రేక అనుగు భూపతికి పట్టపుదేవి. ఆ దంపతులకు నలగామరాజని పేరెడి పేరుగల వీరకామనృపతి జన్మించెను. అనుగురాజు క్రీ. శ. ౧౧౬౧ సంవత్సర ప్రాంతమున మరణించెను. అతడు మరణించునాటికి వీరకాముడు, బాలుడు. అతడు యుక్తవయస్కుడగువరకు పల్నాటి మాండలిక రాజ్యమును మంత్రి దొడ్డనాయుడు, తరువాత అతని కుమారుడు బ్రహ్మనాయుడును పాలించిరి. నలగాముడు యుక్తవయస్సు వచ్చినతరువాత రాజ్యభారము తానే బూనెను. అది బ్రహ్మనాయునికి సమ్మతము గాకుండెను. తన యాధికారము తొలగిపోవుట కాతడిష్టపడక, నలగామునకు అతని సవతి తమ్ములు పెద్దమలిదేవ పినమలిదేవరాజులకు వైరము పెంచి, తాను పెదమలిదేవ పినమలిదేవుల పక్షమూని రాజ్యము పంచియిమ్మని తగవు పెట్టుకొనెను. నలగామరాజు రాజ్యము పంచియిచ్చుటకు సమ్మతింపకుండెను. నల (వీర) కామునికి మంత్రిగా కుదిరిన నాయకురాలు వీరకామునికిని మరియొక సవతి తమ్ముడు నరసింహునికి సుస్థిరమైత్రి కల్పించి, బ్రహ్మనాయని యెదిరించి, నలగామునిచేత పల్నాటి మండలరాజ్యమును పాలింపజేసెను. బ్రహ్మనాయుడు కోడిపోరునందోడి, మలిదేవాదులను సహాయముగా చేసికొని, ఏడేండ్లు పరస్థలములందును, ప్రవాసమందుండి మేడపియందు పరవాసముచేసి, తిరిగివచ్చి, తన పంచ నున్న మలిదేవరాజాదులకు రాజ్యము పంచి యిమ్మని మరల నలగామునికి సందేశమంపెను. నలగాముడు రాజ్యమున పాలొసగక, యుద్ధసన్నద్ధుడై వచ్చిన బ్రహ్మనాయుని సైన్యముతో కారెమపూడి రణక్షేత్రమున తలపడెను. శౌర్యమూర్తులయి విజృంభించిన వీరులు పెక్కండ్రు మహీస్థలిని కూలిరి. బ్రహ్మనాయుడు పరాజయమంది పలినాడు విడిచి వెడలిపోయెను. విజయుడై వీరకాముడు సుఖముగ కొంతకాలము పల్నాటిని పాలింపగలిగెను. కారెంపూడి యుద్ధము జరుగుటకు పూర్వము కొంతకాలమునుండియు వెలనాంటి కులోత్తుంగ చోడ గొంకరాజు, పల్నాటను జరుగుచుండిన విపరీత పరిస్థితులను అరికట్టి బంధువులయినవారిలో పుట్టిన అంతః కలహములను బాపజాలకపోయెను. అనాడు మూడవ గొంకరాజు దృష్టియంతయు దక్షిణమునందలి తెలుగు

1. *S. I. I. Vol. IV. No. 1095.*

2. పల్నాటి వీరచరిత్రమందు ఈ చారిత్రక గాథయంతయు దెలుపబడియున్నది.

చోడుల దాడులను, పడమటనుండి కాకతి రుద్రరాజు ప్రతికూల చోర ప్రవర్తనలను ఎదుర్కొని వెలనాంటి మహారాజ్యమును సంరక్షించు కొనుటతో నిండి యుండెను. పల్నాటి సీమయందు జరిగిన అంతర్విప్లవము కారణముగా, ఆకస్మికముగ సంభవించిన కులోత్తుంగ చోడ గొంకరాజు మరణము కారణముగా, వెలనాంటి మహారాజ్యము సడలి కూలిపోవసాగెను.

పిఠాపురము కుంతీ మాధవస్వామి గుడిలోనున్న వెలనాంటి పృథ్వీశ్వర మహారాజు శిలాశాసనమును[1] పరిశీలించిన సందు గొంకరాజు పరిపాలనము ఏరీతిగా సాగినదియు కొంతవరకు నూహింపవచ్చును. పల్నాటను నలగామరాజు దాయాదులతోడను బ్రహ్మనాయనితోడను ప్రతిఘటించియు, తన రాజ్యమునకు బ్రహ్మనాయుడు లేవదీసిన సాంఘిక, మతవిప్లవములను అణగద్రొక్కజాలకపోయెను. ఆ విప్లవకాలమును పురస్కరించుకొని, దక్షిణమున తెలుగుచోడులు విజృంభించి పాకనాటను ప్రవేశించి ప్రజల నెల్ల క్షోభింప చేయసాగిరి. తెలుగు చోడులను బలిమిమాటించి అణచివచ్చుచుండినను, పల్నాటి దండయాత్ర ముగా

---

1. ఎపి. ఇం. సం. ౪. పుట. ౩౨ మొ.

2. *S. I. I. Vol. IV. No.* 1155. ఈ శాసన మందుదాహృతమైన శక సంవత్సరము ౧౧౧౮ గాదు. అది నడచిన గతాబ్దముగాక వర్తమానాబ్దము కావలెను. అట్లయిన శ. ౧౧౧౮ (వర్తమాన) కార్తిక పూర్ణిమ సోమవారము సరిగా ౧౧౯౬ అక్టోబరు ౧౧వ తేది కగును.

3. *S. I. I. Vol. IV. No.* 1335.

4. *S. I. I. Vol. IV. No.* 1155, "శక వర్షంబులు ౧౧౧౮ (ఇది వర్తమానాబ్దము) నగు నేటి సర్వలోకాశ్రయ విష్ణువర్ధన మహారాజుల విజయ రాజ్య సంవత్సరంబులు ౫౮ అగు—"———.

5. ఎపి. ఇం. సం. ౪. పుట. ౩౭ మొ. శ్లోకము ౫౮.

తాభ్యాం శ్రీ పృథ్వీశ్వరః స్వయా
మిందాశేషస్థితేః కారణం
దేవః శ్రీ పృథ్వీశ్వరోజని జన
ప్రస్తూయమానోదయః ।
యస్మిన్ రాజని రక్షతి క్షితితలం
క్షీణారివర్గే జనో
వ్యుత్పత్తిం రిపు చోరవాచిషు
నచ ప్రాప్నోతి శబ్దేష్వపి॥

6. *S. I. I. Vol. IV. No.* 1155.

మారిపోయెను అదియదనుగా జూచుకొని కాకతి రుద్రరాజు, మిత్రునివలె ప్రవర్తించుచు నలగామ భూపతికి కొంతసైన్యమును సహాయముగా బంపి, బహుళ సైన్యముతో పూర్వాంధ్ర దేశమును జొచ్చి కృష్ణా గోదావరి నదుల నడుమనున్న దేశమును స్వాధీన పఱచుకొని దక్షారామ పర్యంతము నాక్రమించుకొని పోయెను.[2] ఆ సమయమున తన విరోధిభావము నెఱిగి, ఎప్పుడు ఎన్నంటి తెలుసుకొనుచువచ్చి పైబడునో యను భీతిని, తన మహాప్రధాని మల్లల వేమాద్రిరెడ్డిని, విశేష సైన్యమిచ్చి, కులోత్తుంగ చోడ గొంకరాజు తలపడి పోరాడింప వలయునని యాజ్ఞాపించి పంపెను. కృష్ణకు దక్షిణపు ప్రాంతమున నెక్కడో గొంకరాజుకును వేమాద్రిరెడ్డికిని భీకర సంగ్రామము జరిగెను. అందు గొంకరాజు ఓడుటయు, వేమాద్రిరెడ్డి విజయమొందుటయు సంభవించెను. అది క్రీ. శ. ౧౧౮౬ వ సంవత్సరమున జరిగియుండునని యూహింపవచ్చును. మల్లల వేమాద్రిరెడ్డి ఈ యుద్ధము జరిగినపిదపవారి పలు బడియేండ్లకు పైగా జీవించియుండి, దాక్షారామ భీమేశ్వరునకు అఖండవర్తి దీపదానమును చేసి శాసనము వ్రాయించెను. దానియందు, తాను కులోత్తుంగ చోడ గొంకరాజును సంగ్రామ రంగమున జంపినట్లు, "కులోత్తుంగరాయ రాజేంద్ర చోడ గొంకదిశాపట్టు" అని బిరుదము వేయించుకొనియుండెను.[3] గొంకరాజు మరణించుట, కాకతి రుద్రరాజు దాక్షారామ శిలాశాసనమునకు బూర్వము జరిగియుండవచ్చును. ఆ శాసనమందు గొంకరాజు ప్రసక్తి లేదు. అందు[4] చాళుక్య చోడ చక్రవర్తి యగు కులోత్తుంగుని విజయరాజ్య వర్షము దాహృతమైనది. మరియు కులోత్తుంగునకు రాజ చాళుక్యనామములతో సర్వలోకాశ్రయ శ్రీ విష్ణువర్ధన మహారాజని పేర్కొనబడినాడు. దానినిబట్టి కాకతి రుద్రరాజు కులోత్తుంగ చోడ గొంకని సార్వభౌమునితో, ఆంధ్ర దేశాధీశ్వరునిగా నంగీకరింపలేదని యూహింపవచ్చును. పృథ్వీశ్వరుని పిఠాపుర శాసనము[5] ఈ కాకతి రుద్రరాజు పేరు నుడువదు. కాని ఆ రుద్రుని "రిపుడ"ని నిరసనగా బలుకుచు ప్రజలు "రిపు" శబ్దమునకు, "చోర" శబ్దమునకు వ్యుత్పత్త్యర్థము నెఱుగజాలకపోయిరని తెలుపును. శత్రువుయొక్క పేరు నయినను ఉచ్చరింపక పిఠాపుర శిలాశాసన కావ్యకర్త ఆంధ్రదేశముపై దండెత్తి వచ్చిన రిపుడు రుద్రరాజు, చోరునివలె ప్రవేశించి ద్రోహకార్యము లాచరించెనని సూచించినాడు. దానికి కాకతి రుద్రుని ద్రాక్షారామ శిలాశాసనము తోడ్పడుచున్నది.[6] కాకతి రుద్రరాజు గావి

చిన మిత్రద్రోహ కార్యములకు గినిసి వెలనాంటి పృథ్వీశ్వరుడు బహుళ సైన్యసమేతుడై కాకతి రుద్ర రాజుమీదికి క్రోధోద్దీపితుడై నడచెను. అది శ. ౧౧౮౬ సం. అక్టోబరు ౨౧ తేది కార్తిక పున్నమ తరువాతను, జరిగియుండెను. కాకతి రుద్రరాజు పృథ్వీశ్వరుని సంగ్రామ రంగమున ఎదుర్కొని నజాలక చోళగుని వరె న్నిచ్చి పారెను. ఆనాడు పృథ్వీశ్వరుడు కాకతి రుద్రరాజును పోరున నోడించెనని, యాతని వైర్యాసలమునకు తాళజాలక రుద్రరాజు సంగ్రామ రంగమునుండి పలాయితుడయ్యెనని పిఠాపుర శాసన శ్లోకములు సూచించుచున్నవి. పృథ్వీశ్వరుడు ప్రెరికొని బహుళ సేనాసమేతుడై పెలినాటిని, వెలిసెన భయంకరమయిన "రంభత్పటహ పటుతర ధ్వానము" వినినంతనే, అతని శత్రువుల సమూహము భయచకితులయి నాటి దేశదేశములకు పారి పోయిరట!¹

పృథ్వీశ్వరుడంతట విజయోత్సాహముతో నేరుగ పిఠాపురమును ప్రవేశించెను. అతడు తండ్రి వలె సుసంపన్నమైన ధర్మప్రవృత్తి గల దైవభక్తుడు గావున శ. ౧౧౮౬ వ సంవత్సరమున మేష సంక్రమణ పుణ్య కాలమందు (అందుకు సరియైన ఇంగ్లీషు తేది మార్చి ౨౫,౧౧౮౬ అగుచున్నది.) మహామండలేశ్వర వెల నాంటి కులోత్తుంగ రాజేంద్ర చోడరాజులయిన పృథ్వీశ్వరునగ్రజుడు, కులోత్తుంగ చోడ గొంకరాజుల భార్యయును (రాజమాత, రాజపత్నియును) అగు జాయమ దేవులు ప్రోలునాంటిలోని నవఖండవాడను గ్రామ మును "సర్వనమస్య గ్రామముగా" సహితముగ, అఖండముగ శ్రీ పిఠాపురవాసియైన భగవంతునకు శ్రీ కుంతీ మాధవ స్వామివారికి హవిర్బల్యర్చనలకు, నిత్య నైమిత్తిక మాసోత్సవ సంవత్సరోత్సవాదులకొఱకు గీత నృత్త వాద్యాది వివిధ భోగార్థము దానము చేసెను.¹ జాయమ దేవులు అర్పించిన దానమును, ఆమె కుమారుడును, 'రాజరాజ' పరమేశ్వరుడును, రాజపురందరుడును, పరమమాహేశ్వరుడును ఖండితరిపు మండలుడు నగు పృథివీశ్వరమహారాజు మంత్రి పురోహిత సేనాపతి యుత రాజదౌవారికాదుల సమక్షమున అజ్ఞాపించెను. ఈ శాసనమునుబట్టి చూడ, పృథ్వీశ్వర మహారాజు చాళుక్యచోళ చక్రవర్తి యుమ్మడి కులోత్తుంగ చోళ దేవుని సార్వభౌమత్వమును అంగీకరింపక, తానే సార్వభౌముడనని, రాజరాజపరమేశ్వరుడనని ప్రకటించు కొనినట్లు తెలియగలదు.

పృథ్వీశ్వరుడు సమర్థుడు. సకలనయ (నీతి) శాస్త్రమును పూర్తిగా నభ్యస్తముచేసిన రాజనీతి వేత్త; కావున సడలిపోవుచున్నట్లున్న ఆంధ్రరాజ్య మును తనకు ఆజ్ఞానువర్తిని జేయుటకు పృథ్వీశ్వరుడు గట్టిగా సంకల్పించుకొనెను. కాని యాతనికి కాలము అనుకూలముగాక విపరీతముగా నుండెను. ఉత్తరమున ఉత్తరాంధ్రదేశమును, కళింగమండలమును తన యదుపు లోనికి తీసుకొని వచ్చుచుండ, దక్షిణమున పాకనాటి సీమయందును లత్పరిసర పులుగులనాడు రేనాటి సీమ లందు తెనుగుచోడులు విజృంభించి, అటు చాళుక్య చోళ చక్రవర్తి యధికారమునకు, ఇటు వెలనాంటి పృథ్వీశ్వరుని రాజపరమేశ్వరత్వమునకును ఎగ్గు తల పెట్టి సాగిరి. శ్రీ పిఠాపుర శాసనకాలము క్రీ. శ. ౧౧౮౬ మొదలుకొని ఇంచుమించుగా పండ్రెండు సంవత్సరములు, అనగా క్రీ. శ. ౧౨౦౭ వఱకు పృథ్వీశ్వరుడు నందూరి కొమ్మనమంత్రికుమారుడు కేతనమంత్రిసహాయమున తన రాజ్యము శిథిలము గాకుండ కడుదక్షతతో శాసించెను. పృథ్వీశ్వరుని కాలమునాటి శాసనములు మూడు మాత్రము గాన వచ్చుచున్నవి. పృథ్వీశ్వరుని ఆంధ్రరాజ్యము అతని తండ్రి తాతలనాడుండినట్లు, మహేంద్రగిరిపర్యంతము విస్తరించియుండినట్లు అతని శ్రీ కూర్మనాథ దేవుని నగరియందున్న శిలాశాసనము సాక్ష్యము.¹ అందు చమూపతి కొల్లూరు ఎఱపనాయకుడు పృథ్వీశ్వరుని యానవాలుగా యావత్కళింగము నేలుచుండినట్లు తెలుపబడినది. ఆ వీరభటాగ్రణియొక్క తండ్రి తాత ముత్తాతలు వెలనాంటి మహారాజుల సైన్యములందు చమూపతులై యుండిరి. చమూపతి ఎఱపనాయకుడు

---

1. శ్లోకములు ౫౯,౬౦.

యస్యాసి నిగ్రలతరేణ పరీతమేతద్
  బ్రహ్మాండమాశు యశసా నితరాం విభాతి।
సూనాంకశాలి కలశాత్ కదంబభాండ
  మధ్యప్రవిష్ట మివ విష్టపవల్లభస్య॥
యస్య ప్రారంభ కుంభత్పటహ
  పటుతరధ్వానమాకర్ణ్య
తూర్ణం హిత్వా దేశాం దిగంతాన్
  భయచకిత దృశో వ్యాప్య యస్యారిసంఘాః
కిం స్విత్సంవర్త మేఘధ్వనిరుత
  వికట ప్రస్ఫుటత్కాండ ఘోషః
కిం వా కల్పాంతవాయు క్షుభిత మితి
  ముహుశ్చింతయంతో భ్రమంతి॥

2. ఎపి. ఇం. సం ౪. పుట ౩౭ మొదలు (౧౦౪-౧౧౫ పంక్తులు)

1. S. I. I. Vol. V No. 1338.

చతుర్థకులజుడు. అతని శాసనము శ. ౧౧౧౦ వ సరియైన క్రీ. శ. ౧౧౮౮ నాటిది. ఆ సంవత్సరమున చైత్ర శుక్ల పంచమి బుధవారము (మార్చి ౧౧౮౮) నాడు చమూపతి ఎఱపనాయకుడు తన తండ్రికి ధర్మార్థముగా శ్రీ కూర్మనాథ దేవరకు అఖండవర్తిదీపమును బెట్టెను. ఎఱపనాయకుని శాసనముచూడ, క్రీ. శ. ౧౧౮౯ తరువాతి పృథివీశ్వరుడు శ్రీ పిఠాపురము నుండి శ్రీ కూర్మమువఱకు సైన్యసమేతుడై అరిగి, ఆ రాజ్యమునందు తన (శాసన) మును సుస్థిరము చేసి వచ్చెనని యూహింపవచ్చును. పృథివీశ్వరుని యనంతరము కళింగము కటకగంగవంశీయుల క్రీ.శ. ౧౨౦౬ ప్రాంతమున అధీనమయ్యెను.1 విశాఖపట్టణమున దొరికిన శిలాశాసన మొకటి శకవరుషంబులు ౧౧౨౬ మార్గశిర శుద్ధ ౧౦ గురువారము (డిశెంబరు ౩,౧౨౦౪) నాటిది, శ్రీమన్మహామండలేశ్వర కులోత్తుంగ పృథివీశ్వరునిపాలనము దెలుపునది గలదు2 అది యొక వ్యాపారి ముఖ్యునిచే విష్ణాలయమున కీయబడిన దానమును తెలుపుచున్నది. మూడవశాసనము కోశాధ్యక్షు అనంతయది. పృథివీశ్వరుడు సమస్తేశ్వరుడనియు, అనంతుడు పృథివీశ్వరుని కోశాధ్యక్షుడనియు నాశాసనము దెలుపుచున్నది. శ. ౧౧౨౮ మేష సంక్రమణ పుణ్యకాలమున అనంతయ శ్రీ కూర్మనాథునికి అఖండవర్తి దీపమును బెట్టించెను.3 కావున క్రీ. శ. ౧౨౦౬ వఱకు వెలనాంటి పృథ్వీశ్వరుడు పాలించుచుండినట్లు తెలియుచున్నది.

క్రీ. శ. ౧౨౦౬ కడిపటి నెలలనాటికి కులోత్తుంగ పృథివీశ్వరుని రాజ్యము అంతరించినట్లు ఊహింపవచ్చును. అతడు క్రీ. శ. ౧౨౧౬ న మరణించినట్లు కన్పడుచున్నది. శ్రీ కూర్మమునందున్న గాంగవంశనృపతి వీరనరసింహుని శాసనమునుబట్టి చూడ వెలనాంటివారిశాసనము కళింగమున శ. ౧౧ ... తులాసంక్రమణమునాటికి (క్రీ. శ. అక్టోబరు ౧...) నశించెననియు, గాంగవంశీయులవారి శాసనము నెల ... నని యూహింపవలయును. కళింగమునందును, ... నాటియందేగాక మధ్యాంధ్రభాగమునందునుకూడ వెలనాంటి పృథ్వీశ్వరుని రాజ్యము ఒక్కసారిగా కూలిపోయెను. దక్షిణమున తెనుగుచోడులు, మూడవ కులోత్తుంగ చోడ చక్రవర్తి నెదిరించి స్వతంత్రులయి వెలనాంటి పృథ్వీశ్వరుని జయించి, యొక విశాల తెనుగుచోడ రాజ్యమును స్థాపింప ప్రయత్నించిరి. ఆ సంకల్పమును కార్యరూపమున పెట్టినవారు తెనుగుచోడ తిక్కరాజు. వెలనాంటి రాజవంశమును నిర్మూలనచేసి వారి రాజ్యలక్ష్మిని వశపఱచుకొనుటకు తెనుగుచోడులందఱు తిక్కరాజు నాయకత్వమున ఏకమై నిలచిరి. కమ్మనాటిలోని కొట్యదొన తెనుగుచోడులు మొదలుకొని పొత్తపినాటివఱకు గల తెనుగు చోళ మండలేశ్వరులందఱు విక్రమసింహపురాధీశ్వరుడయిన మొదటి మనుమసిద్ధికుమారుడయిన యువరాజ చోళతిక్కరాజు నాయకత్వము నంగీకరించి యుద్ధసన్నద్ధులయిరి. పృథివీశ్వరుడు గురుములూరు లేక గురుములూరికడ తెనుగు చోళ తిక్కరాజు సైన్యముల నెదుర్కొనెను. గురుములూరు పాకనాటిలోనున్నది.4 విక్రమసింహపురమని బరగిన నెల్లూరికి దక్షిణమున ఇరువది మైళ్ళదూరమున నున్నది. గురుములూరికీనాడు గూడూరని పేరు. ఆ యూరిచెంత జరిగిన ఘోర సంగ్రామమునందు పృథివిరాజు పరాజితుడయి మరణించెను. గురుములూరి యుద్ధము ప్రాయశః ౧౨౦౬న జరిగియుండెనని నిర్ణయింపవచ్చును. నిర్వచనోత్తర రామాయణమందు తిక్కనకవి 5 ఈ చోళ తిక్కరాజు

1. S. 1. I. Vol. V No. 1265.

2. S. I. I. Vol. X No. 211. ఈ శాసనమున గల శకవర్షములలో గడపటి సంఖ్య లేదు. మిగిలిన తిథి వారములనుబట్టి లెక్కబెట్టినప్పుడు ఆ కడపటి సంఖ్య ౬ అని తెలియుచున్నది. కావున శాసనపు తేది శ. ౧౧౨౬ అని తేలుచున్నది.

3. S. I. I. Vol. V. No. 1254.

4. రంగాచారిగారి టొపోగ్రాఫికల్ లిస్టు. సంపుటము రెండు, పుట ౧౦౬౦ గూడూరుకు గు(కు)రుములూరని పేరున్నట్లు అక్కడి పెరుమాళ్ళ గుడి శాసనములందున్నది.

5. కేశవసన్నిభుండు సంగీత
యశోనిధి చోళతిక్కధా
త్రీశుడు కేవలుండె! నృపు
లెవ్వరి కాచరితంబుఁగల్గనే

శౌర్యమును వర్ణించెను. ఆ సంగ్రామము జరిగిననాటికి తిక్కనృపతి ఇంకను బాలుడేసట! అత డింకను యువరాజే! ఆయుద్ధము జరిగిన పదునెనిమిదిఏండ్లకు నిమ్మటగాని యతడు రాజ్యాభిషిక్తుడు కాలేదు.[1] అతడు తిక్కన సోమయాజి పోషకుడయిన రెండవ మనుమసిద్ధిరాజునకు తండ్రి. గురుజులూరి యుద్ధమునందు చోళ తిక్కరాజు నాయకత్వమున వెలనాంటి పృథ్వీశ్వరు నెదిరించి పోరాడిన మండలేశ్వరులందరును ఆనాటినుండి వంశపారంపర్యానుగతముగా 'పృథ్వీశ్వర శిరఃకందుక క్రీడావినోద' బిరుదము ధరించి యుండిరి.[2]

వెలనాంటి పృథ్వీశ్వరుని మరణముతో ఆంధ్రభూమియందు చాళుక్యచోళుల సామ్రాజ్యము అంతరించెను. మూడవ కులోత్తుంగుని విజయరాజ్యవర్షములు పాకనాటియందును, పొత్తపినాటియందును ఉదాహరింపబడుచుండినను చాళుక్యచోళుల యధికారము నామమాత్రావశిష్టమై యుండెను. పశ్చిమమున కాకతి రుద్రరాజు ఆమరణాంతము తన రాజ్యము సుస్థిరమగుటకు దేవగిరి పురాధీశులైన సేవణ యాదవులతో పోరాడుచు తీఱిక లేకుండిరి. కాకతి రుద్రరాజు క్రీ. శ. ౧౧౯౬ ప్రాంతమున కడు వృద్ధుడయి రణరంగమున ప్రాణములు గోల్పోయెను. అతడు పుత్రవిహీనుడగుటచేత నాతని తమ్ముడు మహాదేవరాజు రాజ్యాభిషిక్తుడయి మూడు నాలుగు సంవత్సరములు మాత్రమే పాలించెను. అతని రాజ్యకాలము దేవగిరి యాదవులతోడి పోరాటములతో గడచిపోయెను. చివరి కాతడు యాదవ దుర్గస్థలిని కూలి వీరస్వర్గమును పొందెను. అతని తనయుడు గణపతిదేవుడు బాలుడై శత్రువులకు చిక్కుబడి పదియేండ్లు బందిమముగా దేవగిరియందు బాధననుభవించెను. క్రీ.శ. ౧౨౦౯-౧౦ ప్రాంతమున గణపతిదేవుడు చెఱవిముక్తుడయ్యెను. అంతకు పూర్వము వెలనాంటి పృథ్వీశ్వరుడు మరణించెను గాన ఆంధ్రదేశమున సార్వభౌమపదవి కొదిగిన సరవాలుడు గణపతిదేవుడుతక్క వేరొకడు గానరాడయ్యెను. తెనుగుచోడులుగాని వెలనాటి తొమ్మక్యతను బడయజాలక క్రుంగిపోయిరి. క్రీ. శ. ౧౨౧౦ తో చాళుక్య మంతరించుటయు కాకతీయ యుగము ప్రారంభమగుటయు నొకసారిగ సంభవించెను. ఆనాటితో ప్రాచీనయుగ మంతరించి మధ్యయుగము ప్రారంభమయ్యెను. ఆంధ్రదేశమునకు చోళ సంబంధబాంధవ్యములు అంతరించెను.

శైశవలీల నాఁడె పటు
శౌర్యధురంధరబాహుదర్ప పృ
థ్వీశ నరేంద్రు మస్తకము
నేత్రగ కందుక కేళి సల్పడే!
౬౨ వ పద్యము.

1. తిక్కరాజు పట్టాభిషేకము శ. ౧౧౫౯ నందు జరిగియుండునని రాబర్టు సూయలు లెక్కించి చెప్పినారు. ఆనాడు పొత్తపినాడు పాకనాడులు రెంటిని ఒక్కవంశమువారే శాసించుచుండిరి.

2. ఉదాహరణము క్రింద చూడుడు:— *S. I. I. Vol. IV. No. 661*, మఱియు *S. I. I. Vol. VI. No. 166.*

చాళుక్య చోళచక్రవర్తులయు వారి భృత్యులైన వెలనాంటి మహామండలేశ్వరులయు కాలము. ఇందు సంవత్సరములు క్రీ. శ. మున నున్నవి.

చాళుక్య-చోళులు

త్రిభువన చక్రవర్తి -
సప్తమ విష్ణువర్ధనులయిన
మొదటి కులోత్తుంగ
చోళదేవుడు
౧౦౭౬ - ౧౧౧౮.

|

విక్రమ చోళచక్రవర్తి
౧౧౧౮ - ౧౧౩౫.

|

౧౦వ కులోత్తుంగచోళుడు
౧౧౩౩ - ౧౧౪౬.

|

రెండవ రాజరాజచోళుడు
౧౧౪౬ - ౧౧౬౩.

|

రెండవ రాజాధిరాజు
౧౧౬౩ - ౧౧౭౮.

|

మూడవ కులోత్తుంగ
చోళదేవుడు
౧౧౭౮ - ౧౨౧౬.

వెలనాంటి వంశము

మొదటి వెలనాంటి గొంకరాజు
౧౦౭౬ - ?...

|

మొదటి వెలనాంటి రాజేంద్ర చోడుడు
౧౧౯౩ - ౧౧౦౮.
చక్రవర్తికి దత్తతకుమారుడు

|

రెండవ వెలనాంటి గొంకభూపతి
కులోత్తుంగచోడ గాంగేయ
గొంకరాజు ౧౧౩౨ - ౧౧౬౧.

|

వెలనాంటి కులోత్తుంగ రాజేంద్రచోడుడు -
రెండవ రాజేంద్రచోడుడు, లేక వీరరాజేంద్రచోడుడు
౧౧౬౧ - ౧౧౮౧.

|

కులోత్తుంగ చోడ గొంకరాజు
(మూడవ గొంకభూపతి)
౧౧౭౮ - ౧౧౮౫.

|

రెండవ కులోత్తుంగ రాజేంద్రచోడుడు
లేక పృథివీశ్వరుడు
౧౧౮౫ - ౧౨౦౭ - ౮.

రాష్ట్ర గానము



శ్రీ సూరంపూడి భాస్కరరావు

కృష్ణాగౌతమి తుంగభద్ర లోకటన్ క్రీడించి నర్తించి శ్రీ
విష్ణుప్రీతిగ నాంధ్రఖండమున మాధ్వీకకుల్యాలై పారె మా
తృష్ణ ల్దీరగ; నేటి కిట్లు మొరయున్ దివ్యాంధ్ర భూశయ్యలన్
కృష్ణానంత విభావరీగ్లపిత శుష్కీభూత జీవమ్ములై.

"ముప్పదిమూడు" దీర్ఘ యుగముల్వలె వత్సరము ల్గతించె, మా
నిప్పుల కోర్కెలే చదలనిండి దహించె మహాంధ్ర భూమినీ,
ముప్పులు తప్పరాని వయిపోయిన పోవుమగాక గాని పె
ల్లుప్పెనయై మహోద్యమ మహోదధి ముంచెదుసుమ్ము లోకముల్!

లేదు విరామమింక, కెరలించిన యీ హృదయమ్ములందు ఏ
వో దివసాంత కాళి మలభూధరముల్ పెరియిల్లిపోయి, దు
ర్నాద విదారితమ్మయి మనఃస్థలకమ్ములు క్రగ్గిపోయి, ని
ద్రాదళనమ్ము రుద్ర డమరమ్ముగ నాంధ్రము మారుమ్రోగెడిన్.

మల్లిమొగ్గల వాల్జడ లల్లుకొన్న
కల్ల లెరుగని ప్రత్యాంధ్ర కన్య దలచి
నా పునీతాంధ్ర మాతృస్తనంధయుండు
ప్రతి కుమారకుడు న్నేడు ప్రతిన సేయు
మాతృరక్షావిధికి ప్రాణ మర్పణముగ.

"గంగదరిని గాని కాశిలోపల గాని — గౌతమీ తరంగ గానపూర్ణ
కోటిలింగ తీర్థవాటి దక్షిణకాశి' — గుండెలోన మేలుకొనునుగాక."

సౌందరనంద విమర్శనము సింహావలోకనము

★

శ్రీ పొట్లపల్లి సీతారామారావు

విజయ - విశాఖ భారతిలో శ్రీ పి. గణపతిశాస్త్రి గారు సౌందరనందాన్ని సమర్థిస్తూ ఒక వ్యాసం వ్రాశారు. సురభి గారు వ్రాసింది చాలా సమర్థనీయంగా ఉందనీ, నేను వ్రాసినదానిలో ఎక్కడా సహృదయత కనపించటం లేదనీ, ఒక తీర్పు చెప్పారు. ఇద్దరు వివాదము చేసికొనేటప్పుడు తాను మధ్యస్థుగా నుండి తీర్పు చెప్పదలచుకొన్నవారికి నిష్పాక్షికమైన దృష్టి ఉండాలి. అదిగాక లోకములో ఆయన సమర్థుడై ఉండాలి. ఆయన చెప్పిన మాటకు తిరుగుండకూడదు. ఈ రెండు లక్షణములూ లేని శ్రీ పి. గణపతిశాస్త్రి గారు సమీక్ష చేయటానికి ప్రయత్నించటం హాస్యాస్పదం. ఆ వ్యాసమంతా నన్ను నిందించటమే యున్నది. వ్యక్తినిందలకు విమర్శ యేమున్నది. దానిని వదలిపెట్టి ఆయన నాకు సమాధానమీయటానికి ప్రయత్నించిన భాగములకు మాత్రం కొంత సమాధానముగా వివరిస్తాను.

మన దేశమునకు సాహిత్యసంప్రదాయానుబద్ధములైన విమర్శలు కావలెను. ఇంతవరకీ దేశములో వచ్చిన విమర్శలన్నియు వట్టి గాలికబుర్లు. కవియొక్క ప్రతిభను తూచెడివి కావు. ఇలాంటి విమర్శలవల్ల దేశములో నష్టమైన సారస్వతము పెరిగింది. దాన్ని పెరగనీయకుండా ఉండటానికి సాహిత్యానికి మంచి విలువరావటానికీ పూర్వాలంకారికులు నిర్ణయించిన సూత్రములవిధముగా విమర్శ సాగించాలి. ఆ ప్రయత్నానికి అడ్డురావటం, తన్ను వచించుకోవటం; ఇతరులను వంచించటం అవుతుంది. గణపతిశాస్త్రి గారు "ప్రపంచంలో సువిస్తృతిమైన విమర్శనామార్గాలు అనేకం బయలుదేరిన ఈ రోజుల్లో ఇంకా ఈ అలంకారశాస్త్రమార్గముపట్టుకొని, ఒక అంములోఉన్నదే వేదమనీ తద్విరుద్ధమైనదంతా అపమార్గమనీ వేళ్ళాడటం ఎందుకో తెలియటం లేదు" అని వ్రాశారు. అలంకారశాస్త్ర మేమిచెబుతుంది? విమర్శించటానికి కావలసిన కొన్ని శాశ్వతమైన పరమసత్యాలను చెబుతుంది. ఆ సూత్రాలను ఆసరా చేసికొని దానివిధముగా నొక మార్గాన్ని నిర్ణయించాలి. కావ్యవిమర్శనములో మన మెన్ని విధాలుఉన్నతస్థాయి నందుకొన్నామో, అలంకారశాస్త్రం చదివితే తెలుస్తుంది. మన దేశములో విమర్శ ఒక శాస్త్రంగా అభివృద్ధి చెందింది. అలంకారశాస్త్రము ఏదో ఒక కవిని ఉద్దేశించి వ్రాసినది కాదు. సర్వకవులనుద్దేశించి వ్రాసినది. వారి దృక్పథమే యుదాత్తమైనది. ఎంత చిన్న విషయమునైనా పరిశీలించి వ్రాస్తారు. మన అదృష్టం కొద్దిగా వారు ఋషులవలె అనేకమార్గాలు తీర్చి దిద్దారు. ఆ తీర్పడానికి కావలసినంత ప్రతిభ వారికున్నది. దోషము వస్తే కాళిదాసాదులనైనా అంగీకరించరు వారు. అలాంటిమార్గాలన్నీ వదలిపెట్టి ఇవ్వాళ నేను గానీ, గణపతిశాస్త్రి గారుగానీ, ఒక అపూర్వ విమర్శనాపద్ధతిని ప్రవేశపెట్టి, ఒక దానిని స్థాపించ అవసరం లేదు. వారుచెప్పిన ప్రపంచములోని విస్తృతమార్గాలన్నీ యీ అలంకారశాస్త్రంలో అంతర్గతమైనవి. కాబట్టి అలంకారశాస్త్రం చదివి దానిదృష్ట్యా విమర్శించవలె. వేరొక గత్యంతరం లేదు. ఇప్పుడు దేశంలో వాడుకలోనున్నది 'గాలికబుర్లమార్గం.'

అర్థకుసిగా అలంకారశాస్త్రం వదలి, సంస్కృత శ్లోకాల నుదాహరిస్తూ లౌకికలోకాన్ని పోలుకొంటున్నారని గణపతిశాస్త్రి గారు విచారిస్తున్నారు. ఇందులోని వాస్తవికత అట్లా ఉంచుదాం. కనీసం ఒకశ్లోకమైనా రాకుండా నాలుగు మాటలు చెప్పి లోకాన్ని పొగుడుకొట్టేవారికి నేనువారి. పరికించేవారే నయం. దానికి వచ్చినట్లుగా నటన జేసే పద్ధతి ఎవరిదైందీ, వ్యాసధోరణులనుబట్టి తెలుస్తూనే ఉంది. "మూలములో కామప్రవృత్తులై సుందరీనందులు పరిణతులై క్రమముగా నిర్వాణానికి వచ్చారు... ... తెలుగుకావ్యంలో సుందరీనందుల ప్రేమ, బౌద్ధ ధర్మస్వీకరణద్వారా విస్తృతమై పునీతమైనది" అని

వ్రాశారు. మూలములో సుందరీనందులను కాముకులగా వర్ణించారు. తెలుగు కావ్యములో కూడా సుందరీనందులను కాముకులుగానే వర్ణించారు. ఆ ఘట్టంలో మూలములో ఎట్లా ఉందో తెలుగులో గూడా, అచ్చు గ్రుద్దినట్లు అట్లే యున్నది. మరి దాన్ని కామం—దీన్ని ప్రేమ—అని ఎందుకనాలి? ఏమిటో అయోమయం. సుందరీనందుల ప్రేమ బౌద్ధ నిర్వాణస్వీకరణ ద్వారా విస్తృతమైనదట. ఎలా విస్తృతమైనది? బుద్ధుడు, స్త్రీ, పురుషులు, గాఢంగా ప్రేమించుకోవాలని 'టండోరా' వేయించాడా? గణపతిశాస్త్రి గారు ఇంత అయోమయంగా, తాను విమర్శ వ్రాస్తూ పైగా నావిమర్శ అయోమయమంటారు. ఈ ప్రేమ కామములను గురించి ఇదివరకే వ్రాశాను. మళ్ళీ వ్రాయట మెందుకు?

ఒక రసవిరోధాన్ని గురించి సమాధానం చెప్ప బోయ్యారు. దానికి సమాధానం దొరకలేదు కాబోలు. ధ్వన్యాచార్యుడు సూత్రప్రాయంగా చెప్పారు అంతే కాని అన్ని కావ్యాలలోను ఉండవలెనని చెప్పలేదని నేను సహజధోరణిలో కొనసాగించారు. ఆనందవర్ధను డేమన్నాడో చూడండి.

"స్వేచ్ఛాకేళి యదమోజ్యా తద్రసవిరోధినీ వసుగాజ్ఞ్యా"

"ప్రబంధే ముక్తకేవాపి రసాదీన్ బంధుమిచ్ఛతా
యత్నః కార్యః సుమతినా పరిహారే విరోధినామ్"

ప్రబంధే ముక్తకేవాపి రసభావ నిబంధనమ్ ప్రత్యాదృతమనాః కవిర్విరోధ పరిహారే పరమ్ యత్నమాదధీత" ఇక్కడ కవి అంటే సర్వకవులకు యత్నించరా? పి. గణపతిశాస్త్రిగారి కీమాత్ర మెందుకు తెలియలేదో! నాని బుకాయింపు అంటా డేమి? ఒక గణపతిశాస్త్రి గారు ఆయన ఏమి వ్రాస్తాడో ఆయనకే తెలియదు. అన్నీ స్వవచనవ్యాఘాతాలే. అవన్నీ విమర్శించడంతో నాకు నిమిత్తం లేదు. నాకీయన సమాధాన మెంతవరకు ఇచ్చాడో దానికి మాత్రమే జవాబు చెబుతాను. నేను అంగరసం, అంగి రసాన్ని మ్రింగివేస్తుందంటే అది లేదంటాడీయన. సౌందరనంద గ్రంథం తీసి ఆ కావ్య మెన్ని ఆశ్వాసాలో —అన్ని ఆశ్వాసాలలో అంగరస మెంత విపరీతంగా ఉందో పరిశీలిస్తే తెలుస్తుంది. బహుశః ఈయన అంగి రసాన్ని గంగానమ్మలాంటి ఒక దేవతగా భావించి యుంటాడు. అందుకే కనుపించలేదు. కథాభాగంలో సగానికి పైబడి సుందరీనందులఘట్టముంది. ఇది బాగా చూస్తే తెలుస్తుంది. ఇవన్నీ పెద్దవిషయాలు. విషయం తెలిస్తేనే అవి అవగతమౌతవి. ఏదో లౌకికంగా సమాధానం చెబుదామంటే తేలేవిషయాలు గావు.

సమర్థుడైన కవి కావ్యములో వాతావరణం సాధించడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాడు. కథ ఏ కాలంలో జరిగింది—ఏ దేశములో జరిగింది—దాన్ని వ్యక్తం చేయడానికి ఎలాంటి రచన చేయాలి—ఏ శబ్దము వాడితే ఆ వాతావరణం పుట్టుకొస్తుంది—ఇవన్నీ కవి ఊహించుకోవాలి. కవి ప్రతిభగలవాడైతే వాతావరణాన్ని సాధించుకోటానికి అనంతమార్గాలు కనుపిస్తవి. వాతావరణం కూర్చుకోవాలన్న విషయం ప్రతి స్వల్పకథకునికీ తెలుస్తుంది. కథకు వాతావరణం ఉద్దీపనవిభావమౌతూంది. కాబట్టి అది లేకపోతే కావ్యంలో రసం ఉద్దీప్తి పొందదు. కాళిదాసుని శాకుంతలం చూడండి. కణ్వాశ్రమాన్ని వర్ణించేటప్పుడు ఆ యాశ్రమజీవితపరిస్థితులను ప్రతిబింబింప చేయటానికి ఎంత ప్రయత్నమైనా చేశాడు. తన ప్రతిభచేత చతుర్థాంకమంతా దానికి ధారపోశాడు. ప్రతిభచే వాతావరణాన్ని ఎంత ప్రౌఢంగా సాధించారన్న విషయ మట్లా ఉంచుదాం. అసలు వాతావరణాన్ని, సృష్టించుకోవాలన్న స్వల్పవిషయమే, సౌందరనంద కర్తలకు తెలియదు. దాన్ని గణపతిశాస్త్రి గారు సమర్థించాలని ప్రయత్నం చేస్తారు. భారతములోనైనా, మరే గ్రంథములోనైనా, ఆ కాలానికి తత్పరిస్థితికి భిన్నమైన వాతావరణం కనుపిస్తే అది దోషమే. భారతంలో అది ఉన్నదా లేదా అని చర్చించడం అప్రస్తుతం. ఒకవేళ మహాకవులలో ఇలాంటివి కనుపించినా మనం చేయ గూడదు. దాన్ని స్ఫురింపనీయనన్ని మంచిలక్షణములు వారిలో నుంటవి. సౌందరనందములో అవి లేవు. ఆనందవర్ధనుడు కూడా ఇట్లే చెప్పాడు.

"ప్రాక్కావ్యే విశృంఖలగిరః కవయః ప్రాప్తకీర్తయః
తాన్ సమాశ్రిత్య న త్యాజ్యా నీతిరేషా మనీషిణా"

ఆలంకారికశాస్త్రమంతా భరతాదులు ఆర్షమైన మనః ప్రవృత్తితో నిర్మించి దాని ప్రకారం కావ్యముల పరిశీలించినట్లు కనుపిస్తుంది. అలా కాకుండా లక్ష్యాన్ని బట్టి నిర్ణయించినట్లయితే కాళిదాసాదులలో తప్పులు చూపించరు. తెలుగులోవలె మహాకవుల ప్రయోగంబులు గ్రాహ్యంబులయ్యేవి. మహాకవుల కావ్యాలలో దోషమేదో ఒకటి ఉన్నా, దాన్ని కప్పిపుచ్చే మంచిలక్షణము లనేకము లుంటవి. ఆలంకారికుల దృష్టి ప్రకారం దోష మెవరు చేసినా, ఎప్పుడు చేసినా, దోషమే.

"యత్త్వేవంవిధేవిషయే మహాకవీనాప్యసమీక్ష్య కారితాలక్ష్యేదృశ్యేతే సదోషవేవ. సతుశక్తి తిరస్కృత త్వాత్తేషాం నలక్ష్యత ఇత్యుక్తమేవ"

ఇక నందునికి బలవంతముగా సన్న్యాసమిప్పించ డాన్ని సమర్థించడం మరీ విచిత్రంగా ఉంది. నందుడు వద్దు మొర్రో అంటూ ఉండగా పదిమంది పట్టుకొని సన్న్యాసమిప్పించడం వినటానికే భయంకరంగా ఉంది. దాన్ని అశ్వఘోషుడు తప్పుకొన్న పద్ధతి నిదివరకే సూచించాను. గణపతిశాస్త్రిగారు అది బుద్ధుడి సంకల్పానికి వదిలివైచారని ఊహించగూడదా అని ప్రశ్నించారు. ఆ ఊహకు వ్యంజకమైన రచన ఎక్కడ ఉంగి అని నా ప్రశ్న. మనఇష్టము వచ్చినట్లుగా ఊహించ గూడదు. అలా ఊహిస్తే తప్పులన్నీ ఒప్పులుగానే ఊహించుకోవచ్చు. "ఇలా ఊహించడానికి ఈ రచన వ్యంజకముగానున్న"దని శాస్త్రిగారు విస్పష్టముగా చూపించవలెను. అదిలేకుండా ఊహించడం సాధ్యము కానిపని. వీరియభిప్రాయము ప్రకారం సహృదయున కొక నిర్వచనం కనుపిస్తుంది. ఆవేశముతో తప్పుల నధిగమించి కావ్యాలలో ఉన్నవీ లేనివీ ఊహించుకొని "అహో"యని మెచ్చుకోవడం. ఇది మంచిప్రతి భునిలక్షణం; సహృదయునికి విపరీతం దోషం తగిలినా ప్రాణం చివుక్కుమంటుంది. సహృదయుడు ఆలోచించకుండా మెచ్చుకోడు. ఆలోచించకుండా మెచ్చుకొనేది పామరుడు.

సంగీత మపిసాహిత్యం సరస్వత్యాః స్తనద్వయమ్
ఏకమాపాత మధుర మన్యమాలోచనామృతమ

అన్నారు పెద్దలు. కావ్యములో లేని భావాన్ని మనం ఊహించి సరిపెట్టుకోగూడదు. బుద్ధుడి సంకల్పానికి వదలి వేశారనుకో డానికితగిన బలం లేదు. ఊహని పోసగించుకోవడానికి తగిన సామగ్రి లేదు. ఆసామగ్రి లేనికావ్యము నేగదా సౌందరనందాన్ని విమర్శించడం. ఆసామగ్రి చూపకపోతే అది సమాధాన మెట్లవుతుంది. అశ్వఘోషుడు తానందుకే విస్పష్టంగా వ్రాసుకొన్నాడు. తెలుగుకవులు తప్పుదారి త్రొక్కారు. అది సమర్థించబడదు.

"సంసరణమహాబ్ధి మగ్నమగు మానవకోటిపయిన్ కృపామ్బురుల్"

ఇక్కడ 'కృపామ్బురుల్' బాగాలేదని గణపతి శాస్త్రిగారు ఒప్పుకొన్నారు. అది ప్రస్తుతానికి మన అదృష్టం. కాని మళ్ళీ

"కంట నీర్గ్వెట్టతగదు నీవంటివాడు"

అన్నదాన్ని తీసికొని సమర్థించ ప్రయత్నించారు. "కంట నీర్గ్వెట్టతగదు" అనే దానికి దుఃఖించ గూడ దనే అర్థము తీసికొంటే సరిపోతుందన్నారు. ఇలా సమర్థిస్తే పై దాన్నిగూడా సమర్థించ వచ్చును గదా! "కృపామ్బురుల్" ఏకంగా రూపకంగా చెప్పుకొని సమర్థించవచ్చు. "కంట నీర్గ్వెట్టతగదు" అన్నదానిలో వాచ్యార్థానికి ప్రాబల్యముంది. అక్కడ గౌణార్థం పట్టదు. పట్టించాలని ప్రయత్నించినా, వాచ్యార్థము పట్టనీయదు. కాబట్టి ఈ సమర్థన కుదురదు. లక్షణార్థం ఎక్కడబడితే అక్కడ చెప్పగూడదు. అలా చెబితే ప్రతిదాన్ని సమర్థించవచ్చు. దుఃఖించడం కన్నీరు లేకుండాకూడా ఉంటుంది. అందుచే కంట నీర్గ్వెట్ట తగదనడంలో వాచ్యార్థమునకే ఎక్కువ అవకాశముంది.

గణపతిశాస్త్రిగారు "శబ్దదోషాలున్న కావ్య మేదీ గౌరవం పొందద"న్నారు. అయినప్పుడు రస దోషమున్న కావ్య మెలా గౌరవం పొందుతుంది. అది ఒప్పుకొన్నవారు దీని నెందు కొప్పుకోరు? ఇంకా శబ్దదోషం సహించవచ్చునేమో కాని రస దోషం సహించరానిది. వీరి విమర్శప్రకారం అలం కారశాస్త్రాన్ని వదలిపెట్టి, నూతనమార్గం ఏర్పఱచుకో వచ్చు. కాని వ్యాకరణ శాస్త్రం వదలిపెట్టి, నూతన మార్గం ఏర్పఱచుకొనరాదు. ఇదెంతో విపరీతవాదన. తానేమి వ్రాయుచున్నాడో తనకే తెలియదు.

తెలుగుదేశములో పూర్వ విమర్శనలన్నీ శబ్దం మీద చేసిన సాములు. అంతేగాని రసవిషయకంగా చేసినవి కావు. శ్రీ గిడుగు రామమూర్తి పంతులు గారు మొదలైనవారు శబ్దవిషయకంగా. సాధుత్వ సాధుత్వములు నిర్ణయించారు. ఆలంకారిక మార్గాన్ని బట్టి, విమర్శించిన వారులేరు. మన దేశీయమైన సాంఘిక నాగరికత అంతా, సంస్కృతా లంకారిక మార్గము లలో నున్నది. ఆద్యాభిపావిమర్శలు చదవడం నాగరిక జాతిలక్షణం. ఆ భాషావైభవం తెలియనివారు అనాగ రికులు. శాస్త్రిగారీ సత్యాన్ని తెలిసికోవాలి.

నేను లోకంలో యాదృచ్ఛికంగా ఉన్నవని వ్రాసిన శబ్దాలను తీసికొని వారు నిఘంటువ్యర్థములు చూపిస్తారు. నిఘంటువులో లేవని ఎవరన్నారు? నేనా శబ్దం లోకంలో ఆ అర్థములో రూఢిగా ఉన్న దన్నాను. ప్రాథమిక అన్న శబ్దం లోకంలో *Elementery* అన్న అర్థములోనే రూఢిగా ఉంది.

ఆలంకారికులలో కథా శరీరమును గురించి విమర్శించిన వారు తక్కువ. దాన్ని గురించి కొంతవరకైనా చెప్పినవాడు ధ్వన్యాలోకకారు డొక్కడే. ఆయన కావ్యంలో కథ ఎట్లు తీర్చవలెనో చెప్పారు. కావ్యమంటే దృశ్యకావ్యం, శ్రవ్యకావ్యం కూడా అవుతుంది.

"రసాది వ్యంజకస్య ప్రబంధస్య చేప మన్యన్ముఖ్యం నిబంధనం, యత్సంధీనాం, ముఖప్రతిముఖ గర్భావమర్శ నిర్వహణాఖ్యానాం, తదంగానాం, చోపక్షేపాదీనాం. ఘటనం, రసాభివ్యక్త్యపేక్షయా."

ఇది నాటకాన్ని గురించే గాని శ్రవ్యకావ్యాలను గురించి కాదని చెప్పటానికి వీలులేదు. ఇది కావ్యములో కథ ఎట్లుండవలెనను సందర్భములో చెప్పినది. అయితే వేం ఉదాహరణలన్నీ నాటకములో నివే సూచించారు గదా! అంటే — ఇతివృత్తం, రసం, — రసవిరోధులు — నాయకులు మొదలైన వానిని సూచించినప్పుడు కూడా. నాటకాలలో నుండే ఉదాహరణ లిచ్చారు. అంతమాత్రంచేత శ్రవ్యకావ్యాలలో రసంకాని, రసవిరోధాలు కాని పాటించ నవసరం లేదని చెప్పటానికి వీలుపడుతుందా? ఇక్కడా అంతే! మల్లినాథాదుల వ్యాఖ్యానాలు కథాదృష్టితో చేసినవి కావు. రసదృష్టితో చేసినవి. వ్యాఖ్యాతలందరూ, పంచసంధుల ప్రాముఖ్యాన్ని, నాటకాల మీదనే పట్టించారు. కాని ఆలంకారికుల దృష్టి ప్రకారం, వానిని శ్రవ్యకావ్యములందు కూడా పాటించవలెను. సామాన్యదృష్టితో చూచినా, ఏ కథయైనా ముఖప్రతిముఖాదులైన కొన్ని సంధులలోనే ఇమిడియుంటుంది. అవి లేని కథను ఊహించలేము.

ఇక సౌందరనంద మూలకథకూ, దీనికీ, లక్ష్యం వేరుగా కనిపించేది, మూలకథ కంటె, విభిన్నంగా, ఇలమర్చారనకేం కుదరదు. కథను మన ఇష్టము వచ్చినట్లు మార్చటానికి వీల్లేదు. మూలకథలో రసానికి అననుగుణమైన స్థితి ఉన్నప్పుడే, దానిని మార్చవలెను. వీరు దానిని రసపోషకంగా మార్చారు?

మన మీనాటి పరిస్థితులు కొన్ని కలిపిద్దామని మార్చకూడదు. దీనికి ఉదాహరిస్తున్నాను.

"శేషు కథాశ్రయేషు తావత్ స్వేచ్ఛైవ నమోజ్యా, యదుక్తమ్ – "కథామార్గేన చాతిక్రమః" స్వేచ్ఛాపేయదియో జ్యాత్రదసవిరోధిని నమోజ్యా ....తత్రేతివృత్తే యది రసాననుగుణాం స్థితిం పశ్యేత్తాం భఙ్క్త్వాపి స్వతంత్రతయా రసానుగుణం కథాంతరము పాదయేత్. నహి కవేరితి వృత్తి మాత్ర నిర్వహణేన కించిత్ ప్రయోజనమ్"

వ్యాసుడు వ్రాసిన కథను కాళిదాసు రసదృష్ట్యా మలచుకొన్నాడు. రసానికి అననుగుణమైన స్థితి మూలకథలో ఉంటే దాన్ని పరిహరించాడు. కాళిదాసు కథకు నూతనత్వం తెచ్చాపెంతే దాన్ని రసవంతపు పాళ్ళలో పోతపోశాడు. మరి మన సౌందరనంద కర్తలో—మూలములో నున్న రసాన్ని కూడా తొలిచ ముట్టుగా లాగేశారు. ఇదీ ఒకవిధంగా నూతనత్వమే. కాని కాంక్షణీయమైనది కాళిదాసు తెచ్చిన నూతనత్వం.

గణపతిశాస్త్రిగారు – మూలకథలో నున్న బౌద్ధమతం తీసివేశారు అంతే భేదమంటారు." మళ్ళీ ఒకచోట "కథను విభిన్నంగా మలచా"రంటారు. సౌందరనంద కథ కేరిబుద్ధికి విస్పష్టంగా తెలిసినట్లు లేదు. అన్నీ స్వవచనవ్యాఘాతాలే.

౨. గణపతిశాస్త్రిగారి ధోరణి ఇలా ఉందిగదా నేనికతో ను సరకేసి సమర్థించటానికి ప్రయత్నం —తనకు దూరదారి లేదు పైగా మెపెకొక డోలట— అవతలివాడు ఏ అవధుల్లోనుండి విమర్శిస్తున్నాడు— ఆ అవధులు మన కందుబాటులో నున్నాయా—మన పద్ధతి—అవతలివాడి పద్ధతి—వీనిలో ఎది ఉదాత్తమైనది—ఈ మొదలైన ఆత్మవిచారము చేసికోకుండా సహృదయుడవటూ వాదంలోనికి దిగరు. గణపతిశాస్త్రిగారు తనకు సమాధానము దొరకనప్పుడల్లా "సురభిగారు తగిన సమాధానమిచ్చా"రని సమర్థిస్తూ వచ్చారు. ఆ విమర్శకంతా ఇదివరకు వ్యాసంలోనే సమాధానము చెప్పాను.

గణపతిశాస్త్రిగారు "యథార్థ ప్రపిద్ధ దృష్టితో నీ విమర్శన చేస్తున్నా"నని యెంత చెప్పినా, వారి పాక్షికదృష్టి ఎంత సామాన్య పాఠకునికైనా గోచరిస్తుంది. వారిని నేను నిందించను.

గణపతిశాస్త్రిగారికి శాస్త్రాలపై నున్న అవజ్ఞ ఇంతా అంతా కాదు. "అలంకారిక మార్గం అస్పష్టమైన మార్గము"ట. "అంతా శాస్త్రం ప్రకారం జరిపితే కుక్కపిల్లలు పుడతా"యట. సాహిత్య పరిజ్ఞానం కలిగిన ఏ వ్యక్తీ వీరితో ఏకీభవించదు. ఇంతకంటే సరస్వతీ ద్రోహం ఉండదు. ఇలాంటి వ్రాతలవల్ల సౌందరనందం నిలువదు. అది రసవంతమైన కావ్యం ఎన్నటికీ కాదు. దానిని రసవంతమైన కావ్యమనటం ములగకొమ్మకు ఉయ్యాలగట్టి ఊగటం.

ఇన్ని దోషాలున్నప్పటికీ దాన్ని ఆస్వాదించే భావుకులుంటే ఉండనీయండి. నాకేమీ అభ్యంతరం లేదు. ఈ దేశంలో పండిత శబ్దానికీ భావుకశబ్దానికీ విపరీతార్థాలు వచ్చాయి. ఇక నీ విమర్శలకు నేను ప్రత్యుత్తరమీయను. దీనిపైనా సమాధానమిచ్చే వాణ్ణి కాదు. గణపతిశాస్త్రిగారి లాంటి విమర్శకులు సామాన్య పాఠకులను ప్రతారిస్తున్నారు. వారి బుద్ధులకు కొంత వివరంగా వ్రాయవలసి వచ్చినది.



వాయువు - రసాయనిక దృష్టి



శ్రీ హరి ఆదిశేషువు

రసాయనికుల దృష్టిలో గాలి మిశ్రమపదార్థము. అందులో నైట్రోజనీ, ఆక్సిజనీ, నీటి ఆవిరీ, బొగ్గు పులుసు వాయువూ కలిసి ఉన్నాయి. ఇంకా వాటితోపాటు ఎంతో తక్కువగా అపరూపపు వాయువులు కొన్ని కూడా కలిసి ఉన్నాయి. ఇవే కాకుండా ఒకచోటులో ఉండే గాలికీ మరోచోటున ఉండేగాలికీ కూడా కొద్దిగొప్ప తేడాలు కనిపిస్తుంటాయి. పారిశ్రామికస్థలాల్లో ఉండే గాలిలో గుమ్మా పొగా ఎక్కువగానూ, పొలాలమీదనున్న పైరు గాలిలో తక్కువగానూ, మురికి నీరు నిలవ చోటుల్లో దుర్వాయువులూ ఉంటూంటాయి. గాలి మిశ్రమన్న విషయాన్ని షీలే, కేవండిష్ శాస్త్రవేత్తలు ప్రయోగాలవల్ల రుజువు చేశారు. ఆ విషయం కేవలం శాస్త్ర విషయమైనందువల్ల దాన్ని వదిలి గాలీ దానిలో ఉన్న పదార్థాలూ మనకు ఎలా ఉపకరిస్తున్నాయో మాత్రం తెలుసుకుందాము.

నైట్రోజనీ, ఆక్సిజనీ జీవజాతుల మనుగడకే, కొన్ని పరిశ్రమల్లో ముడిపదార్థాలుగాను ఉపకరించు. జీవజాతులు అందులోనూ ముఖ్యంగా మొక్కలు మాత్రమే గాలిలోఉన్న నైట్రోజనిని ప్రయోగించుకొని సాంకక్ర్యస్తు లనబడే ప్రోటీనులని తయారు చేసుకుంటున్నాయి. ఆ విధానాలూ, వాటి వివరాలూ సంగ్రహంగా వ్యవసాయికరసాయన శాస్త్రం అనే అధ్యాయంలో వివరించబడ్డాయి. అదే ఆ వివరణకుచితమైన స్థానంకూడాను. ఇంక నైట్రోజని అమ్మోనియా తయారీ పరిశ్రమలో ముడిపదార్థంగా ఉపయోగింపబడుతోంది. తర్వాత అది నైట్రిక్ ఆమ్లంగా మార్చబడటమూ రసాయనికపు ఎరువులలో ముఖ్యమైన అమ్మోనియము సల్ఫేటు తయారీలో వినియోగ మవడమూ జరుగుతాయి. అది ద్రవీకరింపబడి రిఫ్రిజిరేటర్లు (శైత్యకరణాలు) లో చల్లని పానీయాల్ని తయారు చేసుకోడానికి అవసరమైన శైత్యస్థితిని కల్పించడానికి కూడా ఉపయోగపడుతోంది. మొదటి రెండూ రసాయనిక పరిశ్రమలు. అవికూడా వ్యావసాయిక రసాయన శాస్త్రం అనే అధ్యాయంలో వివరింపబడ్డాయి.

ఇంక మిగిలిన మూడవది వాయుద్రవీకరణ విధానం వల్ల సాధ్యమైంది. దాన్ని గాలిలోఉన్న ఇతరపదార్థాల వినియోగాల్ని పరిశీలించిన తర్వాత తెలుసుకొందాము.

గాలిలో ఉన్న ఆక్సిజని నైట్రోజనికంటే కూడా ముఖ్యమైంది. దాన్నికూడా గాలిని ద్రవీకరించే వేరు చేస్తారు. ఆక్సిజని, జీవులు ఆహారాన్ని జీర్ణం చేసుకోవడంలో జరిగే రసాయనిక క్రియల్లో వినియోగ మవుతోంది. వాటి వివరాలు జీవరసాయన శాస్త్రాన్ని వివరించే సందర్భంలో వివరించబడ్డాయి. ఈ జీవరసాయన క్రియలు దేహానికి అవసరమైన శక్తిని సరఫరా చేస్తున్నాయి. ఊపిరి తిత్తులలో ఏదైనా వ్యాధివల్ల ఆక్సిజని సరఫరాలో అవరోధం కలిగితే వైద్యులు ఆక్సిజనిని సరఫరాచేసి జీవరసాయనిక క్రియలు నడిచేటందుకూ అందువల్ల రోగికి తగిన శక్తి చేకూరేలగా చేయగలుగుతున్నారు.

ఆక్సిజని జీవరసాయనక్రియల్లోనే కాకుండా వస్తువులు మండేటప్పుడుకూడా వినియోగ మవుతోంది. అందుచేత వంట చేసుకోడానికి కట్టెల్ని మంటపెట్టినప్పుడు రసాయనిక క్రియని నడిపిస్తున్నామనీ, గాలిలో ఉన్న ఆక్సిజనియొక్క కట్టెల్లో ఉన్న కార్బను పదార్థాలయొక్క రసాయనిక గుణాల్ని వినియోగిస్తున్నామనీ భావించాలి. వస్తువులు మండేటప్పుడు జరిగే మార్పుల్ని శోధించడంవల్లనే రసాయనశాస్త్రం అభివృద్ధి అయింది. ఈ విశేషాన్ని వివరించడంలోనే లెవాషియర్ అమరమైన కీర్తిని సంపాదించాడు. ఈ వివరణమూలాన్నే ఇనపసామాన్లు గాలిలో ఎండకి ఎండి వానకి తడిసినప్పుడు తుప్పు పట్టడానికీ, దూది బేళ్లు హఠాత్తుగా అంటుకొని కాలిపోవడానికీ కూడా మెల్లిగా జరిగే ఆక్సీకరణమే కారణమని తేలింది.

ఆక్సిజని వాయువుని హైడ్రోజని వాయువుతో గాని, అసిటలీను వాయువుతో గాని మిశ్రంచేసి ఊదుకొలిమిలో (*Blow Pipe*) అంటించినపుడు అత్యం

తోష్ణము లభిస్తోంది. అల్లా లభించే ఉష్ణం సుమారు 3000-3315 డిగ్రీ లుంటుందని అంచనా వెయ్యబడింది. ఆ మహోష్ణంలో ఇనపరేకులూ ఉక్కు రేకులూ కూడా కరిగిపోతాయి. అందుచేత ఇనపరేకుల్ని ముక్కల్ని కరగించి అతకడానికి వీలవుతోంది. ఈ కొత్తవిధానంవల్ల ధాతు వినియోగ విధానంలో కొత్త మెళకువలు లభించాయి. టంకంతో కాని సుంకు మేకులతో గాని (*Rivets*)పని లేకుండా యుద్ధపు ఓడల్ని నిర్మించడానికి వంతెనల్ని కట్టడమూ సాధ్యమైంది. ఈ సందర్భంలో ఒక్కమాట చెప్పవలసి ఉంది. ఆక్సి అసిటిలీను, ఆక్సీ హైడ్రోజని జ్వాలల్తో పని చేసినప్పుడు ధాతువులు రవలు కక్కుతూ మండుతాయి. అందుచేత పనివారు ముఖానికి చేతులకీ రక్షణ కవచాల్ని తొడుగుకొని మరీ పని చేయాలి. లేకపోతే అపాయకరము.

గాలిలో ఉన్న వాయుపదార్థాల్లో నైట్రొజనీ, ఆక్సిజనీ తర్వాత నీటి ఆవిరీ, బొగ్గుపులుసు వాయువూ ముఖ్యమైన వనాలి. నీటి ఆవిరి ప్రమాణం కాలమానాన్ననుసరించి మారుతూ ఉంటుంది. దానిలో తేడాల వల్లనే వర్షయోగమూ, పొగమంచూ మబ్బులూ, మబ్బుతెర తీసిన ఎండలూ కలుగుతూంటాయి. కాలమాన పరిస్థితులకు కారణాలూ, నీటి ఆవిరితో నాటికుండే సంబంధాన్నీ వాతావరణశాస్త్రజ్ఞులు వివరిస్తుంటారు.

గాలిలో ఉన్న బొగ్గుపులుసు వాయువుని మొక్కలు ఉపయోగించుకొని కార్బొహైడ్రేటులనబడే పిండిపదార్థాల్ని తయారు చేసుకుంటున్నాయి. కార్బొహైడ్రేటులు ఆహారపదార్థాల్లో ముఖ్యమైనవి. అవి రసాయనికంగా సృష్టిఅవుతున్న విధానం వ్యావసాయిక రసాయన శాస్త్రం అనే అధ్యాయంలో వివరించబడింది. ఇంజన్లు పనిచేటందుకు బొగ్గూ నీరూ ఎంత అవసరమో మానవులు జీవించేటందుకు వారి ఆహార పదార్థాల్లో కార్బొహైడ్రేటులు అంత ముఖ్యము. ఇవి జీవుల దేహంలో జీర్ణమైనప్పుడు ఆక్సిజనితో సంయోగిస్తాయి. ఆ సందర్భంలో తిరిగీ బొగ్గుపులుసు వాయువు తయారై తిరిగి గాలిలోకి జీవుల నిశ్వాసాల రూపంలో కలిసిపోతుంది.

గాలిలో ఉన్న నైట్రొజనీ, ఆక్సిజనీ, బొగ్గుపులుసు వాయువూ జీవులకు వినియోగించబడమూ తర్వాత తిరిగీ గాలిలో కలిసిపోవడమూ జరుగుతోంది. అందువల్లనే సామాన్యంగా వీటి ప్రమాణంలో తేడాలు కలగవు.

వాయువు - రసాయనిక దృష్టి

పారిశ్రామికంగా అవసరమైన నైట్రొజనినీ, ఆక్సిజనినీ విడివిడిగా తయారుచేసేటందుకూ కోటి కొక్కపాలుగా గాలిలో కలిసిఉన్న అపరూపపు వాయుద్రవ్యాల్ని సేకరించేటందుకూ వాయుద్రవీకరణమూ, ఆంద్రవస్వేదనమూ అవసర్యమౌతాయి. వాయుద్రవీకరణ విధానంలో రసాయన క్రియలు కేమీ పనిలేదు. ఐనా అందువల్ల లభించే ద్రవ్యాలని రసాయనికంగా ఉన్న ప్రాముఖ్యాన్నిబట్టి దాన్ని సంగ్రహంగా తెలుసుకోవడం అవసరం.

వాయుపదార్థాల్ని ద్రవీకరించడంలో రెండు ప్రాథమిక సూత్రాలు వినియోగమవుతున్నాయి. ప్రతీ వాయుపదార్థాన్నీ కొంతవరకూ చల్లార్చి బాగా అదిమితే ద్రవీభూతం అవుతుందనేదే ఆ విధానంలోని మూలసూత్రం. ఏ వాయుపదార్థాన్నైనా ఎంతవరకూ చల్లార్చాలి? అనే విషయం ఆ వాయుపదార్థం యొక్క స్వభావాన్ననుసరించి ఉంటుంది. బొగ్గుపులుసు వాయువుని 31° డిగ్రీలవరకూ చల్లార్చి 73 రెట్లు అదిమితే వెంటనే ద్రవమవుతుంది. కాని నైట్రొజనీ, ఆక్సిజనుల మిశ్రమైన గాలిని —140 డిగ్రీలవరకూ చల్లార్చి 39 రెట్లు అదిమితేగాని ద్రవము కాదు. వాయుద్రవీకరణానికి అవసరమైన ఈ మూల సూత్రాల్ని ఆండ్రూస, అమగాట్ అనే భౌతిక రసాయన శాస్త్రవేత్తలు ప్రయోగమూలకంగా కనుగొని నిర్వచించారు. వాయుద్రవీకరణకవసరమైన మహాశైత్యం విశాలంగా సులభసాధ్యం కాదు. అందువల్లనే వాన్ని ప్రయోగరూపంలో తయారుచెయ్యడం 1883 వరకూ సాధ్యం కాలేదు. జౌల్, థామ్సన్‌లవే భౌతిక రసాయన శాస్త్రవేత్తల కృషివల్ల వాయుద్రవీకరణకు అవసరమైన మహాశైత్యం లభించే విధానం చిక్కింది. బాగా అదుముబడిన వాయువును సన్నని సూది బెజ్జంలాంటి రంధ్రంలోనుంచి పైకి విశాలంగా ఉన్న చోటులోకి ప్రసరించేలాచేస్తే అది బాగా చల్లబడుతుందని జౌల్ థామ్సన్‌లు ప్రయోగమూలకంగానూ, సిద్ధాంతాలనుబట్టి కనుక్కున్నారు. నూరు రెట్లు అదుముబడిన గాలిని హిమశైత్యంలో చల్లార్చి సూచీరంధ్రంలోనుంచి ప్రసారించేస్తే—25° డిగ్రీలవరకూ చల్లబడుతుంది.—25° డిగ్రీలవరకూ చల్లారి, నూరు రెట్లుఅదుముబడిన గాలిని సూచీరంధ్రంలో నుంచి ప్రసరింపజేస్తే—53° డిగ్రీలవరకూ చల్లబడుతుంది. తిరిగీ ఆ శైత్యంలో అదుముబడిన గాలిని చల్లార్చి మరోసారి సూచీరంధ్రంలోనుంచి విస్తరింప

చేసినప్పుడు—81.5° డిగ్రీలవరకు చల్లబడుతుంది. ఈ విధానంలో చల్లదనం క్రమాభివృద్ధిని పొందుతూ ఉంటుంది. అందుచేత అవసరమైన చల్లదనం లభించగానే వాయువు ద్రవమవుతుంది. ఈ విధానంలో గాలిలో ఉన్న నీటి ఆవిరినీ, కార్బన్ డయాక్సైడ్ వాయువునీ ముందుగానే తొలగిస్తారు. అందుచేత మిగిలిన వాయువులో ఉన్న నైట్రోజనీ, ఆక్సిజనీ కలిసి ద్రవమవుతాయి. అపరూపపు వాయువులు ఇంకా వాయురూపంలో తేలియాడుతూ ఉంటాయి. వాటని తొలగించి ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపేటందుకూ, గాజు గొట్టాల్లో నింపి రంగురంగుల కాంతులీనే నియాన్ దీపాలను సృష్టించేటందుకూ ఉపయోగిస్తారు.

ద్రవరూపం పొందిన వాయువుల్లోనుంచి నైట్రోజనీ, ఆక్సిజనీ అంశిక స్వేదన క్రియవలన వేరు చేస్తారు. ఈ పదార్థాల్ని ఎనుమిది కిలోమీటర్లు చేసేటందుకు నీలుగా ఇనప సిలెండరుల్లో సేకరిస్తారు. నేడాదు కొన్నాళ్లలో అవసరమైన కార్బన్ డయాక్సైడు వాయువుకూడా అలాంటి సిలెండరుల్లోనే సరఫరా అవుతోంది.

గాలిలో అతిస్వల్పంగా ఇతర మలిన పదార్థాలుంటాయని తెలుసుకున్నాము. అలాంటి వాటిలో హైడ్రోజన్ సల్ఫైడు వాయువూ, సూక్ష్మజీవులూ ముఖ్యమైనవి: హైడ్రోజన్ సల్ఫైడు ప్రమాణంలో స్వల్పమాత్రమే అయినా చికాకు కలిగిస్తుంటుంది. ఆ చికాకుకి మూలకారణం రసాయనిక మార్పులే అనీ, వాటికి విరుగుడువంటి ప్రతిక్రియలు కూడా రసాయనిక విజ్ఞానంవల్లనే సాధ్యమవుతాయనీ తెలుసుకోవడం ముఖ్యం. చెపిన దానిమీద గౌరవంచేత మనం వారి చిత్రాల్ని రంగురంగుల్లో చిత్రకళాకుశలులచేత వేయించి గోడకి వ్రేలాడవేస్తాము. రంగులు అందులోనూ ముఖ్యంగా తెలుపురంగుగా వాడబడే పదార్థం సీసపు లవణమే. సీసపు లవణాలు హైడ్రోజన్ సల్ఫైడుతో యోగిస్తాయి. అప్పుడు నల్లటి లెడ్ సల్ఫైడు తయారవుతుంది. ఈ రసాయనిక క్రియవల్లే గాలిలోనున్న హైడ్రోజన్ సల్ఫైడు గోడమీద మనం ముచ్చటగా వేలాడదీసిన పటంలోని తెల్లటి తలపాగాలోనూ కండువాలోనూ ఉన్న తెల్లటి రంగును నల్లనల్లగా మారుస్తుంది: ఈ నలుపురంగు అంతటా ఏర్పడినా బాగానే ఉంటుంది. కాని మరకలు మరకలుగా మాత్రమే ఏర్పడటంవల్ల అందవికారంగా తయారై జుగుప్సావహమవుతుంది. అలాంటప్పుడు దూదిని హైడ్రోజన్ పెరాక్సైడు ద్రావకంలో ముంచి ఆ మరకలమీద ఆరారగా అద్ది ఎండనిస్తారు. హైడ్రోజని పెరాక్సైడు అత్యంత అస్థిరమైన పదార్థము. అది సులభంగా వియోగమై ఆక్సిజనిని సరఫరా చేస్తుంది. అది సద్యోజనితమైంది కనుక అవక్షేపంచేత లెడ్ సల్ఫైడుతో యోగించి దాన్ని తెల్లటి లెడ్ సల్ఫేటుగా మార్చేస్తుంది. అందుచేత నల్లటి మరకలన్నీ తిరిగి తెల్లబడతాయి.

గాలిలో ఉండే దుమ్మూ, సూక్ష్మజీవులూ, రోగకారకమైన వవనం చేత. శ్వాసల కపకారులని పరిగణించవలసివుంటుంది. వాటివల్ల కలిగే అపకృతిని శాస్త్రీయపద్ధతులవల్లనే అరికట్టడానికి వీలవుతోంది. పారిశ్రామిక నగరాల్లో దుమ్ము మరీఎక్కువై పోకుండా ప్రత్యేకంగా రూపొందించిన యంత్రాలను, కాట్రెల్ శాస్త్రవేత్తలు సూచించిన విధంగా తీసుకున్న అవక్షేపకరణాల్ని (*Precipitetors*) అమరుస్తారు. అందువల్ల సన్నటి దుమ్ము కణాలు

కొల్లాయిడు స్థితిలోనే ఉండి గాలిలో తేలి ఆడి పోకుండా అవక్షేపమవుతాయి. ఈ అవక్షేపకరణుల నిర్మాణంలో భౌతికరసాయన శాస్త్ర పరిశోధనలవలన తెలియవచ్చిన కొల్లాయిడు పదార్థాల గుణాలే వినియోగింపబడ్డాయి. కొల్లాయిడు స్థితిలోనున్న కణాలు విద్యుత్‌ను ధరించి ఉంటాయనీ విద్యుత్ప్రసారం చేసినప్పుడు అవి ఏదో ఒక ధ్రువం దగ్గరకు ఆకర్షింపబడి అవక్షేపమవుతాయనీ తేలింది. అవే అవక్షేపకరణుల నిర్మాణంలో వినియోగమయ్యాయి. పారిశ్రామిక నగరాల నివాసం అలవాటు లేని మనకి దుమ్మునీ, పొగనీ వేరుచేసేటందుకు యంత్రాలవసరమా అనిపిస్తుంది. ఇంగ్లండులో ఇనుప పరిశ్రమకు ప్రసిద్ధిచెందిన షెఫీల్డు నగర ప్రాంతంలో రాక్షసి బొగ్గు వాడకంవల్ల గాలిలో దుమ్ము ఎక్కువగా ఉంటుంది. ఆ దుమ్ము మూలంగా బట్టలు త్వరగా మాసిపోతాయి. వాటిని ఉతకడానికి అయ్యే అదనపు ఖర్చూ, నష్టమైన రాక్షసి బొగ్గు విలువా సంవత్సరానికి 5 కోట్ల పౌనులుంటుందని అంచనా వెయ్యబడింది. ఈ విషయం లాడ్జ్, కాట్రెల్ విధానానికున్న ప్రాముఖ్యాన్నీ దాని అవసరాన్నీ తెలియజేసేటందుకు చాలు.


గాలిలోఉన్న సూక్ష్మకణ జీవులు రోగకారణమయ్యే అవకాశం ఎక్కువ. జలుబూ, రొంపా, దగ్గూ, న్యుమోనియా, ఇన్ఫ్లుయెంజా, పొంగు మొదలైనవాటి వ్యాప్తికి గాలిలో తేలియాడుతూండే సూక్ష్మజీవులే కారణము. అందుచేత ముఖ్యంగా ఈరోగాలు చెలరేగినప్పుడు గాలిని స్వచ్ఛపరచటం అవసరం. అందుకోసమే సూక్ష్మక్రిమిసంహారకులైన పదార్థాల్ని గాలిలో వ్యాపింపచేసేందుకు సాంబ్రాణినీ, గుగ్గిలాన్నీ హారతి కర్పూరాన్నీ వెలిగించటమూ, దీపావళి మతాబాల జోరుతో సల్ఫర్ డయాక్సైడుని అంతటా వ్యాపింపచేయటమూ వాడుకలోఉన్న విధానాలు.

గాలిలో నైట్రోజని, ఆక్సిజనికంటె నాలుగు రెట్లుంది. నైట్రోజని ఆక్సీకరణాన్ని గాని మండటాన్ని గాని ప్రోత్సహించదు. అందుచేత ఆక్సిజని యొక్క చురుకుతనానికి ఇది కళ్ళెంలా పనిచేస్తుంది.

ఏ కారణంవల్లనైనా గాలిలోఉన్న ఆక్సిజని హెచ్చిందంటే ఆక్సీకరణక్రియ లతి చురుకుగా నడుస్తాయి. జీర్ణక్రియలుకూడా ఆ తరహాకి చెందినవే. అందుచేత తిన్న ఆహారం కూడా మిగుకుగా జీర్ణమై పోతుంది. జీవరసాయన క్రియల్లో ఆక్సీకరణ క్రియల వేగం హెచ్చుగానే మానవుల జీవితం మూణ్ణాళ్ళ పట్టపగలై పోతుంది. గాలిలో ఉండే నైట్రోజనీ, ఆక్సిజనులు ఎన్ని రసాయనిక క్రియల్లో ఏ విధానంప్రకారం పాల్గొన్నా తిరిగి గాలిలోకే చేరుకుంటూ ఉండటంవల్ల వాటి నిష్పత్తిలో మార్పు గాని జీవుల జీవితంలో విపరీతాలు గాని జరగటం లేదు.

గాలిలో ఉన్న బొగ్గుపులుసువాయువు ప్రమాణం ఎక్కువైనప్పుడు అలాంటి గాలిని పీల్చేవారికి తలనొప్పి రావటం నిశ్చయం. ఈ విషయమే జనసమ్మర్దమెక్కువగా వుండే సినిమాహాల్లలోనూ, సభామండపాల్లోనూ కొంతసేపైనతర్వాత ఆవలించేవారూ, తలనొప్పితో బాధపడేవారూ ఎక్కువవడానికి కారణం. ఆవలింతలు రావడానికి కారణం పీల్చే గాలిలో కార్బన్ డయాక్సైడు వాయువు ఎక్కువవటమేననీ, అందువల్ల పరిసరాల్లో జనసంచారం ఎక్కువైందనీ యుగంధరుడు గ్రహించి 'సహాసహా శబ్దం కుంజర నష్టమా' అని వండుతూన్న అన్నాన్ని చిమ్మసి తిరిగి పిచ్చి నటిస్తూ లవది వేషధారి అని తెలిపోకుండా జాగరూకతలో వహించాడని స్మరించేలా ప్రతాపరుద్రీయంలో వేదం వేంకటరాయశాస్త్రిగారు వర్ణించారు.

నేంద్రియ పదార్థాలు కుళ్ళి అసంపూర్ణంగా ఆక్సీకరణమైనప్పుడూ, అలాగే అవి గాలి బాగా ప్రసరించని స్థలంలో మండినప్పుడూ నీలిరంగు జ్వాలతో మండే కార్బన్ మోనాక్సైడు తయారవుతుంది. నూనెదీపాన్ని వెలిగించి ఆర్పేసినామనే అభిప్రాయంతో కొంచెం జ్వాలని వదిలేసినప్పుడది నీలంగా ఉంటుందని మీరు గమనించే ఉంటారు. అది కార్బన్ మోనాక్సైడుని చిమ్ముతూ ఉండటంచేతనే 'ఆరాతుమ్మ దీపం ఇంటికి చేటు'నీ 'దీప నిర్వాణ గంధం మూర్కొనతగద'నీ సామెతలేర్పడ్డాయి.







మాటల దాంపత్యం



శ్రీమతి నాయని కృష్ణకుమారి

శబ్దమూ, అర్థమూ, పరస్పరమూ చేతులు కలుపుకుని జంటగా ముందుకుసాగితే అదే భాష అవుతుంది.

అయితే భాషలో రూపొందిన ప్రతిమాటకూ నిశితమైన అర్థం అన్నివేళలా వ్యక్తం కావాలని లేదు. ఒక్కొక్కసారి వక్త ఉపయోగించేమాటకూ, ఉద్దేశించిన అర్థానికీ పొత్తు కుదరకపోవచ్చు. అంత మాత్రాన శబ్దార్థాల స్నేహం విడిపోదు. భేదాభిప్రాయాలు కలిగిన ఆలుమగలకుమల్లే యివి ఇంటి గుట్టును రట్టు చేసుకోకుండానే మాచుకుంటవి. అందుకే శబ్దానికి తగిన అర్థం కుదరలేదనో, అర్థానికి అవసరమైన శబ్దం ప్రయోజ్యం కాలేదనో శ్రోత గమనించలేడు. వక్త పట్టించుకోడు. ఇది యిట్లా సద్దుకు పోవడానికి కారణం శబ్దార్థాలకు మించిన సంజ్ఞా సహాయం భాషకు సమగ్రంగా ఉంటూ ఉంది గనుక.

మాటలే భాషను కూర్చేవి. వాటికున్న అర్థం భాషకు జీవంపోసి కలకలలాడిస్తుంది —— మనిషి విచారంగా ఉన్నప్పుడు ఆ భావం వ్యక్తంచేసే మాటలు కరుణార్ద్రాలుగానే ఉంటవి. దిగులుగా దీనంగా సాగే వాక్కు మనిషి మనస్సు మనముందు విప్పి పెడుతుంది. వాక్కులేని వ్యక్తికి జంతువుకూ భేదం లేదు. సంతోషాన్ని, కోపాన్ని, రౌద్రాన్ని, విచారాన్ని, శృంగారాన్ని, ఒకటేమిటి, మనుష్యుడి జీవిత నాటకంలో అంగాంగి రసాలుగా అమరిన సర్వరస సముదాయాన్నీ వ్యక్తంచేసే మాటలు మానవజాతికి దివ్య వరాలు! ఆనందోద్రిక్తతలో ఎగిరి గంతులు వేస్తూ, కొట్టే కోలాహలంచేసే పలుకులు, కోపంలో, రౌద్రంలో కల్లోలజలధి సరీత తరంగాలలా ఎగిరెగిరి పడే నిశితపదాలు, శృంగారతన్మయతలో ప్రఫుల్ల కేరింతలాడే చిలిపిమాటలు, ఇవన్నీ మానవజగత్తు తనంతట తాను నిర్మించుకుంటే ఏర్పడ్డవా? ఆ మాటల సొంపు ఒకరు అమర్చనున్నార వైభవయం మనుష్యులకే తెలియకముందు అమరినవి. మానవాంతర శక్తి బాహ్యప్రేరణకు తెలిసేలోపలనే చేసిన యీయేర్పాటువల్ల భాష భగవన్నిర్మిత మనుకోవలసి వచ్చింది.

అయితే మాటకూ అర్థానికీ ఈశక్తి ఎప్పుడూ ఉన్నదా అనేది ఒక ప్రశ్న. మాట, మాటగా, ఒంటరిగా ఉన్నంతవరకూ దానిలో సొగసుదనం రాదు. దానిలోని అర్థం తన శక్తిసామర్థ్యాలు చూపించే సమయం రాలేదని గుసగుసల్పడుతుంది. మాటకున్న సొగసూ, అర్థంలోని సుకుమారతా బయటికి రావాలంటే, దానికి ఎన్నో హంగులు అమరాలి. ఆ రెంటి మధ్యా కంటికి కనిపించని మార్పేదో జరిగి మన మనుకున్న ఫలితం బయటకు రాగలగాలి—అంటే మాటలు వాక్యరూపంలో కూడితే వివిధార్థదాలయిన పదాలు ఏకముఖాలయి రమణీయత్వ ప్రతిపాదకాలు కాగలవు.

కాబట్టి భాషలోని సొగసంతా వాక్యరచనలో ఉన్నది. వాక్యమనేది రసాత్మకమైన కావ్యమన్నారు ఆలంకారికులు——అప్పుడు భాష భాషంతా ఒక కావ్యం కాదా? అనేది ప్రశ్న. సరే—ఇది తెగని ప్రశ్న!

ఇంతకూ మాటల పొందికలోనే ఉంది భాషలోని తీయదనమంతా అని చెప్పడానికే ఈ ఉపోద్ఘాతం.

తెలుగుభాష తీయని భాష! ఆమాటకు వస్తే ఏభాషలోనైనా తీయదనం ఉన్నది. కాని ఆ తీయదనమనేది ప్రతిభాషలోనూ మామూలుగానే కనిపించేది కాదు. భాషలో, వివిధమార్గాలలో ప్రసరించే మెలుగులను తెచ్చి జిజ్ఞాసువులకళ్ళలో ఆ కాంతి కిరణాలు జొనిపేవరకూ ఏభాష గొప్పతనమూ ప్రకాశితం కాదు. అయితే అనంతమై, ప్రవాహి అయిన భాషను అవలోకనం చెయ్యాలనడం అసంభవం. ఇదేకాదు; ఏవిషయాన్నీ పూర్తిగా తెలుసుకోవడానికి మానవజీవితమే చాలదు. అన్ని కోణాలనుండీ సమగ్రంగా ఒక విషయ పరిశీలనమనేది ఒక్కరివల్ల కానిపని. అట్లాగే తెలుగు

భాషకు తీయదనం ఎందుకువచ్చిందో అని ప్రశ్నించుకుంటూ, ఇందుకూ అని పూర్తిగా చెప్పగలమనుకోవడం, నవ్వుపాటు. కాకపోతే బహువిధాల పయనించి చేరిన ఆ తీయదనాన్ని ఆస్వాదిస్తూ "బహుళ కావిశంగా రాలేదూ ఈతీపి!" అని కొన్ని మార్గాలను, మనుష్యులకు తట్టినవాటిని చర్చించుకోవచ్చు. ఈ చర్చలు పూర్తిగా దోషారెప్పుడూ కావు. కాకపోతే స్ఖాలిత్యాలు ఉండవచ్చును.

నేనొక దోవ చెప్పాలని కుతూహలపడుతున్నాను. ఇది దోవ అవునా కాదా; నిజంగా తెలుగులోని తీయదనంలో ఇన్నోవంతు ఈమార్గంగుండా వచ్చిందా లేదా అనే చర్చలు విజ్ఞులకు!

తెలుగుభాషలో ఒక విచిత్రపుధోరణిఉన్నది. నాకు తెలిసిన ఇంగ్లీషులో ఇది కన్పించదు. కొద్దిగా తెలిసిన హిందీలో అక్కడక్కడా ఉన్నది. మరి యితరభాషలలో ఉన్నదో లేదో!

ఇది జంటపదాల ఏర్పాటు. తెలుగునోట తరుచూ ఈ పదాలు వినవస్తూనే ఉంటవి. ఈ జంటలను చూస్తూఉంటే, వేదోక్తంగా వివాహితులయిన దంపతులా అనిపిస్తుంది. వాటి బాంధవ్యమంత స్థిరం. అసలీపదాల జన్మ ఏమిటి? ఏయే పరిస్థితులలో ఈ జమిలుమాటలు ఏర్పడవలసి వచ్చింది అనేది ప్రశ్న—

మాట్లాడేటప్పుడు మాతృభాషలో పొందికా, ఒదుగూ, ప్రతివాడికీ జన్మతః రానే వస్తవి. కాని ఒకమాట ఒకసందర్భంలో వాడినప్పుడు చెప్పదలచు కొన్న అర్థం ఆ మాటవల్ల స్పష్టం కాకపోవచ్చు. కనిసం కాలేదేమోనన్న అసంతృప్తి వక్తమస్తిష్కంలో నెలవేయవచ్చు. అప్పుడు, ఆమాట అట్లా రికామీగా నిలువదు. ఒక తోడు తెచ్చుకుంటుంది. ఆతోడు ఎటువంటిదో, రెంటికీ ఏర్పడిన సంబంధ బాంధవ్యాలెటువంటివో ఆ రెండింటి సాన్నిహిత్యం వల్లా వక్త ఆశించిన మెలుగులెంతవరకు ప్రకాశితాలయినవో — ఇవన్నీ మనం పరిశీలించవచ్చును. మన కీనాటి చర్చకూడా అదే!

ఈ సంబంధం చిత్రవిచిత్రంగా కనిపిస్తుంది. ఒక్కొక్కపదం మరొకపదంపక్కన ఉంటే ముచ్చటగా భర్త మనస్సు తెలిసి మెలిగే భార్యలా అనిపిస్తుంది. మరొకటి పసిపాపలా, అమాయికంగా లోకవ్యవహారమే తెలియనట్లు స్తబ్ధుగా ఉండి అంతులేని అందాన్ని కూరుస్తుంది. ఇంకొకటి ఉత్త వసపోసిన వాగుడుపిట్టలా అర్థంలేనిమాటలాడుతున్నట్లుంటుంది. మరొకటి అర్థమూ, పర్థమూ లేకపోయినా అది అక్కడ ఉంటేనే నిండూ, అందమూ.

కాబట్టి ఈ జంటమాటలలో ప్రయోజకత్వమంతా రెండవమాటది. ఆ మాటా, దానితీరూ, అది యిచ్చే అర్థమూ వీటిమీదే ఆ జంటయొక్క రామణీయకం ఆధారపడిఉంటుంది —. ఈ రెండవ పదాన్ని మనస్సులో పెట్టుకుని చూస్తే జంటమాటలన్నీ చేర్చి అయిదు రకాలుగా విభజించుకోవచ్చు. అవి;

1. మొదటి మాటకు కించిద్వ్యత్యాసం కలిగి అర్థం లేకపోయినా వచ్చిచేరే మాటలు.

2. మొదటి మాటతో అర్థసామీప్యం కలిగో, లేక అదే అర్థాన్ని పలువరించో, అందాన్నిచ్చే మాటలు.

3. మొదటిమాటకు పూర్తిగా వ్యతిరిక్తమైన అర్థాన్ని సూచిస్తూ సన్నివేశాన్ని నిశితంగా చిత్రించే మాటలు.

4. మొదటిపదం సూచించే వాతావరణానికీ, పరిస్థితికీ సరిపడి, వాటిని స్పష్టంగా సూచించే సమర్థమైన మాటలు.

5. కేవలం మొదటిపదానికి ఉదాహరణ పూర్వకంగా నిలిచే మాటలు—. ఇవీ!

మొదటి తరగతికి చెందిన కొన్నిటిని పరిశీలిద్దాం.

1. అప్పూ సప్పూ
2. అతుకూ సతుకూ
3. భూమీ పుట్రా
4. నగా నట్రా
5. పురుగూ పుట్రా
6. ఇరుకూ సరుకూ
7. నెడా మడా
8. చింకీ బొంకీ
9. అడుగూ బొడుగూ
10. అదరా బాదరా

ఈ పట్టికలో చాలావరకు చివరిమాటలు నిరర్థకాలనే చెప్పాలి. అయితే అంతమాత్రాన వీటికీ స్థానంలో ప్రాముఖ్యం లేదనడానికి వీలులేదు. చూడండి;

"అప్పుచేసి పిల్లపెళ్ళి చేస్తాను!" అన్న మాటకూ "అప్పోసప్పోచేసి పిల్లపెళ్ళి చేస్తా"నన్న మాటలకూ ఎంతో భేదమున్నది. అట్లానే మిగిలిన జంట మాటలన్నీ ఉపయుక్తాలయి అర్థవైశద్యాన్ని స్ఫురింపజేస్తున్నయ్. చివరివి దాదాపు అర్థం లేనివనేచెప్పాలి. అయినా మొదటిపదంతో సంపర్కంవలన, ఆమాటలో లేని అర్థం వినూత్నంగా పుట్టి చక్కని విశిష్టతను సంపాదించుకుంటున్నది.

నిఘంటువులు వెదికినా దొరకని యీ పదాలు వాడుకలోకి ఎట్లా వచ్చినవి? "అప్పూ సప్పూ" అన్న జంటపదంలో 'సప్పు' కొక విశిష్టత వచ్చిందే, అటువంటిది 'సప్పు' అనేది విడిగా వాడితే ఎవరికీ ఎందుకు అర్థం కాదు? — అంటే దీనికి జవాబు మృగ్యం.

అర్థంలేనిమాటలు కాబట్టి ఇవి తాత్కాలికంగా వక్త ఉద్రేకంవలన ఏర్పడిన మాటలు. ఈ యేర్పాటులో ఒకరీతి యేమన్నా ఉన్నదేమోననిచూస్తే అదీ కనిపించదు. అటువంటిదే ఉంటే "అప్పు సప్పూ" లోని 'స' వలెనె "అడుగూ బొడుగు"లో 'బొ' కు బదులు 'స' యే వచ్చిఉండవలసింది. ఈ పదం ఒక్కొక్కచోట పగుపాదీ మరొకచోట సరకాదీ కూడా అవుతూ ఉంటుంది—ఇంకొకటి 'అతుకూ సతుకూ' అన్నదానికి "అతుకూ బొతుకూ" అనే రూపాంతరంకూడాఉంది. ఈ అనియమితరూపాలూ, వీటి యేర్పాటులూచూస్తే అతివిచిత్రంగా ఉంటయ్.

ఈ జంటలో రెండూ తెలుగుపదాలుగా ఉండాలని లేదు. ఒకటి అన్యజాతీయం కావచ్చు. లేదా రెండూ కావచ్చును — ఈ సందర్భంలో వచ్చే పదాలన్నీ సాధారణంగా హిందీపదాలుగానే కనిపిస్తున్నయ్. సంస్కృతపదాలు బహుకొద్ది—ఇట్లా వచ్చినపదాలు పరభాషాపదాలుగా అనిపించనే లేదు. అవి తెలుగులో కలిసి లీనమైపోయినవి. అటువంటివి.

1. అజా పజా
2. ఢక్కా ముక్కా
3. గల్లాముల్లీ
4. కచ్చా పచ్చా!—వంటివి.

మొదటిపట్టికలో ఒకరకపు మాటలు కొన్ని కనిపిస్తున్నయ్. అవి,

భూమీ పుట్రా
నగా నట్రా
పురుగూ పుట్రా వంటివి.

ఇక్కడకూడా ఈ 'ట్రా' తో అంతమయ్యే పదానికి అర్థంలేదు. కాని యీ పదాలన్నీ ఒక సూత్రానికి కట్టుబడినట్లు తోస్తుంది. మొదటిపదంలోని మొదటిఅక్షరమే రెండవపదం మొదట ఆవర్తితమవుతుంది. తరువాతి అక్షరమే ఈ 'ట్రా' ఈ 'ట్రా' అనేది ఎట్లా ఏర్పడిందో వాడుకలో కింతగా ఎందుకు వచ్చిందో ఆలోచించదగ్గవిషయం. విశాఖ మాండలిక భాష పరిశీలిస్తే 'గట్రా' అనే పదం ఎక్కువగా ఒక ఊతపదంలా వినిపిస్తున్నది.

ఉదా:—"మీ ఆరోగ్యం గట్రా బాగున్నదా అండీ!"

"ఇల్లూ గట్రా సదురుకోబోతే యీ పొద్దయిపోనాది!" — ఇవే వాడుకలు. వీటినిబట్టి చూస్తే చిన్నయసూరిచెప్పిన "నిందార్థకంలోని గిగీ"లతో ఈ 'ట్రా' స్నేహం కలుపుకున్నట్లున్నది.

హిందీభాషలో పదాలు తెలుగున చేరిన వనుకున్నాం. ఇవి పరిశీలిస్తే;—

'ఇరుకు సరుకు' అనే జంట చూద్దాం — ఇక్కడ 'సరుకు' అనేది తతిమా అన్నిపదాలలో మల్లే పూర్తిగా వ్యర్థం కాదేమోననిపిస్తుంది. "ఇల్లు ఇరుకూ సరుకూ లేకుండా కుశలంగా ఉన్నదా!" అందామనుకుందాం. ఇక్కడ 'ఇరుకు' అనేదాని అర్థం 'విశాలంకాని' అని—ఈ 'ఇరుకు'కు వికృతరూపాలు, ఇఱుకటము; ఇఱుకాటము; "ఇల్లు ఇరుకటం ఆలిమరకటం" అనేచోట ఈమాట వినిపిస్తున్నది. అయితే యీ యిరుకుకు, "విశాలంకాని", అనే అర్థం కాక మరొక అర్థంకూడా ఉన్నది. "చెయ్యి ఇరుకు పట్టింది!" అన్నచోట దీని అర్థం 'బెణికింది' అని. నిజానికి దీన్ని విపులంగా, నిశితంగా తరచిచూస్తే, పై సంకుచితత్వంలోనిభావమే యిక్కడా ఉన్నదని తెలుస్తుంది. దీనికి మూలధాతువు 'ఇఱ' — "అణగు లేదా, నలుగు" అనే అర్థంలో ఏర్పడిన ధాతువిది—. ఇదెట్లా ఉంచి దీనిపక్కన ఉన్న సరుకు చరిత్ర చూద్దాం. ఇది 'సప్పు'కు మల్లే వ్యర్థమేనా?— వ్యర్థపదమైతే చింతాలేదు. కాని నాకిక్కడ ఒక సందేహం!

హిందీలో 'సరక్ నా' అని ఒక పదం ఉంది. అంటే 'తొలగు లేక జరుగు' అని. 'జర సర్కోజీ' అనే వాడుక తరుచు బస్సులలో, రైళ్ళలో చెవుల పడుతూనే ఉంటుంది—పైపైనచూస్తే ఈ సరుకుకూ

ఆ ఇరుకుకూ సంబంధం చప్పున స్ఫురించదు. కాని, హిందీ వ్యావహారికభాష పరిశీలిస్తే హాత్ సలక్ గయా అనే ప్రయోగం వినిపిస్తుంది. ల, ర ల, అభేదాన్ని బట్టి అర్థసామ్యాన్ని బట్టి ఇది యీ సరక్ అనే క్రియే నేమో అనుకోవడానికి విప్రతిపత్తి లేదు — పై హిందీ వాక్యానికి అర్థం 'చెయ్యి బెణికింది' అని. అంటే తొలగు, జరుగు అనే అర్థాన్నిచ్చే సరక్ నా "చెయ్యి ఎముక తొలగు, కీళ్ళు పట్టు జరుగు" వంటి అర్థవిశేషాన్ని పొందివుండవచ్చు—. దీన్ని బట్టి మాస్తే మానవశరీర సంబంధంగా రూపొందిన ఈ యిరుకు పరుకులు రెండూ కలిసి చివరకు ఇంత యిరుకూ, తోడిగి వస్త్రపు [illegible] నాటిని బోధించేదిగా వాడుకలో స్థిరపడినవి. 'పరుకు'ను [illegible] — ఇదే నిజమైతే పరుకు విజాతీయపదమవుతుంది —. రెండు పదాలూ అటు వంటివే అయిన 'అజా పజా'ను చూస్తే అజ అనే దాని తెలుగులో మూలమైన అర్థం '[illegible]' అనీ '[illegible]' అనీ –

1. ఆ 'అజాపజా' నీ కెందుకోయ్?

2. వాడెక్కడా 'అజా' లేడు — ఇలాంటివి ప్రయోగాలు.

'అజ' అంటే హిందీలో ఉన్న అర్థం 'ప్రకృతి' అని. అంటే 'రూపు' అని. మనం విపులీకరించుకోవచ్చు. ఇక పజ అనే పదం కనిపించదు కాని, 'వజ' అంటే 'ప్రకృతి, పద్ధతి' అనే అర్థాలలో ఒక పదం కనిపిస్తుంది. 'వ, ప'లు రెండూ ఒకదానికొకటి మారేవి. ఈ 'వజా' అనే [illegible] విశేషంగా కూడా కనిపిస్తుంది. చూడండి. "ఆ 'వజా' జాము సేపై [illegible] గుస్తుంటే ఎవరూ పట్టించుకోరేం?" —ఇక్కడ సందర్భానికి అర్థం 'ఆ రీతిగా'; 'ఆ ప్రకారంగా' [illegible] చూస్తే, 'ఆ ప్రకృతిలో' అని!— కాబట్టి ఈ రెండుపదాలూ ఇంకో భాషలో [illegible] నా కలిసి జంటపదమై తెలుగులో చేరినవి. కాని యీ జంట మళ్ళీ హిందీలో కనిపించదు.

హిందీలో ఉన్నవి తెలుగులోకి అట్లాగే వచ్చి చేరినవి కొన్ని ఉన్నాయి. అవి;

1. ధక్కా ముక్కా.

2. టాలా టోలీ.

3. కచ్చా పచ్చా—వంటివి.

"నా జీవితంలో చాలా ధక్కా ముక్కాలు తిన్నాడుపాపం!"—అనే వాక్యం చూద్దాం. ఇక్కడ యీమాట కర్థం: 'కష్టాలు, లేక ఎదురు దెబ్బలు' అని—హిందీలో ధక్కా ముక్కా అనేది పదం. దీనికి ఉమ్మడిగా అర్థం, కొట్లాట, లేక పోట్లాట అని. ఈ అర్థాలకు సన్నిహితత్వం కలిగిన, 'దెబ్బ' అనే భావం తెలుగులోని వాడుకకు రూఢమైపోయింది. మొదటనున్న 'ధ' కఠినత్వం తొలుకాదే 'ధ' గా ఎందుకు మారిందో అనూహ్యం.

'టాలాటోలీ'కి హిందీలోని 'టాల్ టోల్' అని. అంటే 'ఇదుగో అదుగో' అని సోమరిగా కాలం గడపడం. తెలుగులోని వాడుక చూడండి.

"వాడు ఉత్త 'టాలాటోలీ' గా తిరుగుతున్నాడు!" దీన్ని బట్టి హిందీలోని అర్థచ్ఛాయయే తెలుగుకు కూడా వచ్చిందనుకోవచ్చు. కచ్చా పచ్చా అంటే నలిగీ నలగక అని ఒక అర్థం, 'అపరిపక్వమైన' అని మరొక అర్థం.

1. "పచ్చడి 'కచ్చా పచ్చా' గా నూరు!"—

2. "కచ్చా పచ్చాగా ప్రతిదీ తింటే ఏమవుతుంది?

పై వాక్యాలలో రెండూ హిందీపదాలు. ఉత్తరపదం విజాతీయపదమయిన జంటలను మనం చాలా చూడవచ్చు.

1. మట్టి మశాణం.
2. పెట్టె బేడా.
3. కొంపా గోడీ.
4. మెప్పూ మెహర్బానీ—వంటివి.
5. సిగ్గూ సెరం—

"నీకో ఇంత 'మట్టో మశాణమో' కొట్టుకుని బయలుదేరతాడు పాపం!" — ఇక్కడ యీ జంట వాడుక చూడండి! ఆ బయలుద్దేరేవాడు, 'ఆదరా బాదరా' ఇన్ని మెతుకులు నోట్లో వేసుకుని వెళ్ళడాన్ని చిత్రించే జంటపదమిది. ఆ త్వరగా తినే ఆతురత వాడిని మట్టో, అన్నమో అనే విచక్షణతో చూడనీయదని దీనికి వివరణ. ఇటువంటి సందర్భంలో వాడిన 'మట్టి'తో కూడ 'మశాణం' —బహుశ ఇది శ్మశానపదానికి వికృతి కావచ్చు. హిందీలో దీని రూపం 'మశాన' మట్టికి సంబంధించింది శ్మశానమే. పాంచభౌతిక శరీరం మట్టిగా మారేది అక్కడే. ఈవిధంగా శ్మశానానికి మట్టితో సంబంధం ఉన్నది. మట్టినిబట్టి వ్యక్తి తినే అన్నంతో కూడా ఆ బంధం కుదురుకున్నది.

ఇక రెండవది ‘పెట్టె బేడా’!—.

“పెట్టె బేడా సర్ది సిద్ధంగా ఉంచు! నాలుగు గంటలకే బండి!” అని భర్త భార్యనే హెచ్చరించాడనుకుందాం. ఆ యిల్లాలు పెట్టెలు సర్దుతుంది, నిజమే! కాని సర్దడానికి బేడలనేవేమిటి? ఇవి సర్దడమేమిటి? అనే సంశయం కలగవచ్చు. దీన్ని గనుక కొన్ని వేళల్లో అర్థస్ఫోరకత లేని వ్యర్థపద మనవలెనా అనేదొక ప్రశ్న! వ్యర్థపదమే అయ్యేటట్లయితే దానికి మొదటిపదాన్ని పోలే అక్షరసామ్యమన్నా ఉండవలసింది. ఇక్కడది అదీ లేదు. మరి ఇది యెక్కడున్నందువలన సార్థక్యమేమిటి?

‘బేడ’ అనేదానికి తెలుగులో, ‘పరకరూపాయి, కాయధాన్యము పప్పు’ అని అర్థాలు. ఈ రెండు అర్థాలూ మొదటిపదంతో సరిపోవు—. దీన్నెట్లా పరిష్కరించడం?

నాదొక చిన్న ఊహ! హిందీలో బేడ్ అంటే ఆవరణమనీ, దడి అనీ అర్థం. బహుశ పెట్టె పక్కనున్న ‘బేడ’ మన తెలుగు ‘బేడ’ కాక హిందీ బేడ అయి ఉన్నట్లయితే అన్వయం చక్కగా కుదురుతుంది. ఇల్లు బయలుదేరే యిల్లాలు పెట్టె సర్దినట్లే ఇల్లుకూడా సర్దుతుంది. ఇంటి సామానంతా బందోబస్తులో ఉంచేదాకా కాని ఆమె బయటికు కదలలేదు — ఇటువంటిదే ‘కొంపా గోడీ’ అనే జంటపదంలో ఉన్న ‘గోడి’. ‘గోడి’ అంటే తెలుగు అర్థం ‘అడుగుపడు’ అని. ఇది కూడా ఇక్కడ సరిపోదు. ఇక హిందీలో గోండా అంటే పశువులకొట్టం, లేక ముంగిలి అనే అర్థమిచ్చే పదం కనిపిస్తుంది. కొంపకు బంధుత్వం కల్పించుకునే అర్హత పదాలకే ఉన్నది.

ఇక మెహర్బానీ:- ఇది అచ్చంగా హిందీ పదం. దీని అర్థం ‘దయా అనీ, కరుణ’ అనీ; అనుగ్రహమనీ. మెప్పులో ఉండే అనుగ్రహప్రసారం ఈ మెహర్బానీలో కూడా ఉంది.

సిగ్గూ సెరం.

“సిగ్గూ సెరమూ లేకుండా ఏమిటీ ప్రవర్తన” అనే చీవాట్లు వింటుంటాం మనం. నిజానికి ఈ ‘సెరం’ అనేది ‘స’ కారంగా కాక ‘శ’ కారంగా — మొదటిపదం ‘సిగ్గు’కే అర్థం ఉన్నదో ఈ ‘సెరానికి’ అదే అర్థం. ఇది తెలుగుపదంగా గ్రహించినా పరిశీలించి చూస్తే కాదని తెలుస్తుంది. హిందీలో ‘శరమ్’ అనే పద మొకటుంది. “శరమ్ ఆగయీ” అంటే “సిగ్గా?” అనీ, “శరమ్ నహీఆతీ?” అంటే సిగ్గులేదా అనీ తరచూ హిందీసినిమాలలో వింటూనే ఉంటాం. బహుశ ఆ శరమ్ ‘శరము’గా వచ్చి తెలుగు ముద్ర వేసుకుని సిగ్గుతో కలిసి ఉండవచ్చు. అదీ నిజమయితే రెండుపదాలూ సమానార్థకాలు.

ఇక రెండవవిభాగాన్ని తీసుకుందాం. ఇందులో చేరేపదాలు, రెంటికీ ఒకే అర్థం ఉన్న పదాలు. ఒకే అర్థాన్ని రెండుసార్లు అనడంలో వక్త గణించేదేమిటి? అనిపించవచ్చు. ఇది కేవలం ఊతకోసం. అటువంటివి కొన్ని:—

1. గడ్డీ గాదం.
2. నోరూ వాయీ.
3. అకూ అలమూ.
4. మూటా ముల్లే.
5. నీరూ నాడీ.
6. సరుకూ బెరుకూ.
7. నాటీ వెన్నా.
8. బుగ్గ బూడా.
9. అడ్డా తిడ్డా.
10. తాలూ తప్పరా.

1. ‘గాదము’ అనేదానికి ‘పైరులోని కసవు’ అని శబ్దరత్నాకరం సూచిస్తున్నది. కలుపుమొక్కలకు కూడా ఈపదాన్ని ఉపయోగించవచ్చు. గడ్డికూడా యిటువంటిదే! ఇక్కడ సరిపోతుంది.

“కూరపాదుల్లో ‘గడ్డీ గాదం’ లాగివెయ్యాలి!” అని ఇటువంటివే మిగిలినవన్నీ కూడా. ఇందు ముఖ్యముగా పూర్వపదానికీ, ఉత్తరపదానికీ అర్థైక్యం కుదురుతూనే ఉంది —. ఇందు ముఖ్యముగా అని ఎందుకన్నానంటే, ఈ జంటపదాల్లో చేరిన మాటలకు నిఘంటువులలో ఉన్న అర్థాన్నిబట్టి ఏకార్థం చెప్తున్నాను. నిఘంటువులు కించిద్వ్యత్యస్తార్థాన్ని యిస్తున్నాయి కాబట్టి. చూద్దాం.

1. ‘అలము’ అనేదానికి శ. ర. కారుని అర్థం శాకవిశేషము అని.

2. ‘తాలూ తప్పర’లో ‘తాలు’కు జనులలోని నానుడి, ‘పొల్లుగింజ’ అని. ఉదా:—“ఉత్త ‘తాలు గింజ’లాంటివెందుకు కూపాలి?” ‘తప్పర’ అన్నా అదే అర్థం. కాని శబ్దరత్నాకరంలో ‘తప్ప’ అనే పద మొక్కటే యిచ్చి, దాని— “గింజపట్టని ధాన్యము” అనే అర్థాన్ని సూచించాడు. కాగా, ‘తాలు,

అంటే సన్న తీసివేయగా ఎంచిన పొలము అని వివరించాడు. ఈ విభేదాలయినా యీ రెంటిలోనే. ఇంతటితో రెండవ విభాగం సరి.

ఇక మూడవది. దీనికింద వచ్చేవన్నీ మొదటి మాటకు పూర్తిగా వ్యతిరిక్తమయిన అర్థాన్ని సూచిస్తూనే సన్నివేశాన్ని నిండుగా చిత్రించే మాటలు. అవి;

1. మంచీ సెబ్బరా.
2. వంటా పెంటా.
3. ఎగా దిగా.
4. పెద్దా చిన్నా.
5. మిన్నా మన్నా—వంటివి.

మంచికి సెబ్బర సరిగ్గా వ్యతిరేకార్థాన్నిచ్చే పదం. 'సెబ్బర' అంటే చెడు అని. దీనికి రూపాంతరం, సెబ్ర.

“మంచీ సెబ్బరా చూసుకోకుండా రంగంలోకి దిగినాడు!” అన్న వాక్యం తీసుకుందాం. సంస్కృతంలోని “నిచయుణాం వినాశాంతం స్థానం, లాభాలాభాలు, దోషాదోషాలు” వంటి సమాసాలని కిది సరిపోయే జంటపదం. వాటికి వ్యతిరేకార్థం చెయ్యడానికి 'న' (నఞ్) చేర్చుకోవలసి వచ్చింది. మనకు, అట్లా కాక ప్రత్యేక పదాలున్నవి.—

ఇటువంటిదే రెండవది కూడా. ఇక మూడవది. “ఎగా దిగా నన్నెందుకలా చూస్తావేం?” అనే వాక్యంలో, ఆ చూపులోని వ్యక్తిత్వం, చూసేవాడి ధోరణిలోని అహంకారం, ఆగ్రహం అన్నీ మిళితమై ఇద్దరి మనస్తత్వాలనూ స్పష్టంగా కళ్ళకు కట్టేటంత చతురత ఉన్నదనిపిస్తుంది. సంస్కృతంలోని “నఖశిఖపర్యంతం, ఆసేతు హిమాచలం” వంటి సమాస రచనతో, ఈ తెలుగు నుడికారం సమానాలు చేస్తుంది—ఇటువంటివే మిగిలినవి కూడా.

ఇక నాలుగవ విభాగం. దీనికిందకు చేరేవి; మొదటి పదం చిత్రించే వాతావరణాన్నీ, పరిస్థితినీ, అవగాహన చేసుకుని దానికి మెరుగులు పెట్టి మరింత నిశితంగా చూపే ఉపపదాలు.

ఇటువంటివి;—

1. చీకూ చింతా.
2. ఊపూ ఊదరా.
3. మట్టూ మర్యాదా.
4. పోలూ పొందికా.
5. మాటా మంతీ.
6. రవ్వా రట్టూ.
7. నగలూ నాణెం.
8. సిగ్గూ ఎగ్గూ.
9. చచ్చీ చెడీ.
10. పేచీ పేతరా.
11. ముద్దూ ముచ్చటా.—

ఇట్లా చెప్పాలంటే వీటి కంతమే ఉండదు—ఈ వ్యాసోద్దేశ్యం, విభిన్నతలు దిఙ్మాత్రంగా చూపించాలనే కాబట్టి యివి చర్చించి ఊరుకుందాం—.

1. చీకూ చింతా:—చీకు అనగా జీర్ణమైన అని అర్థం, దీనికే అంధత్వమని కూడా వాడుక. దీని రూపాంతరం చివుకు. వీటినుండి వచ్చినవే చీకాకు చింత అనే రెండు పదాలు. చింత అనేది మనకు సంస్కృతం నుండికూడా రాకపోలేదు. కాని ఆ చింతకు విచారమనే అర్థం. ఈ చింతకు నలకువ, శ్రమము అనే అర్థాలు. బహుశ ఈ జంటమాటలోని చింత తెలుగువారి చింతే కావచ్చు.

ఆయనకేం మహరాజా 'చీకూ చింతా' లేకుండా కాలం గడుపుతున్నాడు—. వంటిది ఉదాహరింపు.

2. “ఆయన గతి మరీ 'ఊపూ ఊదరా' అయిపోయింది” అనగా ఉక్కిరి బిక్కిరి అయినదని.

ఇక్కడ; 'ఊపు' అనేది 'ఊగు'కు పర్యాయపదంగా రాయలసీమవారు వాడుతుంటారు. ఊదేటప్పుడు నోరు ఉవర్ణోచ్చారణ కనుగుణంగా కూడి బట్టి ఈ క్రియకు ఈ అక్షరంతోనే మొదట, 'ఊదు' అనగా గాలిని నిశ్వసించు వైఖరి ఒకటీ, రెండవది 'వాచు' అనీ.

'పురు గూదింది.' అనే వాడుక మనకు తెలిసిందే. ఇంకొక విశిష్టత ఏమంటే ఈ ఊదులో పొగను సూచించే భావంకూడా అంతర్గతంగా ఉండడం. కారణం పొగకూడా వాయుమండలంలో వ్యాపిస్తున్నది కాబట్టి. చూడండి;

'ఊదర' అంటే పొగ. అదీ, కాయలు పండడానికీ ఎలుకలు చావడానికీ పెట్టే పొగ.

మనకొక సామెతలో,

“ఉండమనలేక 'ఊదరా,' పొమ్మనలేక 'పొగా' పెట్టారన్న”ది ఉంది—పొగలో కళ్ళు మండించే

శక్తి ఉంటుంది. ఊదరలో దానికితోడు తపింపజేసే శక్తికూడా ఉంటుంది. ఇదీ దీనిలోని భేదం—కొబట్టి యీ 'ఊదు' నుండి వచ్చిన ఊపు సూచించే పాగా ఊదరలోని తపనశక్తి మనుష్యుని ఉక్కిరి బిక్కిరి చేస్తాయనడంలో విప్రతిపత్తి లేదు. ఈ రెండు పదాల్నా ఒకదానిమీద మరొకటి బలంగా గుణ విశేషీకరణ చేస్తూ అర్థవంతాలుగా ఉన్నవి.

తర్వాత 'మట్టూ మర్యాదా'—. దీన్ని చూస్తే ఇక్కడ ఒకటి తెలుగుపదం; మరొకటి సంస్కృత పదం. మట్టు అనగా 'కుదురు' అని ఒకర్థమూ, మితి అని మరొకర్థమూ—ఈ రెండూ కాక త్రొక్కు అనే ఇంకొకర్థంలో ఈ పదం విశాఖమాండలికంలో ఎక్కువగా కనపడుతుంది.

ఉ|| దా:—"వాడు నాకాలు మట్టేశాడు".

ఈ 'మట్టు'కు దగ్గరిబంధువు 'మట్టము' నేదానికి, సమప్రదేశమనీ, శూన్యమనీ రెండర్థాలు — రెండవ అర్థానికి ఉదాహరణ, "వాడికి బుద్ధి మట్టం!"—ఎచ్చు తగ్గులు లేకుండా, సరిగ్గా అనే అర్థానికి 'మట్ట సరిగా' అనే నానుడి గుంటూరు ప్రాంతాలలో వినిపిస్తుంది—అయితే వీటన్నిటిలో మనకు కావలసింది 'కుదురు' అనే అర్థం. అనగా సమమైన, ఒడుదుడుకులు లేని, మూలమైన, అనేవి దానికి పర్యాయాలు—వీటికి మరొక అర్థం 'మితి.' చూడండి "మట్టు మీరు; మట్టు మిగులు" అనే రెండు క్రియలు వాడుకలో ఉన్నవి మనకు. అంటే అతిశయించు; మితిమీరు అనే అర్థాలలో!—దీన్ని అంతా విశదంగా చూస్తే 'మట్టు' అనే పదం, ఒక అంచులు మీరని విషయ సమగ్రతను సూచిస్తుంది. దానికి కించిత్తు హెచ్చు నాటిల్లినా అదంతా అతి అనకతప్పదు—ఇదీ యీ మట్టుకు అర్థం. మర్యాద అనగా హద్దు—సమగ్రంగా ఉండే విషయ స్వరూపానికిఉన్న హద్దును సూచించే పదమే ఈ మర్యాద. కొబట్టి ఒకదానికొకటి ఆలంబన మిచ్చుకుంటూ అందాలొలికిస్తున్న విక్కడ.

తర్వాత 'పోలూ పొందికా'—

"వా డన్న దానికీ చేసిందానికీ ఎక్కడా 'పోలూ పొందికా' లేకుండా పోయింది!"—అనేది ప్రయోగం—

ఇక్కడ పోలు అనేది, నామవాచకమే అనుకోవాలి. అర్థం 'పోలిక' అని. లేదా 'సరి పోలు' అనే అనుకుంటే అది క్రియ. 'ఆలూ పోలూ' లేదు. అన్నచోట 'జాడా జవాబూ' లేదనే అర్థం. ఒక వ్యక్తి మరొకరితో పోల్చుకోవడం; ఒక వస్తువును ఇంకొక దానితో పోల్చడం ఇక్కడ ప్రయోగాలు—ఇక 'పొందు' అనగా 'ప్రాపించు; సంధించు' అని అర్థాలు.

పొందిక—పేరిక—ఈ ధాతువునుండి వచ్చిన మరొక నామవాచకం పొంతన. దీన్ని అన్నిచోట్లా క్వాచిత్కంగా [illegible] కార్యసంపర్కంలో వధూవరుల జాతకాలు [illegible] విశేషంగా వాడుతారు. ఉదాహరణకు.

"పిల్లకీ పిల్లవాడికీ 'పొంతనాలు' కుదిరి వచ్చేనా?" అనీ, "వీరికి నాళ్ళు 'పొంతన' కుదరనే కుదరదు" అనీ! —ఈ పొంతనము; పొందు తనము అని ఏర్పడ్డదనుకుంటాను?—.

ఇంతకూ ఇక్కడ 'పోలిక' అనే విషయమూ, పోలిన తీరు [illegible] ఒక విషయమూ చెప్పాల్సివచ్చినప్పుడు ఈ రెండు పదాలూ కూడి జంట ఏర్పడుతుంది! అయితే ఇక్కడ ఒక వైపరీత్యం ఉంది. ఈ జంటమాట ఎప్పుడూ, 'పోలూపొందూ' కుదిరిన సమయాలలో ప్రయోగింప బడటంలేదు. కేవలం కుదరని సమయాలలోనే, ఆ కుదరని తనాన్ని ఎత్తి చూపించడానికే ఉపయోగింపబడుతున్నది.

తరువాతిది "మాటా మంచీ!"—"ఒక 'మాటా మంతి ఏమీ లేదూ? ఎప్పుడూ 'ఏదో పనా పనేనా?'" అన్నామనుకుందాం. ఇక్కడ ఈ జంటపదానికి ఉమ్మడిగా, కలిసి మెలిసి వ్యవహరించే స్వభావమని అనుకోవచ్చు. ఒక వ్యక్తికి మరొకవ్యక్తియందుండే ఆప్యాయత మాటవల్లనే తెలుస్తుంది. సంభాషణలో తొలుకాడే ప్రీతీ, మార్దవమూ, ఆదరణా, ఇవి ఎదుటి వ్యక్తిని మన [illegible] సన్నిహితాయానికే దారి తీస్తవి. అందుకనే 'మాటా,' దానికనుక మంతీ ఒక వ్యక్తికి ఇతరులతో ఉండే సంబంధాన్ని సూచించబోయేముందు చెప్పడం—ఇంతా చెప్పాను గాని, ఈ 'మంతి' పదం నాకింతుపట్టలేదు— 'మంతనము' అనే తెలుగు మాటకు 'ఆలోచన' అనే అర్థం ఉంది. బహుశ ఈ మంతికి దానితో ఏమన్నా సంబంధ మున్నదేమోనని నా అనుమానం—ఇదీ కాదని కొట్టిపారవేస్తే మంతిని 'మంచి' గా మార్చుకోనూ వచ్చు. అప్పుడీ పదం "మాటా మంచీ" అవుతుంది—మాటా, దానివల్ల వినిపించే మంచి తనమూ చక్కని జంట కావడానికి వీలుంది.

'రవ్వా రట్టూ' అనేది మరొకటి! "రవ్వా రట్టూ లేకుండా హాయిగా ఉంది సంసారం" అనే

వాకుక మార్గాం — అల్లరి.పాలు కాకుండా కుది మట్టంగా ఉండే సంసారం ఇటువంటి సాగస్తేకు లోనవుతుంది. 'రవ్వ' అనే పదానికి అర్థం పరికిలిస్తే;—శబ్దరత్నాకర కారుడు ఇచ్చినవి, అణువు; సూక్ష్మ శిథిరవ; వజ్రము; ఖండము. అని—ఇవికాక, 'రవరవ' అనే ధ్వన్యనుకరణశబ్దం ఒకటున్నది. ఇదైనా, శ. ర. కారుని అభిప్రాయంగా ననుసరించి కేవలం కాంతివిశిష్టరసు సూచించేది మాత్రమే. ఇందు కాయన ఇచ్చిన ఉదాహరణ.

"రవరవలు నెఱపు నీలంపు రవ [illegible]" అని —కాగా ఈ రవరవ అనే పదం. [illegible] మరొకవిధంగా వాడుకలో ఉంది.

"వాడి మనస్సులో 'రవరవలు' రేగిపన్."

"ఇప్పటి మన్యా 'రవరవలు' [illegible] [illegible]గా ప్రబలికంది!"—అనిడి [illegible], [illegible] మనం ఆపాదించుకోవాలి—[illegible] అర్థం [illegible] లోని 'రవ్వ' కు [illegible]. [illegible] కాదని అర్థాన్ని [illegible].

అయితే 'రవ్వ' కు [illegible] ఉన్న [illegible] కొన్ని అర్థాలు '[illegible]'; 'నిప్పురవ్వ' అని.

"రవ్వంటి నెయ్యి రాల్చు" [illegible] వాడిన ఈ రవ్వ [illegible], [illegible] 'అణువు' అనే అర్థంతో [illegible]—

"రవ్వలు [illegible]!" అని [illegible] [illegible] ప్రయోగించినచోట, రవ్వకు విస్ఫులింగము నే అర్థం. అగ్నిత్వాన్ని సూచించే [illegible] 'వజ్రం' లోని [illegible] [illegible] సంబంధం [illegible] స్ఫురిస్తుంది. ఇంతకూ 'రవ్వ' అర్థానికి సామాన్యార్థం [illegible] సూచించే [illegible] లేక [illegible] అనే చెప్పకోవచ్చును.

'రట్టు' అనే పదానికి బహిరంగము, బట్టబయలు అనేవి అర్థాలు. అనగా ఒక విషయం. [illegible] రాన్ని విడిచి నలుగురినోళ్ళలో నానడం — మొదట సంసారం రవ్వపాలై తర్వాత రట్టుకావడం మనేది సహజం. అందుకే ఈ [illegible] సామరస్యం చక్కగా కుదిరింది.

ఇటు వంటివే మిగతావికూడా. పోతే ఈ విభాగంలో [illegible] చిన్న విభాగంకూడా [illegible]గా ఉన్నది. ముదటిపదం [illegible] [illegible] మెఱుగుపెట్టి పరిస్థితిని మరింత నిశితంగా చూపిస్తున్నా. ఇక్కడ ఉత్తరపదం పూర్వపదంతో తెగిపోని అనుబంధాన్ని కూర్చుకున్నట్లుగా ఉంటుంది. "మొదటి పదం రాబట్టి నేనూ రావలసివచ్చింది!" అని [illegible] [illegible] ధాటిగా ఉంటుంది. [illegible] కలయికా!—[illegible] మాటలు,

1. [illegible]
2. [illegible]
3. [illegible]
4. [illegible]
5. [illegible]
6. [illegible]
7. [illegible]
8. [illegible]
9. [illegible]
10. [illegible]
11. [illegible]
12. [illegible]
13. [illegible].—ఇవి!—[illegible] [illegible]—

"[illegible] [illegible] ఎక్కడి [illegible]?"—.

[illegible] అర్థమేమిటి? [illegible] [illegible] చేసుకునే ఒక్క అర్థమే. [illegible] అయితే [illegible] [illegible] [illegible]మిటి? పిల్లలను కొనిపోయేవాళ్ళు. [illegible] [illegible] [illegible]? [illegible] ఈ ప్రయోగం [illegible]లోనే పుట్టి [illegible] కాకుండా ఉండవలసిన [illegible]—పుట్టక ఎవరివల్లనైనా, ఈ వాడుక రెండు వర్గాలలో సమానంగానే ఉన్నది.

[illegible] పిల్లలు బహు [illegible]వి. దానికి తోడు ముళ్ళపుట్టలు. బహుశ పల్లలలోని చిఱుతి [illegible], ప్రశాంతంగా భుజించి ఆనందించడానికి వీలులేకుండా, [illegible] ముందుకే [illegible] కుట్రోఉండవచ్చు. పిల్ల [illegible]! [illegible]. పై [illegible] [illegible] పెద్దల [illegible] [illegible]. అయినా [illegible] ఆనందం. అందుకే పిల్లలూ జెల్లలూ కలిసి పరిగెత్తగలిగాయి!

మరొకటి 'గుడ్డా గుసుసు'—"ఎవరింటికైనా వెళ్లామంటే 'గుడ్డా గుసుసూ' సక్రమంగా అమిరితేనా!" అంటామనుకోండి!—ఇక్కడ 'గుసుసు' అనే పదానికి అర్థం ఉండి, అది పూర్వపదంతో సునిశితమైన సంబంధాన్ని వ్యక్తంచేసుకుంటున్నా, దాన్ని ఎవరూ గుర్తించక వ్యర్థపదంలాగే వాడుకుంటున్నాం. ఇక్కడ ఇది కేవలం 'పాత్రకు' ఉపయోగపడుతున్నది.

'గుసుసు' అంటే అర్థం, "పరివేషము గుండ్రము." అని—.

"గాండీలో వాడు 'గుసుసుళ్ళు' పడ్డాడు!" అనే పదప్రయోగ మొకటుంది—ఇక్కడ దీనికి అర్థం, "దుమ్ములు చుట్టుకొను;" అంటే సుడులు తిరుగు; గిరగిరలాడు అని—. కాగా 'గుడిసె' అనే పదానికి జనులలోని నాటుక పూరిళ్లు, లేక మట్టిళ్లు. శబ్దరత్నాకరకారుడిచ్చిన అర్థం, "చంద్ర సూర్యులను చుట్టూ ఏర్పడు మండలాకృతి" అని. ఇంతేకా ఈ జంట పదానికి అర్థం; వస్త్రాదికమూ తత్సంబంధమైన గృహోపకరణాదులూ.

ఇక అయిదవ విభాగంలో ఉత్తరపదం కేవలం పూర్వపదానికి ఉదాహరణ ప్రాయికంగానో లేక, ఒక పోలికగానో నిలుస్తుంది. దానివలన మొదటి పదానికి అనుకోని సొగసు కూడుతుంది.—అటువంటి మాటలు మచ్చుకి కొన్ని!.

1. చిలుకా గోరింకా.
2. పాలూ నీరూ.
3. నీరూ నిప్పూ.
4. ముక్కూ మొహం—.

"సుబ్బమ్మ మీ ఆయనా 'చిలకా గోరింకల్లా' ఉన్నారమ్మా!"—అన్నచోట, చిలకా, గోరువంకా ఒక చక్కని జంట అనేది స్ఫురిస్తుంది. చిలుకకు గోరువంకా, దానికి చిలుకా, ఒకదానికొకటి కూడి, పొంది అందాన్ని చ్చేవిగా ఉంటాయని భావం—

రెండవది పాలూ నీరూ.—

వాళ్ళిద్దరూ 'పాలూ నీరూ' లా కలిసి మెలిసి పోయారు—ఇక్కడ పై రెంటిలోని కలయికే పరమార్థం. ఆ విధంగా ఆ రెంటికీ పొత్తు—.

ఇటువంటివే మిగతవి కూడా!—

ఇప్పటికి చెప్పదలచుకొన్న విభాగాలన్నీ చెప్పినట్లే—

నా వ్యాసరచన కూడా ముగింపుకు వచ్చింది. అయితే దీనివల్ల సాధింపబడిందేమిటి? భాష అనేది ఒక ప్రజ్వలిత మహాగ్నిగుండం. అందులో ఉండే విశిష్టతగానీ, హృదయాన్ని హత్తుకునే ప్రత్యేకతగానీ, అతి గంభీరమై ఎవరికీ అందకుండా ఆకాశానికి నాలుకలు చాస్తుంటుంది. దాన్ని పట్టి బంధించి ప్రతివారికీ విశదం చేయాలనుకోవడం సాహసం. కాకపోతే ఇటువంటి రచనలన్నీ ఆ మహాజ్వాలనుండి విడివడి సుడులు తిరిగే విస్ఫులింగాలు. నాటి ఉనికి ఒక క్షణమే అయినా కాంతిని చిమ్మాలనీ, విశిష్టంగా ఉండాలనీ ప్రయత్నాలు సుస్ఫురంగా చేస్తాయంటవి! అంత మాత్రాన అన్ని ప్రయత్నాలూ విజయవంతాలు కావాలనీ లేదు. అన్నీ మొగ్గలోనే వాడిపోవాలనీ లేదు—అంతే!!



టాజ్ మహల్



శ్రీ అప్పల వీరవెంకట జోగయ్యశాస్త్రి

పున్నమి వెన్నెలన్ గరఁగి పోయెడి చక్కని చంద్రకాంత సౌ
ధోన్నత గోపురాల విభవోద్ధతి భూరి సితాతపత్రమై
జిన్నియ వెట్టగా ప్రణయజీవుల మానస రాజ్యలక్ష్మికిన్
గన్నుల మల్లెపూవయి యఖండ యశస్క్రియ టాజి వెల్లెడిన్.

ముకుళించుకొన్న దే ముగ్ధ నేత్రాంజలి
    క్షణద నిద్రిత జల-జాతమట్లు,
కను మూసిపోయె నే కల్యాణి లావణ్య
    మెండి వాడిన పూల-దండరీతి,
శ్రుతి హీనమయ్యె నే సతి గాత్రమాధురి
    భగ్న విపంచికా స్వరము రీతి,
స్తంభించిపోయె నే సాధ్వి రాగ రసంబు
    రాయిగట్టిన పాద-రసము మాడ్కి,
దీర్ఘనిద్రను జెందె నే-దివ్యమూర్తి భూరియోగ సమాధి సు-ప్తుని విధాన,
మూఁడులోకాల యందాలు గూడకట్టి మలచికట్టిన యీ టాజి-మందిరాన.

ఏ జలజాత దీర్ఘతర వీక్షణ సుందర దివ్యమూర్తి క
వ్యాజ మహానురాగ కుసు-మాంజలులన్ ఘటియించు పాదుషా
రోజును రోజు, నట్టి యపు-రూప రసాంచిత రూపరాజి ముం
తాజుకుఁ బ్రేమచిహ్నమయి-తాజిమహాల్ కనువిందు చేసెడిన్.

*   *   *   *

జా[illegible] గుండెలో మునుపు సాగిన మోహన రాగమేళ వి
స్ఫారిత వల్లకీగతి యపశ్రుతి పాలయి పోవనాడ సా
వేరి ముఖారియై హృదయ వీథి విషాదపు రేఖ దిద్ది, యే
తీరున పాదుషా మనసుఁ ద్రిప్పెనొ శోకము టాజి సృష్టికై!

గాటపు ప్రేమలో మనసు గాయము నొందిన దానికింత యా
ర్భాట మదెందుకో, తెలియ రాదు నవాబుల చిత్తవృత్తి, ము
ప్పేటల కంఠసీమ పెనవేసిన రాగవియోగ దుఃఖముల్
మాటల బోక యద్భుత కళాస్థితి గాంచుట సాజమే కదా!

ముప్పదియేండ్లు వార్చివడ పోసిన నీదు కళాతపస్సు, యీ
యొప్పుల కుప్పగా ప్రభవ మొంది సమంచిత ప్రేమవార్థికిన్
దెప్పలు కట్టి, సుప్రణయ, దివ్యకథామయ కావ్య పత్రముల్
ద్రిప్పెను, షాజహాన్! కడు తరించితి వీవొక ధన్య జీవివై!

బేగము ఫాదుషా పెదవి వీడిన యంత్యపు కోర్కె నోటికిన్
బీగము వేయ మార్బలుక నేరక, గ్రుక్కము మ్రింగి షాజహాన్
త్యాగము చేసి ప్రేయసి ప దంబులు సాక్షిగ బ్రహ్మచర్య దీ
క్షాగతి గాంతు నింకనని స్మారక చిహ్నము గూర్తునం చొగిన్.

తీయని గుండెలో వలపు తీగలు సాగుచు విస్తరిల్లి దీ
ర్ఘాయువు బోసి కొన్నదని యాసిలు నాతని యాశ గంగపా
లాయె; విషాదఘోర విష దావృత దుర్దినమయ్యె మానసం
బాయతి శూన్యమయ్యెను ప్రియాంగన లోకము వీడినంతనే.

చేదయి పోయినట్టి తన జీవితమం దనురాగలేశ సం
పాదన దుర్లభంబని క్రమక్రమ మాత్మఁదలంచి యెట్టిదా
యాదులకైన కేల్మొగుచు నట్టి కళామయ దివ్య సృష్టికిన్
బాదుషహా పునాదియిడె నాడు ప్రియాంగన కాత్మ శాంతిగాన్.

* * * * *

రప్పించెన్ వడి పారశీక గురు శిల్పాచార్యులన్, వేగ దాఁ
దెప్పించెన్ శశి కాంతపుం శిలలు ముం దే పంపె వజ్రాలకై
గప్పించెన్ యమునా తటంబు సికతాగారంబుగా, కోటులే
గుప్పించెన్ త్రిదశాబ్దముల్ నవకళా కోశ ప్రలోభాత్ముఁడై

జల యంత్రంబులు మోరలెత్తి సలిలోచ్ఛ్వాసంబు గావించె, క్రే
వల వర్ధిల్లు గులాబి పెన్నగవు దోపం గన్నుతాటించె, వృ
క్షలతా గుల్మము లండజంబులకు సత్కారంబు గావించె, లో
పలి వైక్రాంత పురాపథంబది సమాప్తం బయ్యె నానాటికిన్

ఖేదము తోల్కరింపగను గ్రేవల మూఁగు విషాద మేఘ పుం
జాదులలో తళుక్కని నవక్షణి కాద్యుతి దోఁచెనంత నా
పాదుషహాకు గట్టెదురు పాటున నిల్చిన ప్రేమ చిహ్న తా
హ్లాద సుధామయైక సువి లాసము కంటికి దోఁచినంత నే!

*   *   *   *   *

ఈనును రాతిలో మొలక లెత్తు మనోహర దివ్యశిల్ప సం
తాన లతాంత సంచయ ని తాంత యశఃపరి సౌరభమ్ము ది
జ్ఞ్మానితమై రహించు శత మాన వసంతము లుద్వహించి, యో
హోనిరవద్య మిట్టి రచ నోద్యతి యేరి యుపజ్ఞయో కదా!

లలిత కళా లతాంగి సువిలాస లసన్నవ హేమ కింకిణీ
కలిత పదద్వ యీ చలన కల్పిత సుందర నాట్యవైఖరీ
విలసనముల్ రచించు కను విందుగ, నిందు మరంద మాధురీ
కలరవముల్ చెలంగఁ దిరుగాడు శకుంతము లుర్విజాలపై

*   *   *   *   *

మూఁడు శతాబ్దముల్ గడిచి పోయిన వార్ధకతా స్వరూపపుం
జాడలు లేవు నీయెడ ప్రశస్త వినిర్మల కుడ్యపాళిలో
నేఁడును నీడలాను, కమ నీయము నీదుకళా విలాస, మే
వాఁడు ప్రమోదరూప రస వజ్ఝుఁ రిసీదడు నిన్ను గాంచినన్?

ఈ చతురబ్ధి వేష్టిత మహీవలయస్థసమస్త దేశ యా
త్రాచణశీలు రెంచరు కృతార్థులమైతి మటంచు, శిల్ప రే
ఖాచతు రత్వమేర్పడ బ్రకాశిలు నీరమణీయ మూర్తిలో
బూచు కళాసుమాళి దల బూసిరిగారు ప్రమోదముగ్ధులై?

•

కడు ననురాగవార్ధిపయి గప్పిన చక్కని మేలి పాల మీ
గడ తెర గాని యుద్ది యొకే కారుజ రూపముగాదు, గుండెలం
దడరు వియోగదుఃఖపట లాళికి వెన్నెల తేటగాని, క
న్పడునది కేవలాధి గత నవ్యకళామయ మూర్తిగా దోఁగిన్

కురు విందాలకు స్నిగ్ధతఁ గఱపు నీ కుడ్యాల శోభిల్లు ప్ర
స్తరముల్ సర్వము నొక్క టొక్కటిగ ప్రత్యవ్యాప్తింగాంచె నీ
పరమాదర్శ విశుద్ధ స్ప్రణయు కా వ్యంబందు, హూహూ రవో
త్కారముల్ సత్కవులై పఠించు తమ కైతల్ మాధవ ప్రీతికై


లాలిత రీతియుష్మదుద- రస్థ వినిద్రిత జాతరూప పాం
చాలికమైన రాణిసర నన్, దమి మోఘులు సార్వభౌముడే
లీల రచించె దాను షవ, ళింప సమాధి గతాంత రమ్ము ను
ద్వేల వినిర్మల ప్రణయ వేదిక లేవుగదా వియోగముల్!

రిక్కల జాజిపూల నల రించిన నీలి నభంపు గొప్పపై
చక్కని కప్పుచీర మొగ చాటుగ దాల్చి త్రియామ కాంత దా
గ్రక్కున చందమామ కపు రంపునివాళు లొసంగ బోలు నీ
కక్కట! యంతనుండి శశి యారు కృశించి క్రమ క్రమంబునన్.

పొడమిన నానతో దొగరు ముక్కుల చక్కని పేరటాండ్రు నీ
యొడిశయనించు ప్రేమికుల యుగ్మ మదాత్మల మెచ్చునట్లు, పా
డెదు నదె జోలపాట ప్రకటీకృత శౌండి కతా ప్రభావమే
ర్పడ, దిన సంధ్యలన్ మనుజ భాషల కందని భావ పుష్టితోన్

ఒరుగన్ బారిన గోపురాలు, ధరపై నూటాడుపూ దోట, లా
'పిరమి' డ్రూపకలా విశేషరచనా విఖ్యాతి, నీ గోటికిన్
సరిగావన్న భవన్నితాంత సుఖవ ర్చస్సంపదల్ యిట్టివం
చెరుగన్ వచ్చునె లక్షణజ్ఞులకు, టా జీ! శిల్పికాజీవమా!





శ్రీ వా. వె. ల. నరసింహారావు

[ఖయ్యామ్ గృహంలో అతని అనుయాయులు త్రాగిన మత్తులో సరస సల్లాపాలాడే కలకలం వినిపిస్తుంది]

వారిలో ఒకడు:—

'మోహంలో పడిపోకుర జీవా
ముక్తిపొంద!' వని వాగిలేవు!

మరియొకడు:—

తరుణి ముంగురుల తావి సోకితే
తలపు నవ్వడా తత్త్వాలు!

మరియొకడు:—

మనో వేదనలు మాయాలంటే
దినాయాసమే తీరాలంటే,

అందరూ కలిసి:—

వినోదాలలో విలాసాలలో
ద్రాక్షసారమే త్రాగాలి.

ఖయ్యామ్:—ఓహో! ఇచ్చటి ఈ ప్రకృతిలో ప్రతి అణువు ప్రణయావేశంతో నిండివుంది. ప్రతి ప్రాణి తన సన్నిహిత ప్రాణి అనురాగాన్ని అన్వేషిస్తోంది.

సాఖి:—స్వామీ!

ఖయ్యామ్:—(వినిపించుకోకుండా) ఈ ప్రొద్దుపొడుపు వేళలో గులాబీ కన్నె మెల్లగా కన్ను విప్పుతోంది.

సాఖి:—స్వామీ, నేనే స్వామీ, సాఖీని!

ఖయామ్:—(ఆమాట వినిపించుకోకుండానే) అదుగో, తెల్లని మంచుబొట్టు ఆమె చిరు సొట్ట బుగ్గ మీద ఒయ్యారంగా వ్రాలింది.

సాఖి:—ఏమిటి స్వామీ, ఏమిటా కవితా సమాధి?

ఖయ్యామ్:—ఈ సాయంకాల వెలుగుల్లో ఆ మంచుబొట్టు ఎంత రమణీయంగా ఉంది. ఆగు! ఇంతలో ఎంత మార్పు! చిలిపి చిరుగాడ్పు గులాబీ కన్నెకు గిలిగింతలు పెట్టి మంచు బిందువు సౌందర్యాన్ని మట్టిపాలు చేశాడే!

సాఖి:—అబ్బా! ఖయామ్ గారూ! మీరు ప్రకృతిలో లీనమై పోతున్నట్లున్నారు. పిలిచినా పలికేటట్లు లేరు!

ఖయామ్:—ఆఁ...నిజమే! పలకడానికి? ఓపిక లేదు. పిలిచిన వారికల్లా వృథాగా సమాధానాలిస్తూ, రగడ పెంచి ఈ అమూల్య సమయాన్ని గోల్పోవడం నా కిష్టంలేదు.

సాఖి:—నేను స్వామీ, సాఖీని! మీ చరణ దాసిని...ఒక్కమాట!

ఖయామ్:—నీవా, సాఖీ, రా! ఇదుగో. ఈ నిశ్చల సమాధిలో, ఈ యేకాంత సేవలో ఉన్న సుఖం జీవం, సత్తువలేని మాటల్లో వ్యక్తం చేయజాలదు సాఖీ!

సాఖి:—ఏమిటో స్వామీ! అంతా అగమ్య గోచరంగా ఉంది మీ భాష. నా కర్థంగావడం లేదు.

ఖయామ్:—నిజమే, నీకేకాదు!...సాఖీ, నీవంటి పసి హృదయాలకు ఎదుటివారిని నిండు మనస్సుతో ప్రేమించడం మాత్రమే చేతనౌతుంది. వారి నుండి ప్రేమ చూరగొనడం చేతగాదు. దాని కింకా అనుభవం కావాలి.

సాఖి:—ఔను స్వామీ, ఔను! మీ మనస్సును అర్థంజేసుకునేస్థాయి నాకులేదు. నా కున్నదంతా అమాయికమైన యీ శరీర సౌందర్యమే. ఈ వసంత సమయంలో వలపులు కలబోస్తూ తీయతల

ఫుల్ని గారవించే ఖర్జూర మారుతం కౌగిలిలో పుల కించి పోవటం మాత్రమే నాకు తెలుసు. కట్టలు తెగి ప్రవహించే ప్రేమరసపూరాన్ని పానపాత్ర నిండా నింపి మీ పెదవి కందించటం మాత్రమే నాకు తెలుసు!

ఖయామ్:—సాఖీ! నీ హృదయం నా కర్థ మైంది. నీవు హృదయంతో అర్థం చేసుకోవలసింది కూడా ఉంది!... నా జీవితం అంతా వెచ్చించి నా తపస్సులో నేను పొందిన మహాఫలం ఏమిటో తెలుసా? నిరుపేదు పానకంతో మిళితమై ఎండి పోయిన నా గుండెపై జాలువారిన నీ ప్రణయరసమే! ఇటురా, సాఖీ! మెల్లగా ఇటురా, ఈ పచ్చిక బయ ళ్ళతో పసుపులు పోయే గడ్డిపూలను త్రుంచ కుండా రా!

సాఖి:—పువ్వును తుంచితే ఏముంది స్వామీ? నా యౌవనంలోని పుష్పంతో మీ ఆనందంకోసం చేయండే గా? మీ దృష్టిలో వయసు మళ్ళితే జీవితం వాడిన పువ్వేగా! వలపు తెలిసి విరహంతో మరణించే కంటే, అజ్ఞానంతో చిరంజీవి కావటం మంచిది స్వామీ!

ఖయామ్:—సాఖీ, ఈ లోకానికి మనకి అక్కడే లేదా, ఇదుగో, ఇటు చూడూ! మన ఈ తోట మధ్యనుండా ప్రపంచాన్ని పరిశీలించు! ప్రతి వాడూ పరుగూ విసుగూ విరామం లేకుండా ఒక మహా ప్రస్థానాన్ని సాగిస్తున్నాడు. ఈ గానఫలం తమ కేల; వారి గమ్యస్థానం ఏమిటో కూడా వారికి తెలియదు. ఏది సాఖీ, ఇటు తీసుకురా, ఒక్క చుక్క ద్రాక్షాసవం!...[పానపాత్రలు కదిలిన చప్పుడు]

సాఖి:—ఖయ్యాముగారూ! ధైర్యంగా మీ ముందు నిలిచి మాట్లాడ్డానికే నేను భయపడు తున్నాను.

ఖయామ్:—ఓసి పసిదానా; భయమెందుకు? హృదయం విప్పి మాట్లాడు. నీ పెదవి జారివచ్చే ప్రతి అక్షరం అమృతాక్షరం.

సాఖి:—కాదు స్వామికాదూ, ప్రపంచ మంతా మనదృష్టిలో నిద్దిది. కాని ప్రపంచందృష్టిలో మనంకూడా......

ఖయామ్:—ఊఁ...ప్రపంచందృష్టిలో మనమూ నిద్దివాళ్ళమే. మన యీ పెరటి తోటలోని ప్రకృతి అంతా సుఖపారవశ్యంలో మునిగి, మౌన ముద్రలో ఆనందాన్ని ఆకాంక్షిస్తూంటే, నిద్దిలోకం జాగరూకమై అంతులేని తన ఆశయాలకు ఆహుతై పోరుకుంటుంది. మన యీ ప్రకృతి జాగరూకమై ప్రపంచాన్ని పర్యవేక్షణ చేస్తూంటే, ఆ లోకమంతా నిద్రలో నవ్వుకొంటుంది. తెలిసిందా సాఖీ, ఆ లోకానికీ మనకూ ఉన్న అంతరం?

సాఖి:—తెలిసింది స్వామీ, తెలిసింది! తెలి సిన కొద్దీ నాకు అయోమయంగా ఉంది. నేను ఒక్క మాట చెప్తాను వినండీ!

ఖయామ్:—చెప్పు సాఖీ!

సాఖి:—నా అందం ఆనందం ముడుపుగట్టి మీ పాదాలముందు పెట్టాను. కానీ, నాకూ మనస్సూ వివేకమూ అంటూ వున్నాయ్!

ఖయామ్:—ఆ వుత్తమ వస్తువులూ, ఆ వుదార స్వభావమే నీలో లేకపోతే ఈ మూగలోకానికి విజ్ఞానభిక్ష పెట్టే మహాకార్యానికి పూనుకునే వాణ్ణేకాదు. నేనూ లోకానికి చదువుచెప్పాలి. అందు కోసమే నేను నీ దగ్గర చదువు నేర్చుకుంటున్నాను. పిల్లని నీ చేతిమీదుగా జారిపడే మధుసారంలోని ప్రతిబిందువూ నా మస్తిష్కానికి మందుగా పని చేస్తుంది.

సాఖి:—కాదు ప్రభూ, నేను చెప్పేదని కాదు. మిసమిసలాడే యవ్వనంలో గుసగుస పొంగే ప్రణయావేశంతో మీ సరసన కూర్చుంటే నాకు నేమలయమైన శ్లేష తోస్తుంది. కాని మీబాహువులమధ్య నుండి నన్ను బైటవేసిన మరుక్షణమే ఈ నా శరీరం నాకే అసహ్యమౌతుంది. ఆ మరు నిముషమే మీ ప్రే మాంతపు చూపులు తీవ్రతకు తాళలేక నా బాహ్య సౌందర్యం మీ ఆనందానికి అంకితమౌతుంది. ఈ ఆలోచనల గడబిడతో నా మనస్సు పరితపిస్తోంది ప్రభూ!

ఖయామ్:—సాఖీ నీవు క్రమంగా పిచ్చిదాన వౌతున్నావ్! ఇదుగో బ్రహ్మానంద సౌధానికి సోపానాలు సవరించే ద్రాక్షాసవం కొంచెం సేవించు అన్ని పరితాపాలూ అంతమౌతాయి.

సాఖి:—అదుగో, ఖయ్యాముగారు నన్ను పరిహసిస్తున్నారు!

ఖయామ్:—ఇందులో పరిహాసమేముంది సాఖీ, ఈ పారశీక నందనవనం అంతా వ్యాపించి వేరుదన్ని నిలిచిన 'సూఫీమతం' కూడా ఈ సత్యాన్ని కాదన లేకపోయింది.

సాఖి:—సూఫీ మతప్రసక్తి యెందుకుస్వామీ, వారు మీవలె భౌతిక సుఖాలకోసమే జీవించమంటు

న్నారా చెప్పండి! దేవుని దర్శించాలంటే వారు దారిద్ర్యాన్ని స్వీకరించమంటున్నారు. కానీ...... ప్రభువుల జాగీర్లు అనుభవిస్తూ సుఖంగా మీవలె కాలం వెళ్ళబుచ్చమంటున్నారా? దైవచింతన లేకుండా, జీవితాన్ని లౌకికభోగాలకు బలిచేయమంటున్నారా?......అయ్యో, స్వామీ, ఆవేదనలో ఏమనబోయి ఏమంటున్నానో?

ఖయామ్:—సాకీ, దేశాన్నావరించినట్లే సూఫీమతం నిన్నూ ఆవరించింది. మనస్సు చిక్కబట్టుకో! (వ్యంగ్యంగా) కొంత దాటిపోతే ఆత్మపోయి పరమాత్మలో కలుస్తుంది. ఆ దివ్యాని నీ మోహాగ్నిలో నేను మిడుతనై మాడిపోతాను.

సాకీ:—ఖయామ్ గారు, సూటిగా చెప్పలేక పోతున్నారు సమాధానం.

ఖయామ్:—ఔను సూటిగానే చెప్పలేకపోతున్నాను. ఉన్న సత్యాన్ని చెబితే నీ హృదయం మరింత బాధపడుతుంది.

సాకీ:—చెప్పు స్వామీ, చెప్పు; ఈ అంతస్సంఘర్షణలో కుమిలిపోయే కంటే అమర సత్యాన్ని అర్థంచేసుకొని ఆనందిస్తాను.

ఖయామ్:—సాకీ, నావంక చూడు. జీవితమంటే ఏమనుకొంటున్నావ్! ఆశానిరాశల మధ్య జరిగే ప్రణయకలాపం అన్నమాట, జీవితమంతా ఒక రోజు భోగం. పచ్చని చెట్టు ఆకుల మధ్యనుండి గాలి పాటున జారి, మహావేగంతో పరవళ్ళు తొక్కే ప్రవాహంలో పడి నలిగిన పువ్వులాంటిదీ జీవితం. అంత మాత్రంచేత భయపడనక్కర్లేదు. మరొక దృష్టితో చూడూ! జీవితమంతా పూర్తిగా వికసించని గులాబీ మొగ్గలో దాగివున్న ఆశారేఖవలె కన్పిస్తుంది. సాకీ...ఇంత లలితమైన జీవితాన్ని, తాకితే నలిగిపోయే జీవితాన్ని పరతత్త్వ చింతన అనే మిషతో బడబాగ్నికి ఆహుతి గావించడం నా కిష్టం లేదు.

సాకీ:—(పెద్దగా) ఏమంటున్నావు స్వామీ? పరతత్త్వ చింతన బడబాగ్ని వంటిదా?

ఖయామ్:—ఔను సాకీ! బడబాగ్నివంటిదే. అందుకనే మోడువారిన జీవితాన్ని కన్నీటిధారలతో తడిపే కంటే, కమ్మని ద్రాక్షాసవంతో తడపడం మంచిదంటున్నాను, ప్రతి జీవికీ నే నందించే సందేశమిదే. అటుచూడూ, మన గృహారామంలో ప్రతివాడూ నా సందేశాన్ని అక్షరాలా ఆచరిస్తూ వున్నాడు. జీవితాన్ని రసమయం చేసుకుంటున్నాడు.

[తిరిగి ఖయ్యాముగారి అంతేవాసులు త్రాగిన మత్తులో చేసే కలకలం]

అందరూ కలిసి:—

జవ్వని వాతెర చవిగని వుంటే
చల్లగ విడువల నీ మతమూ!
ద్రాక్షసార మొకగుక్క తాగితే
తలప వెప్పుడా తత్త్వాలు......

ఖయామ్:—సాకీ, పానపాత్ర ఏదీ, ఒక్క సగకం! (పాత్రల చప్పుడు, త్రాగే గుటకలు)...... ....ఆం... ..ఎవరదీ, అక్కడ! నాయనా, నిజామి! ('నిజామి ఉరూజి' ప్రవేశం)

నిజామి:—(గద్గదికంగా) ఆం...ఆం... నేనే స్వామీ, నిజామిని. బజారునుండి ద్రాక్షాసవం తెచ్చాను.

ఖయామ్:—అట్లా దూరంగా నిలబడతావేం నాయనా, రా యిటురా, సాకీ, ఆ పాత్ర ఇటు అందుకో......

సాకీ:—(ఆశ్చర్య సూచకంగా) నిజామి, ఏమిటిది? గజగజ వణకిపోతున్నావ్! ఎందుకూ, అట్లా కళ్ళుగూడా చెమ్మగిల్లుతున్నాయ్! ఏం జరిగింది నిజామీ?

నిజామి:—(గద్గదికంగా) ఏమీ లేదమ్మా, ఏమీ లేదు.

ఖయామ్:—(కొంచెం నవ్వు ధ్వనించేటట్లు) నిజామీ, భయపడుతున్నావా? మన ఈ ప్రశాంత సదనంలో భయాలకూ భ్రమలకూ తావులేదు నాయనా!

నిజామి:—స్వామీ, ఈ నిషాపుర వీధుల్లో నేను తలఎత్తుకు తిరగలేకుండా ఉన్నాను.

సాకీ:—అసలేం జరిగింది నిజామీ?

నిజామి:—ఏం చెప్పేదమ్మా!

ఖయామ్:—చెప్పు నిజామీ!

నిజామి:—స్వామీ,...ప్రభువులైన మలిక్‌షా మొదలు, మీ ప్రాణస్నేహితులైన నిజాముల్ ముల్క మంత్రిగారివరకూ ..అబ్బా! కాదు...అంతే కాదు ...బజారులో బిచ్చమెత్తుకు బ్రతికే ప్రతి బైరాగి వరకూ . అంతా మన శీలాన్ని శంకించేవారే.

ఖయామ్:—(సన్నగా చిన్నగా ఒక నవ్వు నవ్వి) నిజామీ, అంత మాత్రంచేతనే భయపడాలా?

నిజామీ:—అదికాదు స్వామీ! వారు ఘాటుగా ప్రశ్నమీద ప్రశ్న వేస్తూ నోటికివచ్చినట్లల్లా మాట్లాడుతూంటే సమాధానం చెప్పలేక తెల్లపోయ్యాను.

ఖయామ్:—వింటున్నావా సాఖీ, నేను చెప్పలా? ఆ లోకానికి మనకూ చాలా అంతరం ఉంది. ప్రభువుల అక్కసు నాకు తెలుసు. వారు వట్టి ఆడంబర జీవులు. వారికి గులాములై ఊడిగం చేయడం నా కిష్టంలేదు. ఎప్పుడూ రాసిభేదాలు పరిశీలిస్తూ, గ్రహాకర్షణ వృత్తాల్లోనే బుద్ధి ప్రజ్ఞలు చేసుకొన్నాను. వారి మనస్సు తృప్తికోసం నా జీవితం యంత్రప్రాయం ఐపోయింది.

సాఖి:—స్వామీ, మీరు మనస్సులో బాధ పడుతున్నారు.

ఖయామ్:—బాధకాదు సాఖీ, ప్రియమైన నా జీవితంలో సగం భాగం శుష్కమైన శాస్త్రపరిశోధనలో నాశనమైపోయింది. అప్పుడు నన్నీ లోకం దేవుణ్ణి పూజించినట్లు పువ్వులతో పూజించింది. నేను హృదయంలేని రాతిబొమ్మలా తయారయ్యాను సాఖీ! .. లలితమైన నీ శరీర స్పర్శలోనే నాకు చైతన్యం కలిగింది. ఒక పెద్ద మహాప్రళయం వచ్చి సృష్టిని కబళిస్తున్నా కదలని నేను, నీ స్నేహంవల్ల వాలిపోతూ వున్న పూలప్రశాంత హృదయాలకు కన్నీటి కానుక లర్పించ గల్గుతున్నాను.

నిజామీ:—అదికాదు స్వామీ! పవిత్రమైన పారసీక దేశాన్ని నీతి నియమాలు లేని కావ్యగాత్రాలతో ముడివేసి అపవిత్రం చేస్తున్నారట ప్రభూ! మనవల్ల ఈ పదకొండు పన్నెండు శతాబ్దాల కూడలి పారసీక చరిత్రలో మాయని మచ్చగా నిల్చిపోతుందట...అబ్బా! ఆ మాటలు నేను వినలేకపోయాను.

ఖయామ్:—హుం...ఎందుకు నాయనా, ఊరకే అట్లా వేదన పడతావ్? తన బ్రతుకుకోసం ఎదుటి బ్రతుకును బలికోనే రాక్షసులు గద్దిస్తే జడుస్తావా? తన మనస్సులోని మురికె కుళ్ళు కప్పిపుచ్చుకోవడం కోసం సున్నితమైన పువ్వుల జీవితాన్ని పాడుచేసే ప్రబక్త లెంతమంది లేరు? వారికోసం మన లక్ష్యాన్ని మర్చిపోతామా?

నిజామీ:—ఏమి లక్ష్యం ప్రభూ? బ్రతుకంటే గాలిలో పెట్టిన దీపమని మీరే చెప్తారే, బ్రతికిన రెండు నాళ్లయినా కొంత పుణ్యమూ, పురుషార్థమూ...

ఖయామ్:—నిజామీ! (గట్టిగా) నామాట విను; వినడంకాదు; నలుగురితో చెప్పు. బ్రతికిన రెండు రోజుల్లోనే ఒక చీకటి రాత్రిని విజ్ఞానపు వెలుగులకోసం వెచ్చించినా, ఒక వెన్నెల రాత్రిని విలాసాలకోసం భోగానుభవంకోసం వినియోగించకూడదూ?.........ఆఁ...సరే! అప్పుడే ప్రొద్దు జారింది. వృథావాదాలతో తియ్యని సమయాన్ని పాడుచేస్తున్నాను. సాఖీ...ఏదీ! ఒక్క గిన్నె కెంపు పానకం; గొంతులో తడి ఆరకముందే.

[వ్యక్తావ్యక్తంగా వెనుకటి బృంద గీతి]
జవ్వని వాతెర చవిగని వుంటే,
చల్లగ విడువదా నీ మతిమూ
ద్రాక్షాసార మొకసుక్క తాగితే,
తలపు వస్తాదా వితావ్వలు...

* * *

[ఖయ్యాముగారు తన గృహంలో సుదీర్ఘంగా ఆలోచిస్తూ రుబాయత్ వ్రాసి చదువుకొంటూ వుంటారు]

ఖయామ్:—పుడమి ఎడారిగైన తలపోయ నెడారిగ, ఇంతగొప్ప సాగవి, ఒక సీటుకేసి మగ పొద నునగ్గునయేని;...........పుడమి ఎడారిగైన తలపోయ నెడారిగ;......

ఒక స్త్రీవ్యక్తి:—(తలుపు కొట్టుతూ) ఖయామ్ గారూ, తలుపు తీయండి.

ఖయామ్:—(ఆ పిలుపు వినకుండా)...... ....సాఖి ప్రేముడిని సితార మీటుచు అపూర్వముగా ఒక పాటపాడి నాయెడద ద్రవింపదొక్కొ, రచియింపనొ కమ్మని కావ్యఖండమున్.

స్త్రీవ్యక్తి:—(తిరిగి తలుపు కొట్టుతూ) వినుండీ. తెలుపు తీయండి.

ఖయామ్:—(పద్యం మననం చేసుకుంటూ ఉంటాడు)

స్త్రీవ్యక్తి:—ఖయామ్‌గారూ, త్వరగా తలుపు తీయండి (తలుపు కొడుతూ)

ఖయామ్:—నిజామీ, తలుపు తీసిరా,

నిజామీ:—(తలుపు తీస్తూ స్త్రీవ్యక్తితో) ఎవరమ్మా నీవు? ఎందుకిట్లా ప్రొద్దుపోయి ఒక్కతెవే వచ్చావ్!

స్త్రీవ్యక్తి:— ఖయామ్‌గారు ఏకాంతంగా వున్నారా?

నిజామి:— ఎందుకమ్మా, ఏకాంతంగానే ఉన్నారు. ఏమిటో దీక్షంగా ఆలోచిస్తూ వ్రాసుకొంటున్నారు; రామ్మా, లోపలకు రా.

ఖయామ్:—(పద్యం మననం చేసుకోవటం ఆపి) నిజామీ, ఎవ రక్కడ?

నిజామి:—ఎవరో యువతి స్వామీ, మీ కొఱకే వచ్చారట!

ఖయామ్:—ఆఁ...అయితే వచ్చి యిటు కూర్చోమను నీవు పోయి ద్రాక్షాసవం తీసుకురా... ...అమ్మాయీ, ఎవరు నీవు?

స్త్రీవ్యక్తి—ఎవరినైతే నేం స్వామీ! ఒక అనామధేయురాల్ని. (విషాదసూచకంగా)

ఖయామ్:— ఎందుకమ్మా, అట్లా ఊరకే నిస్పృహ పడతావ్!

స్త్రీవ్యక్తి:—ఔను స్వామీ, ఔను; ఇంత వరకూ నిరాశా నిస్పృహలతోనే ఆకలిదప్పులు తీర్చుకుంటున్నాను.

ఖయామ్:—అసలు సంగతేమిటమ్మా!

స్త్రీవ్యక్తి:—ఏం చెప్పను స్వామీ, సృష్టిలో చీకటి రాత్రులు వెన్నెల రాత్రులూ రెండూ ఉన్నాయంటారు. కానీ, నాకు ఒక్క చీకటి రాత్రులే కన్పిస్తున్నాయ్!

ఖయామ్:—అసలు విషయ మేమిటమ్మా! అయినా, కాస్త వయసు ముదిరినవాళ్ళు పలుకవలసిన వేదాంతం యవ్వనపు పొరబారని నీవంటివాళ్ళు పలకడం వింతగా ఉందే? చీకటి రాత్రులంటా వేమిటమ్మా, అటుచూడు, పిండారబోసినట్లు వెన్నెల ఎంత రమణీయంగా ఉందో!

స్త్రీవ్యక్తి:— హుఁ...మీ ఈ చిన్న వుద్యానవనంలోని కాస్త వెన్నెలమాచి ప్రపంచమంతటా వెన్నెల వాకలు ప్రవహిస్తున్నా యనుకొంటున్నారు. ఎన్నిసార్లు ఆ కారుమబ్బుల గుంపులో చిక్కి చంద్రుడు కళదప్పి పోతున్నాడో చూచారూ?

ఖయామ్:—అవునమ్మా, ఆ మబ్బు విడిపోతే, అవతల అంతా వెన్నెలే! ఇక ఈ వసంత సమయంలో, ఈ పచ్చిక బయళ్ళమీద మనల్ని మనమే మర్చిపోతాం.

స్త్రీవ్యక్తి:— (ఆశ్చర్యంతో) ఇది వసంత కాలమా స్వామీ! వసంతకాలాన్ని నే నెరుగుదును ఒక వసంతాన్ని కాదు. పది వసంతాల్నెరుగుదును వసంతకాలం వస్తోంది. ఎండిపోయిన ఆకుల్ని నా ముఖాన దులిపి చక్కా వెళ్ళిపోతుంది.

ఖయామ్:—ఎండిపోయిన ఆకుల్ని ముఖాన దులిపిందాకా ఎందుకు జాగుచేశావమ్మా? చిగురు తొడిగే టప్పుడే జాగ్రత్తపడలేక పోయావ్! కిలకిల కూసే పులుగుల సందడిలో, సిలపిల కురిసే మంచు బిందువుల ముమ్మరంలో, కమ్మని బుల్బుల్ పాటలో హృదయం ప్రతిగలిపి ప్రియుడి ఒడిలో వాలి సోలి పోలేక పోయావ్!

స్త్రీ:—స్వామీ నేను ఆభాగ్యానికి నోచుకోలేదు......(కంఠధ్వని హెచ్చిస్తూ తడబాటుతో) ఆఁ..., నేను భర్తృపరిత్యక్తను. నన్ని సమాజం వెలి వేసింది.

ఖయామ్:—ఆఁ...వింటున్నావ్ శుభాంగీ!

స్త్రీ:—శుభాంగినా స్వామీ; నేను మీ కండ్లకు శుభాంగివలె కన్పిస్తున్నానా? ఎందుకు స్వామీ, ఎవ రనుభవించడానికి ఈ నా శరీర సౌందర్యం? ప్రియుడు మెచ్చి, ఆదరించని ఈ నా శరీరంలోని ప్రతి అవయవమూ నా కొక పెద్ద నిస్పృష్టంగా కన్పిస్తుంది.

ఖయామ్:—(కొంచెము ధ్వని తగ్గించి తనలో) ఓహో! తిరస్కారముద్రలోకూడా ఈమె నేత్రాలు ఎంత సుందరంగా ఉన్నాయ్! ఈమె స్వభావం ఉద్రిక్తమైనకొద్దీ సౌందర్యం ఊహాతీతమై పోతూ వుంది. మేలిముసుసుగా వేసికొన్న ఆ సన్నని జిలుగు వలిపంలోనుంచి మెల్లగా తొంగిచూచే నల్లని ముంగురులు ఓహో! తెల్లని ఆ ఫాలఫలకంమీద ఎంత నాజూకుగా నాట్యంచేస్తున్నాయ్!

స్త్రీవ్యక్తి:—ఏమిటీ స్వామీ, మీలో మీరు మాట్లాడుకొంటున్నారు?

ఖయామ్: —ఆఁ...ఏమీలేదు, నీపాటే.

స్త్రీ:—నాపాటా, ఏమిటది?

ఖయామ్:—ఔనమ్మా, నీస్థితి నాకర్థమయింది. కట్టుకొన్న గాగరా, కాళ్ళమీద జీరాడి పొరాడగా, మాలోపలికి మెల్లగా అడుగులువేస్తూ వస్తూంటే నీవూ...ఒక గొప్పపారశీక ప్రభువు అర్ధాంగి వనుకొన్నాను. ఆ భాగ్యశాలి జన్మ ధన్యమయిందని కూడా అనుకొన్నాను. నీవూ, నిజంగా అందాలబరిణెవు.

స్త్రీ:—ఏమిటిస్వామీ, అయోమయావస్థలో ఉన్న ఈ అజ్ఞాతజీవికి, ఏదైనా కర్తవ్యాన్ని బోధిస్తారని వచ్చాను. కాని నన్ను మీరిట్లావిపరీతంగా............

ఖయామ్:—ఇందులో విపరీత మేముందీ? చూచింది చూచినట్లు స్వభావోక్తిలో చెప్తున్నాను. నీవు నవ్వుతూంటే నీ చెక్కిళ్ళమీద ఏర్పడే పల్లపు ప్రదేశాల్లో ప్రణయార్తుడైన ఒకడు తన హృదయాన్ని నిర్భయంగా దాచుకోవచ్చు అదుగో! నీకపోలతిలకం, శాస్త్రపరిశోధనల్లో చికాకైన ఒక మానవుడికి లక్ష్య సిద్ధిని సమకూరుస్తుంది.

స్త్రీ:—ఏమిటండీ, రేయి జారిపోద్దీ, మీ శృంగారవర్ణనా...

ఖయామ్:—ఆఁ... లేదమ్మా, నాకింకా కవితా సారస్యం సిద్ధించలేదు. నాకు తెలిసిన గణిత శాస్త్ర పరిభాష నిన్ను వర్ణించడానికి పట్టి నిరుపయోగం. ఈ శాస్త్రపరిణయాలవల్ల ఏం తెలుస్తుందమ్మా, నీ వంటి బరువో, ఎంతలావో, కొలతలవల్ల తెలుసుకోవచ్చు. అంతే... కానీ, నీ హృదయస్పందనంవల్ల స్ఫురించే మధురభావనవాటివల్ల వ్యక్తంకాదమ్మా!

స్త్రీ:—ఏమిటిది ఖయ్యామ్‌గారూ, మీ భాష స్పందనాలదాకా స్పర్శలదాకా నడుస్తోంది! మీ మనస్సులోని భావమేమిటో నాకు బోధపడటం లేదు నిరర్థకమైన నా యీ దేహం మీకు వర్ణనా యోగ్యంగా కనిపిస్తూందా? నా శరీరంఅంతా నాకొక పెద్ద మంటిబెడ్డలా గోచరిస్తోంది స్వామీ?

ఖయామ్:—నా తత్త్వం నీకింకా బోధపడలేదమ్మా! ఈ విశాలప్రపంచంలోని ప్రతి మంటిబెడ్డనూ చూస్తూంటే, నాకు యుగముల తెరలలో తలవాల్చిన ఒక సుందరాంగి చిరునవ్వు దొంతరలు స్ఫురిస్తాయి. విశాలాకాశంలో ఊగిసలాడే ఆ మబ్బుతునక చూడు! దానిలోనుంచి చివాలున జారిపడే జలకణాన్ని చూస్తూంటే, నాకూ ఒకనాటి పడుచువాని హృదయ కుహరంలో పరువెత్తిన వెచ్చని రక్తకణం గుర్తుకు వస్తూంది.

స్త్రీవ్యక్తి:—అబ్బా! మీమాటలలో నిగూఢార్థం నాకేమీ తెలియడంలేదు. మీ విశాల ప్రపంచవిషయాలు నా కెందుకండీ? నన్ను ప్రేమించే వ్యక్తిలేని నాకీ ప్రపంచంతో సంబంధం లేదు.

ఖయామ్:—నీకీ ప్రపంచంతో సంబంధం లేదన్నా దానికి నీతో చాలా సంబంధం ఉంది.

స్త్రీ:—అబ్బా, మీ లెక్క వేదాంతాల్తో నానోరు మూతపడిపోతోంది.

ఖయామ్:—ఓహో! సుందరీ, అర్థంగాని గీతికలో దాగివున్న అధివాస్తవికకవిభావనవల్ల నీ నోరు క్రమంగా చిన్నదై, అణుమాత్రమై చివరకు శూన్యమై పోతూంది. నీ సౌందర్యం నిరుపమానం. ఏదీ తేనెలూరే నీవా తెరమీగుగా, పరొక్కమాట!

స్త్రీ:—(బిగ్గరగా) ఖయామ్‌గారూ, దారితప్పుతున్నారు.

ఖయామ్:—దారి తప్పకపోతే ఈ నిశీథంలో ఇక్కడ కెందుకువచ్చావ్?

ఇదుగో, కాస్త ద్రాక్షారసం సేవించు. సరియైన దారి కనిపిస్తుంది.

స్త్రీ:—ఛీ, ఛీ, ఇది పట్టి భోగమందిరం. ఇచ్చట నీతీ, నియమాలు లేవు.

ఖయామ్:—ప్రపంచమే ఒక భోగమందిరమమ్మా! అయితే, ఈ భోగమందిరంలో నీతీ నియమాలున్నాయ్. ఆ భోగమందిరంలో అవీ లేవు.

స్త్రీ:—చాలు, మీ వితండవాదం. హుఁ..., ఏమయ్యా ఇట్లా ఎందరెందరో అమాయకస్త్రీల సౌశీల్యాన్ని నాశనం చేస్తున్నావ్?

ఖయామ్:—పొరపడుతున్నావమ్మా! నన్ను నీవర్థంచేసుకోలేకపోతున్నావ్. అటు చూడు.

[నాటకీయ బృందగీతి అవ్యక్తావ్యక్తంగా వినిపిస్తుంది]

[జవ్వనివా తెర చవిగనివుంటే చల్లగ విడువకె నీమతిమా]

మాయాగృహారామంలో నివసించే ప్రణయవతి, యువకుడూ పరిపూర్ణమైన ప్రణయాన్ని మారగొంటున్నారు. ఒకప్రాణియొక్క హింసకు కారణమైన ప్రేమ ప్రేమ అనిపించుకోలేదమ్మా. మాకూ, దయారహితమైన ధర్మంతో పనిలేదు. మాకున్న సంబంధమంతా దయానిబద్ధమైన హృదయంతోనే.

స్త్రీ:—అయితే నాకు మీరు సూచించే మార్గాంతరం?

ఖయామ్ : — మార్గాంతరం ఎందుకమ్మా, నీప్రియుడు నిన్ను నిరసించాడని అన్యమార్గమాలోచిస్తావా? హృదయం ప్రసమ్మరింపైనా అతనిలో పరివర్తన తేవాలి.

స్త్రీ:—ఇది సాధ్యమేనా ఖయ్యాముగారూ?

ఖయామ్:—సాధ్యం కాకేమమ్మా, చూడూ, నాసాఖీ నన్ను నిరసించినా నేను నాసాఖీని నిరసించను. పో, నమ్ము, తెల్లవారకముందే ప్రియుణ్ణి నీవాణ్ణి చేసుకో.

[నిజాముల్ ముల్క్ ప్రవేశించిన అడుగులసవ్వడి]

నిజాముల్ ముల్క్:—ఖయూంజీ, ఏం చేస్తున్నావ్?

ఖయామ్:—ఆ(...ఎవరు? నిజాముల్ ముల్క్ మంత్రిగారా, రండి, తలవని తలంపుగా వచ్చారే ప్రొద్దుపోయి?

స్త్రీవ్యక్తి:—(నిజాముల్ ముల్క్ అనే పేరు వినగానే ససంభ్రమంతో) ఆ(...క్షమించండిఖయామ్ గారు; నాకిక సెలవు.

ఖయామ్:—అలా కూర్చోమ్మా. నిజామి వచ్చి అందాక పంపుతాడు;......

ఆ(...నిజాముల్ ముల్క్! స్నేహితుడు ఇన్నాళ్ళకు గుర్తుకు వచ్చాడా?

నిజాముల్ ముల్క్:—గుర్తుకురాకేం ఖయామ్! అందమైన పానపాత్ర, సుందరమైన స్త్రీ కన్పించి నప్పుడల్లా నీవు గుర్తుకు వస్తూనేవుంటావ్! పగటివేళ ఎప్పుడు వచ్చినా మీవిందులకు, విహారాలకు శృంగార క్రీడలకు భంగం కల్గుతుందని ఈవేళ ప్రభువుగారి రాచకార్యాల్లాగో ముగించి ప్రొద్దుపోయి నీవద్దకు వచ్చాను.

స్త్రీ:—నేను వస్తున్నాను స్వామీ!

నిజా:—ఖయామ్‌జీ ఎవరీమె? ఈ అర్ధరాత్రి ఒక్కతే ఇక్కడ ఎందుకు ఉంది?

ఖయామ్:—ఎవరో భర్తృపరిత్యక్త, ప్రణయార్తయై వచ్చింది.

నిజా:—(వికటంగా నవ్వి) ఉద్ధరించి పంపుతున్నారాస్వామీ?

స్త్రీ:—(బిగ్గరగా) ఎవరో మర్యాద తెలియకుండా అన్యవ్యక్తినిగూర్చి అప్రస్తకంగా మాట్లాడుతున్నారు.

నిజా:—ఎక్కడిదీ ఈ కంఠధ్వని......... ఎవరు నీవు? (ఆశ్చర్యంతో) నీవా? రాణిసాహెబా? (ఉచ్చైస్స్వరంతో)ఖయామ్, ఈమెఎవరో తెలుసా? పారశీకప్రభువులైన మలిక్‌షా అర్ధాంగి.

ఖయామ్:—హుం, ఆమె ఇక్కడ అడుగు పెట్టి నప్పుడే ఊహించాను; ఎవరో ఒక పారశీక ప్రభువు అర్ధాంగి అయివుంటుందని.

నిజా:—చాలు, నీ వ్యూహాగానం చాలించు; నీ వింతవరకూ పాముతో చెలగాటమాడావ్, .. తెలిసిందా?

ఖయామ్:—నిజాముల్ ముల్క్! నేను నాకర్తవ్యాన్ని నిర్వర్తించాను. అంతే!

నిజా:—ఖయామ్, నీ విప్పుడు మాట్లాడేది నిమిత్రుడైన నిజాముల్ ముల్క్‌తో గాదు. ప్రభువులైన మలిక్‌షా గారి మంత్రితో, ఇటుచూడు. ప్రభువులు నిన్ను పాలుపోసి పెంచారు; నీకు జాగీర్లిచ్చి నిన్ను భోగలాలసుణ్ని చేశారు. చివరకు వారి అంతఃపురగౌరవానికి కళంకం ఆపాదించావ్! చాలు నీ కృతజ్ఞత?

ఖయామ్: — నిజాముల్ ముల్క్, త్వరపడుతున్నావు.

నిజా:— త్వరపడనక్కర్లేదు! స్పష్టంగా అర్థమౌతూంది. ... హుం.. ఖయామ్, నీమీది నాకుండే మక్కువకొద్దీ, పిల్చి, ఉన్నతమైన రాజోద్యోగ మిప్పిద్దా మనుకున్నాను. కాని నీ విట్లా చివరకు .. ..

ఖయామ్:—ఎందుకయ్యా నీ ఉద్యోగాలు? ఎదుటివాని సహార్థం తీసుకొని మన్నూ మిన్నూ తెలియకుండా నిండిపడడానికా? నిజామీ, ఎక్కడి ప్రాభవం?

నిజా:—ఖయామ్! నీవెంత దుస్థితికి జారిపోయావ్! నీవల్ల పారశీక దేశమాతకే తలవంపులు గల్గాయి.

ఖయామ్:—ఎక్కడి నిజామీ ద్రాక్షాసవం?

నిజా:—హుం; ఫిరదౌస్‌వంటి పరాక్రమవంతులు ఉద్భవించిన వీరభూమిలో నీవంటి భోగలోలు డుద్భవించడం అవమానకరం. అల్లా, ఖురాన్‌ వంటి పవిత్రగ్రంథాలు చదివి పునీతులైన పారశీకులు నీ ప్రేమసూత్రాలు పఠించి పతితులౌతున్నారు.

ఖయామ్:—ఓహో మిత్రుడా ఎంత చక్కని కవితాగానం! నిజామీ ఒక్కగుక్క మధుపానం (త్రాగినగుటకలు, పానపాత్రలు కదిలిన సవ్వడి) (తూగు మైమత్తులో)—

'మనో వేదనలు మాయాలంటే,

దినాయాసమే తీరాలంటే
వినోదాలలో విలాసాలలో
ద్రాక్షసారమే త్రాగాలి...'

నిజా:—ఛీ, మందభాగ్యుడా! పారశీక కవిత్వానికి రసపుష్టి కూర్చిన ఫిరదౌసివంటి మహాకవుల కావ్యాలు విన్న చెవులతో నీ త్రాగుబోతుగీతాలు వినవలసి వచ్చింది. కళలకు కాణాచియైన పారశీకం నీవు ప్రతిష్ఠించిన పానశాలవాసనలతో వాసయోగ్యం కాకుండా పోతూంది.

ఖయామ్:— నిజాముల్ ముల్క్, అబ్బా .. ఇప్పటికి ఆవేశంతో నిండినకవితావిషయాలు నాట్లాడ గల్గుతున్నావ్: రససిద్ధి పొందాలంటే...కొంచెం... ద్రాక్షాసవం.

నిజా:—హుం...నిన్నని ప్రయోజనం లేదు. నీవు పట్టా ఉన్మాదుడవు. కానీ ... అన్నిటికంటె ఎక్కువగా నా హృదయానికి కల్గిన ఆఘాతం ఒక్కటే. అభిజాత్యగౌరవం గల మలిక్‌షావంటి ప్రభువుల అంతఃపురంలోని ఒక కులీన స్త్రీ...అంతే కాదు...వారి దేవేరి ఇంతటి నీచానికి పాల్పడుతుందని నేనెప్పుడూ అనుకోలేదు.

రాణిసాహెబా: —(గట్టిగా) మంత్రీ, మీరు ప్రభువుగారి అర్ధాంగి అంతరంగికవిషయాల్లో అనవసరంగా జోక్యం కలుగజేసుకొంటున్నారు.

నిజా:—రాణీ సాహెబా! మీ అంతరంగిక విషయాలనిక కట్టిపెట్టండి. వంశప్రతిష్ఠనీ, దేశగౌరవాన్నీ సమూలంగా నాశనం చేసే ఆ ఆలోచనలూ రాణిగారి అంతరంగికాలైనా వాటితో మంత్రులకు జోక్యం ఉన్నది.

రాణి:—మంత్రిగారూ, మీ మాటలు రాజకుటుంబంపట్ల మీకున్న భక్తిగౌరవాల్ని మాత్రమే సూచిస్తాయ్. కాని మీ విజ్ఞానవివేకాల్ని ఏమాత్రం సూచింపవు. ఇంతవరకూ మీరు మీ భావనకు అందని చరిత్ర అంతా గాలించి ఖయ్యాముగారిని దూషించినా, మిమ్మల్ని వారొక్కమాటైనా అనలేదు.

నిజా:— రాణీసాహెబా, తప్పుచేశానని తెలుసుకొన్నప్పుడు అతడు రాయామైనా, ఆమె మరి యేరాణి ఐనా, శిలివాల్చి దూషణ భరింపవలసిందే. అందులోనూ, ఎప్పుడూ, తాగినమత్తులో తూగే ఇతనికా దూషణభూషణాలు?

రాణి:—మంత్రి, త్వరపడి ఖయ్యాముగారిని తూలనాడబోకండి. అసలు జరిగిందేమిటో తెలిస్తే? మీరిట్లా ఆవేశపడేవారు గాదు. ఇటుచూడండి మంత్రీ! నేను ప్రభువుగారి ప్రతిష్ఠకు భంగంకలిగే ఏపనీ చేయలేదు. ఖయాంగారి శీలం పరీక్షించడం కోసం మా మలిక్‌షాప్రభువులే నన్నిట్లా పంపారు.

నిజా:—(సన్నగానవ్వి) ఏమంటున్నారు రాణిసాహెబా? మీరు చెప్తున్నారు కాబట్టే మీమాటలు నేను విశ్వసించాలా?

రాణి:—నమ్మలేకపోతున్నారామంత్రీ, మీరూ పట్టిపట్టుదల మనుష్యులు. ఈ ప్రక్క కురండి. ఈగుమ్మం సుండా అటుచూడండి. మన కుడిచేతినాలుగా ఆ కనుపించేతోటలో, ద్రాక్షపందిరి ప్రక్కగా పండువెన్నెల్లో పచార్లు చేస్తున్న ప్రభువులు ఎవరో చెప్పండి?

నిజా:—(ఆశ్చర్యంతో) ఆం......మలిక్‌షా ప్రభువులు?

రాణి:—మలిక్‌షాప్రభువులేనా? ... ఇక్కడ ఖయ్యాముగారిగృహంలో చీమ చిటుక్కుమన్నా వారికి స్పష్టంగా కన్పిస్తుంది.

నిజా:—నన్ను నేను నమ్మలేకపోతున్నాను రాణిసాహెబా?

రాణి : — ఇంకా నమ్మలేక పోతున్నారా మంత్రీ!

నిజా : — నమ్మలేక పోవడం కాదు రాణి సాహెబా? నా కిప్పుడు సర్వం బోధపడుతోంది. అబ్బా! ప్రభువుల యీ పరిపాలనావైఖరి, నిప్పువంటి ఈ మీశీలమే లేకపోతే పారశీక మెప్పుడో పాడైపడి పోయేది. ఆవేశంలో ఏమేమో అన్నాను. నన్ను క్షమించండి.

రాణి:—మంత్రీ, ఖయ్యాముగారు, మీరూ, మేమూ ఊహించినంత గుణశీలురుగారు. వారి వాదానికీ, మతానికీ త్రోవా తెన్నూ ఉన్నాయ్...... ఖయ్యాముగారూ! ప్రభువులు నాకోసం బైటవేచి వున్నారు. మీ వాదవిధానమంతా చెప్పి వారిని ఆనందపరవశుల్ని చేస్తాను. స్వామీ సెలవు.

ఖయామ్:—రాణ్ణీ పోయిరా! నీరాణి ప్రక్కగా నీనాయనను స్పృశిస్తూ, వయ్యారంగా నడిచి పోతూంటే నేను చూచి ఆనందిస్తాను.

నిజా:—ఖయామ్‌జీ, నీవేది మాట్లాడినా మనసులో దాగి మాట్లాడుతావ్! అందుకనే నీతత్వం లోకానికి సువ్యక్తం గావడంలేదు. నావరకు నేను నిన్నింతవరకూ అర్థం చేసుకోలేకపోయ్యాను. బ్రదుకు కోసం నిత్యం పాపాలలో మునిగితేలేది ఈ జడప్రపంచంమిమ్మల్ని అసలు అర్థం జేసుకోలేదు.

ఖయామ్:—మిత్రుడా, పాపాలనీ, పుణ్యాలనీ కోమలమయిన మనస్సును హింసించకూడదు. అయినా పాపం చేశామేమోనని భయమెందుకు? అటువంటి తప్పుదారులకులాగే మనస్సును భగవంతు డెందుకు సృష్టించాలి?

నిజా:—ఖయాంజీ, భగవంతుణ్ణసబోకండి. ఆయన స్వభావం చాలా చిత్రమయింది పాపపుజీవిని సృష్టించడం ఆయనకు సరదా. సృష్టించి, ఆజీవిని పవిత్రం చేయడం ఆయనకు మరీ సరదా. దేవుడు దయాశీలుడు సుమా!

ఖయామ్:—దయాశీలుడా దేవుడు? అయితే లోకంలో కనిపించే ఈ కష్టనష్టాలకు కారణం? కావాలని మోజుపడి సృష్టించిన ప్రకృతిని తానే ధ్వంసంచేసే దేవుణ్ణి దయాశీలు డనటంకంటె పిచ్చివాడనటం మంచిది. [illegible] మృష్టపడే శిల్పాన్ని మలిచిన కళాతపస్వి తన చేతుల్లో దాన్ని పాడుచేయగలడా?... అఁ...సరే, ఈ సృష్టిరహస్యాలకేమిలే, అదుగో, అటు చూడు. రాణి రాజును కలుసుకొన్నది. రాజు ఆమె హస్తాన్ని పట్టి దగ్గరకు తీసుకొంటున్నాడు.

నిజా:—అది కాదు ఖయామ్; ఎంతసేపుమాట్లాడినా సృష్టినిగూర్చి లోకాన్నిగూర్చి ముచ్చటిస్తారు గాని, ఆత్మనుగూర్చి మాట్లాడరేం?

ఖయామ్:—ఏమిటి నిజాముల్ ముల్క్? అటు చూడు! ఆ చంద్రకాంతశిలప్రక్కగా రాజూ రాణీ మెల్లగా అడుగులువేస్తూ, తోటబైటకు వస్తున్నారు.

నిజా:—ఖయాం, ఎప్పుడూ ఒకటే పాట, నా ప్రశ్నకు జవాబులేదా?

ఖయామ్:—ప్రశ్నలూ, జవాబులూ, ఇంతేనా ...అదుగో, ఆ తోటమలుపులో వారిద్దరూ ఎందుకో ఆగారు. [illegible] పట్టి నిలిపివాడు సుమా! రాణి సాహెబామీద ముద్దులవర్షం కురిపిస్తున్నాడు.

నిజా:—ఖయాంజీ, నాకు మళ్ళీ కోపం గల్పిస్తున్నారు. నాకు జవాబుకావాలి.

ఖయామ్:—ఏం జవాబయ్యా.

నిజా:—ఆత్మ భగవదంశమని ఒప్పుకుంటారా?

ఖయామ్:—నిజాముల్ ముల్క్! వట్టి రాజనీతి కోవిదుడివే అనుకున్నాను. నీకు వేదాంతం పిచ్చి కూడా వుంది. ఆత్మలూ పరమాత్మ అంటూ ఒకటుందా? చెప్పు...అబ్బా, మళ్ళీ నా సౌందర్యోపాసననుండీ నన్ను ప్రక్కకు లాగుతున్నారు. ఓహో, రాణి రాజు చేతిలో పువ్వువలె నలిగిపోతూ వుంది. నలిగిపోయిన కొద్దీ ఆమె అందం యినుమడిస్తూంది. అదుగో, రాజు చేతుల్లోనుంచి ఆమె కోడెత్రాచులా క్రిందకు జారి చివుక్కున లేచింది. అబ్బా, సాఖీ, ఎక్కడున్నావ్, ఈ తీయని వేళ...

నిజా:—ఖయాం, ఈ పారవశ్యమే నీ తత్త్వానికి అందం తెస్తూంది.

ఖయామ్:—అమ్మోయ్, వారప్పుడే చాలాదూరం పోయారు. ఆ వాగుప్రక్క ఇసుకతిన్నెమీదుగా... అదుగో, ఒకరిచేతులొకరు పెనవేసుకొని నడిచిపోతున్నారు. ఆహా! వారి పాదవిన్యాసంలో నాకు నవజీవనమార్గాలు కన్పిస్తున్నాయ్. సాఖీ, ఎక్కడా నీవు, ఈ కమ్మనిసమయంలో దగ్గర లేకుండా?

నిజా:—ఖయామ్, నీస్వభావం నాకు ఆశ్చర్యం గొల్పుతూంది.


ఖయామ్:—నిజాముల్ ముల్క్, లే సోఫామీదనుంచి లే, వారు మనదృష్టికి అందకుండా పోతున్నారు. బయటకు పోదాం పద. సాఖీ, ఏం చేస్తున్నావ్, వస్తున్నావా, రా, అదుగో ధగధగ మెరిసే వారి రాజప్రాసాదం వారు చేరుకున్నారు. వెన్నెల వెలుగుల్లో, తెల్లగులాబీరేకుల క్రింద, అలా నీటు ముసలే నల్లనినీడలా,...ఆఁ...కాదు కాదు.... చంద్రుణ్ణి చాటుచేసికొని సిగ్గుతో [illegible]లిన మక్క కన్నెలా, రాణి దృశ్యాదృశ్యయై పోతూంది. సాఖీ, ఎక్కడనీవు.

నిజా:—ఖయామ్, నీవూహ అమోఘం. నీవు నిజంగా రససిద్ధుడవు.

ఖయామ్:—ఆహా, వారిని చూస్తూంటే నాకు కవినిగాలేనన్న భయం తీరిపోతోంది. సాఖీ లే, సితార తీసుకో, తీగలు శ్రుతిచేయ్ ఇంకా అనుమానిస్తున్నావా? (సితారా శ్రుతిసమ్మేళనంతో)

'అనుమానింపగ తావులేదిట,
విలాసార్థమ్ముగానిట్టి జీ
వన శృంగారవనమ్ములో వలపు
తీవల్ సాగ, ఉయ్యాలలూ
గిన నీతోడిద నాకు స్వర్గము
లతాంగీ, లెమ్ము లే లెమ్మికన్
సానలై నెమ్మది పొంగి వచ్చు
కవితాస్రోతస్సులం దేలెదన్.'

నిజా: ఖయాం, నీ ఆశయాలూ, ఆదర్శప్రాయాలైనా కాకపోయినా, నిషాపురంలో చిగురు తొడిగిన నీ కవితాలతమాత్రం లోకాలకు పాకి కమ్మని వాసనలు చిమ్ముతుంది.



అగస్టు 1953

జయ! సితికంఠా!—బొడ్డు బాపిరాజుగారు	...	97
రాయల శాస్త్రవైదుష్యము—దివాకర్ల వేంకటావధానిగారు	...	101
స్వాగతము—భట్టిప్రోలు కృష్ణమూర్తిగారు	...	111
దాగిన కోరికలు—కాసుఖేల నరసింహారావుగారు	...	113
శ్రీ ప్రమోదకుమార చటోపాధ్యాయ—వేలూరి రాధాకృష్ణగారు	...	115
ఊర్వశీ!—కేడలి సుబ్బరామశాస్త్రిగారు	...	118
పార్కు బెంచీ—'ఆరుద్ర'	...	121
స్త్రీల గేయ కావ్యములు—"కృష్ణశ్రీ"	...	129
రసము-అనుపపత్తి సప్తకము—పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు	...	137
పాప—శ్రీమతి మాలతి చందూర్	...	141
క్షేత్రయ్య పదకవిత—పి. గణపతిశాస్త్రిగారు	...	147
దివ్యభావనము—అయాచితుల హనుమచ్ఛాస్త్రిగారు	...	156
దాక్షిణాత్యాంధ్ర సాహిత్యము—నేలటూరి వేంకటరమణయ్యగారు		157
తొలకరి చినుకులు—మొక్కపాటి కృష్ణమూర్తిగారు	...	166
ఆంధవరం తామ్రశాసనము—యన్. రమేశన్ గారు	...	167
వెదుళ్ల పండగ—కవికొండల వేంకటరావుగారు	...	172
గతంలోకి ప్రయాణము—వసంతరావు వేంకటరావుగారు	...	177
బౌద్ధశిథిలయములు - సాలిహుండము—మండ నరసింహంగారు	...	184
గ్రంథ విమర్శనము—	...	188

త్రివర్ణ చిత్రము: "గాంధారీ-ధృతరాష్ట్రులు"—చిత్రకారుడు: శ్రీ రణవీర సాక్సేనా.



గాంధారీ - ధృతరాష్ట్రులు